ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-2-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 20 పేజీలు: 12 వెల: 6.50

మహారాష్ట్ర మంత్రికి రెండేళ్ల జైలు

శ్రీలంకలో రైలు ఢీకొని ఆరు ఏనుగులు మృతి 5లో

# మిర్చి రైతులను ఆదుకుంటాం

## కేంద్ర మంత్రితో సాయం కోసం మాట్లాడా..

## అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంవల్లే ధరల పతనం

## పోలవరం నీరు బనకచర్లదాకా తీసుకెళ్లేందుకు కేంద్ర సాయం అడిగా..

## ఢిల్లీలో మీడియాతో సిఎం చంద్రబాబు


గురువారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి శివరాజ్‌చౌహాన్‌తో వర్చువల్‌గా మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త ప్రతినిధి:** మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారిని ఆదుకుంటామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. మిర్చి ధర పతనంపై కేంద్రంతో మాట్లాడామన్నారు. ఎప్పుడూ లేని విధంగా ఈ సారి రేట్లు పడిపోయాయి. గతంలో అంతర్జాతీయ మార్కెట్ బాగుండటంతో రైతులకు మంచి ధరవచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయాయి. మిర్చి రైతుల సమస్యలను కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.. కేంద్రమంత్రి పర్యటనలో ఉన్నందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుల సమస్యలను వివరించామన్నారు. శుక్రవారం అధికారులతో కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మిర్చి ధరల అంశంపై సమీక్షిస్తారు. అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరామన్నారు.ఈ యేడాది 12 లక్షల మెట్రిక్ టన్నులు మిర్చి సేకరించాల్సి ఉంది...ఇప్పటికే 4 లక్షల మెట్రిక్ టన్నుల మిర్చి మార్కెట్‌కు వచ్చింది. దాదాపు 5 లక్షల ఎకరాల్లో ఈ యేడాది రాష్ట్రంలో మిర్చి సాగైంది. ఎప్పుడూ లేనంతగా రేట్లు పడిపోయాయి. ఎట్టి పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలని కేంద్రాన్ని కోరాం. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. సాగు ఖర్చులను లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. దీనిపై సమీక్షా సమావేశంలో చర్చించిన తర్వాత స్పష్టత ఇస్తామని కేంద్రమంత్రి చెప్పారు. ఏ విధంగానైనా రైతులను ఆదుకోవడం ముఖ్య ఉద్దేశం. శనివారం వ్యాపారులు, మార్కెట్ కమిటీ ప్రతినిధులతో మాట్లాడి ధరల పతనానికి కారణాలు >>2


గురువారం ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తాచేత ప్రమాణం చేయిస్తున్న లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా

# ఢిల్లీ పీఠంపై రేఖా గుప్తా

## రామ్‌లాలా మైదాన్‌లో అట్టహాసంగా జరిగిన ప్రమాణ స్వీకారం

## డి.సిఎంగా పర్వేష్‌సింగ్ వర్మ, మరో ఐదుగురు మంత్రులు ప్రమాణం

## హాజరైన ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, ఎన్డీయె సిఎంలు, ఎపి సిఎం చంద్రబాబు, డి.సిఎం పవన్

## మంత్రులకు వెంటనే శాఖల కేటాయింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** రెండున్నరదశాబ్దాలు దాటిన తర్వాత దేశరాజధాని ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం కొలువుదీరింది. గురువారం మధ్యాహ్నం రామ్‌లీలామైదాన్‌లో జరిగిన భారీ సభలో ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణ స్వీకారంచేసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమెతో ప్రమాణం చేయించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, పలువురు కేంద్రమంత్రులు, ఎన్డీయేపాలిత రాష్ట్రాల ముఖ్య >>2

# ఎపి ఫైబర్‌నెట్‌లో ముగ్గురు ఉన్నతాధికారులపై వేటు

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఫైబర్‌నెట్‌లో ముగ్గురు ఉన్నతాధికారులపై వేటు పడింది. ఫైబర్‌నెట్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ భరద్వాజ, ఫైబర్‌నెట్ బిజినెస్ హెడ్ సురేశ్, ప్రొక్యూర్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ శశాంక్ హైదర్ ఖాన్‌ను తక్షణమే విధుల నుంచి తొలగించాలని ఫైబర్‌నెట్ ఛైర్మన్ జివి రెడ్డి ఆదేశాలిచ్చారు. గత 9 నెలలుగా ఫైబర్‌నెట్‌లో కనీస పురోగతి లేదని ఒక్క రూపాయి ఆదాయం కూడా తీసుకురాలేకపోయామని జివి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఎపి ఎస్ఎఫ్ఎల్‌లో సంస్కరణలు చేస్తున్నా అధికారులు సహకరించడం లేదని అందుకే ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకున్నట్లు ఛైర్మన్ స్పష్టం చేశారు. సంస్థలో 400 మందిని తొలగించాలని ఆదేశాలిచ్చినా అధికారులు పట్టించుకోలేదని జివి రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగుల తొలగింపు ఆదేశాలపై ఫైబర్‌నెట్ ఎండి, ఇడి సంతకాలు చేయలేదని, ఉద్యోగులకు జీతాల రూపంలో సంస్థ సొమ్ము చెల్లించారని మండిపడ్డారు. ఫైబర్‌నెట్‌లోని ఉన్నతాధికారులు గత ప్రభుత్వంతో చేతులు కలిపారని అన్నారు. ఫైబర్‌నెట్‌కు జిఎస్టీ అధికారులు రూ.377 కోట్లు జరిమానా విధించారని, కానీ అధికారులు తనకు చెప్పలేదని తెలిపారు. ఈ 9 నెలల్లో ఒక్క కొత్త కనెక్షన్ కూడా ఇవ్వలేకపోయామని, >>2

# ఇక వడివడిగా పోలవరం

## పూర్తి సాయం అందించడానికి కేంద్రం అంగీకారం

## కుడి, ఎడమ కాల్వల నిర్మాణ ఖర్చు రీయింబర్స్‌మెంట్ అడిగాం

## కేంద్ర జలశక్తిమంత్రి సిఆర్ పాటిల్‌తో సమావేశమైన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్


గురువారం కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ భేటీ దృశ్యం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరిస్తామని కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ స్పష్టం చేసారని సిఎం చంద్రబాబు తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌తో కలిసి కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు ఢిల్లీలో సమావేశమయ్యారు. సమావేశం మంచిగా జరిగిందని సిఎం చంద్రబాబు మీడియాకు వెల్లడించారు. పోలవరం ఎడమ, కుడి కాలువల నిర్మాణానికి చేసిన ఖర్చును రీయింబర్స్‌మెంట్ చేయాలని కోరినట్లు తెలిపారు. ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందించాలని విన్నవించినట్లు తెలిపారు. డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు కూడా ఇప్పటికే రెండు కట్టర్లతో మొదలయ్యాయని తెలిపారు. మార్చి నుండి మూడో కట్టర్‌తో పనులు చేపడతామని వెల్లడించారు. డయాఫ్రం వాల్ నిర్మాణానికి సమాంతరంగా ఇసిఆర్ఎఫ్ డ్యాం పనులు మొదలు పెట్టేలా, అవసరమైన డిజైన్స్, సిడబ్ల్యూసి నుంచి త్వరగా వచ్చేలా సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు.

ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు విజ్ఞప్తి మేరకు త్వరలో పోలవరం సందర్శనకు వస్తానని సిఆర్ పాటిల్ తెలిపారు. గోదావరినుంచి 200 టిఎంసిల వరద నీటిని బనకచెర్లకు తరలించే లక్ష్యంతో చేపట్టిన పోలవరం బనకచెర్ల లింక్ ప్రాజెక్టుకు మద్దతు కోరినట్లువెల్లడించారు. ఈప్రాజెక్ట్ రాష్ట్రాన్ని కరవు రహితంగా మారుస్తుందని తెలిపారు. 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. పరిశ్రమలకు 20 టిఎంసిల >>2

# 24 నుంచి అసెంబ్లీ

## 28నే బడ్జెట్ సమర్పణ

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ప్రారంభమవుతోన్నాయి. ఆ క్రమంలో మార్చి 4వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నట్లు తొలుత సమాచారం వెలుగులోకి వచ్చింది. అయితే ఈ షెడ్యూల్‌ను కాస్తా ముందుకు జరిపారు. ఫిబ్రవరి 28వ తేదీన బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టనున్నారు. ఇక ఈ బడ్జెట్ సమావేశాల ప్రారంభమవుతోన్న నేపథ్యంలో ఆ రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్‌నజీర్ ప్రసంగించనున్నారు.

అలాగే 25వతేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై చర్చ ప్రారంభం కానుంది. అదేరోజు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సిఎం చంద్రబాబు మాట్లాడనున్నారు. ఇక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 24వ తేదీనుంచి ప్రారంభంకానున్నాయి. ఇప్పటికే బడ్జెట్ అంశాలు నిధులకేటాయింపుపై సిఎం చంద్రబాబు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఆర్థికశాఖతో సహా వివిధ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించారు.

## గ్రూప్-2 మెయిన్స్ నిలుపుదలపై పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు 2లో

# వెలిగొండ పూర్తికి మరో రెండేళ్లు!

## ప్రాజెక్టుకు మరో రూ. 4వేల కోట్లు అవసరం: మంత్రి నిమ్మల

**విజయవాడ,, ఫిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంధం చేసి పటిష్టమైన బందోబస్తు మధ్య ఆ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. శ్రీశైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులను, ఫీడర్ కెనాల్ పనులను మరియు నిర్వాశితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. సొరంగం1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రోడ్డును మరియు సొరంగం2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం 2లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులుఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు >>2

# గ్రూప్-2 పరీక్షలకు భారీ ఏర్పాట్లు

## 23న పరీక్షల నిర్వహణపై కట్టు కథలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు : సిఎస్ విజయానంద్


గురువారం ఎపిపిఎస్సి గ్రూపు2 మెయిన్ రాత పరీక్షలపై సమీక్షిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్

**విజయవాడ, ఫిబ్రవరి20.ప్రభాతవార్తప్రతినిధి:** ఈనెల 23వతేదీన నిర్వహించనున్న ఎపిపిఎస్సి గ్రూపు2 మెయిన్ రాత పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ చెప్పారు. ఈ పరీక్షల నిర్వహణపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ఎపిపిఎస్సి ఛైర్మన్ ఎ.అనురాధతో కలసి ఆయన అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారంలేకుండా అన్ని పరీక్షాకేంద్రాలవద్ద కట్టుదిట్టమైన బందోబస్తుతో పాటు ఇతర ఏర్పాట్లను చేయాలని కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు.13 పాత జిల్లా కేంద్రాల్లోని 175 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే మార్గదర్శకాలను జిల్లాలకు పంపడం జరిగిందని వాటిని పూర్తిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు 92వేల 250 మంది అభ్యర్ధులు హాజరు కానున్నారని పరీక్షలు సజావుగా జరిగేందుకు వీలుగా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షల నిర్వహణకు సంబంధించి సోషల్ మీడియాలో ఎక్కడైనా ఎవరైనా వదంతులు లేదా నకిలీ వార్తలు ప్రసారం చేసినా లేదా సర్కులేట్ చేసినా వెంటనే విచారణ చేసి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లు, ఎస్పిలకు స్పష్టం చేశారు.

ఇదే సమయంలో ఎవరైనా నకిలీ వార్తలు ప్రసారం లేదా వదంతులు సృష్టించినా అభ్యర్ధులు వారి తల్లిదండ్రులు ఎవిధమైన ఆందోళన చెందవద్దని ఆయన హితవు చేశారు. పరీక్షలు సజావుగా సక్రమంగా జరిగేందుకు వీలుగా ఇప్పటికే అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు.సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలుగా గుర్తించిన ప్రాంతాల్లో మరిన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లు,ఎస్పిలు,ఎపిపిఎస్సి అధికారులను ఆదేశించారు. ముందుగా ఎపిపిఎస్సి ఛైర్మన్ ఎ.అనురాధ గ్రూపు2 మెయిన్ పరీక్షల ఏర్పాట్ల గురించి మాట్లాడుతూ పాత 13 జిల్లా కేంద్రాల్లోని 175 పరీక్షా >>2

# వల్లభనేనికి హైకోర్టులో చుక్కెదురు



**విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. గన్నవరం టిడిపి ఆఫీసుపై దాడికేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ వంశీ వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఇటీవల వంశీ దళిత యువకుడు సత్యవర్ధన్‌ను కిడ్నాప్, దాడి చేసిన కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం విజయవాడ జైలులో ఉన్నాడు.

వైఎస్సార్సీ నేత వల్లభనేని వంశీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులుజారీచేసింది. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి కేసులో వంశీ నిందితుడిగా ఉన్నాడు. ఈ కేసులో తనకు >>2

# రైల్వే పరీక్షల్లో భారీ అవినీతి!

## పలువురు అధికారుల అరెస్టు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త:** పశ్చిమ రైల్వే జోన్‌లో పదోన్నతులకు సంబంధించిన కేసులో రైల్వే అధికారులు సహా ఆరుగురిని అరెస్టు చేసినట్లు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) వెల్లడించింది. పశ్చిమ రైల్వే జోన్‌లో లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ (ఎల్‌డిసిఇ) పరీక్షల్లో అభ్యర్థులకు అనుకూలంగా ఉండేందుకు భారీగా లంచం వసూలు చేశారన్న ఆరోపణలు, అభియోగాలపై పశ్చిమ రైల్వే, వడోదరలోని డిఆర్ఎం కార్యాలయంలో ఇద్దరు ఐఆర్‌పిఎస్ అధికారులతో పాటు మరికొందరితో కూడిన లంచం నెట్‌వర్క్ (రాకెట్)ను సిబిఐ అదుపులోకి తీసుకొని విచారిస్తోంది. ఈ కేసులో పశ్చిమ రైల్వే జోన్‌లోని వడోదరలో పనిచేస్తున్న 2008, 2018 ఐఆర్‌పిఎస్ బ్యాచ్‌కు చెందిన ఇద్దరు అధికారులతో సహా ఆరుగురు >>2

# విద్యుత్ ఛార్జీల పెంపు లేదు..

## ఎపి ఇఆర్‌సి ఛైర్మన్ ఠాకూర్ రామ్‌సింగ్

**తిరుపతిరూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు పెంపులేదని ఎపిఇఆర్‌సి ఛైర్మెన్ ఠాకూర్ రామ్ సింగ్ ప్రకటించారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి రాష్ట్రంలో విద్యుత్ చార్జీల టారిఫ్‌లను ఏపి విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మెన్ విడుదల చేసారు. ఎపిఇఆర్‌సి మూడు డిస్కమ్‌ల కోసం రూ.57,544,17 కోట్ల రుపాయాల ఎఆర్ఆర్‌ని అమోదించగా, ఇది డిస్కమ్‌ల ఫైలింగ్‌ల కంటే రూ.1.324.35 కోట్లు తక్కువ అన్నారు. >>2


విద్యుత్ చార్జీల టారిఫ్‌లను విడుదల చేస్తున్న విద్యుత్ నియంత్రణ మండలి ఛైర్మెన్ ఠాకూర్ రామ్ సింగ్


గురువారం న్యూఢిల్లీలో జరిగిన సిఎం ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రధాని మోదీతో డి.సిఎం పవన్

# హిమాలయాలకు వెళ్తున్నారా?

## డిప్యూటీ సిఎం పవన్‌ను చూసి చమత్కరించిన ప్రధాని మోడీ

### ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో అందరినీ ఆకట్టుకొన్న పవన్ ఆహార్యం

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ సిఎం రేఖ గుప్తా పదవీ స్వీకార కార్యక్రమంలో ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో ప్రధాని నరేంద్రమోదీ చతుర సంభాషణ సాగించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని మోడీ ఒక్కొక్క ప్రముఖున్ని పలుకరిస్తూ, కరచాలనం చేస్తూ పవన్ కళ్యాణ్ కనిపించగానే ఒక్కనిమిషం పాటు అలా ఆగిపోయారు. పవన్ వస్త్రధారణ చూసిన మోడీ నవ్వుతూ హిమాలయాలకు వెళ్లామనుకుంటున్నావా! అంటూ చమత్కరించారు. మోడీ మాటలకు పడిపడి నవ్విన పవన్ కళ్యాణ్ అలా ఏమి లేదంటూ సమాధానమిచ్చారు. వెంటనే నీ ముందు చాలా బాధ్యతలు ఉన్నాయి.. వాటిని చూసుకో అంటూ మోడీ పవన్ కళ్యాణ్ చేతిలో చేయి వేసి పలకరించారు. మోడీ మాటలకు పవన్ కళ్యాణ్ వెనుకున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు సైతం నవ్వుతూ కనిపించారు. వేదికపై ఉన్నవారందరికి నమస్కరిస్తూ ముందుకుసాగిన మోడీ పవన్ వద్ద కొద్దిసేపు ఆగి.. ప్రత్యేకంగా మాట్లాడటంపై రాజకీయంగా పలు భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పవన్‌పై మోడీ మరోసారి తన అభిమానాన్ని చూపించారంటూ జనసైనికులు కామెంట్స్ చేస్తున్నారు.ప్రత్యేకంగా పవన్‌వేదికపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆయన వస్త్రధారణ చూసి పిఎం మోడీ సైతం ఆశ్చర్యపోయినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం కోసం మాట్లాడుతున్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన పోరాడుతుందని ప్రకటించారు. దేశ వ్యాప్తంగా హిందూ ఆలయాల పరిరక్షణ కోసం ప్రత్యేక సనాతన బోర్డు ఏర్పాటుచేయాలనే డిమాండ్‌ను పవన్ వినిపిస్తున్నారు. దీంతో పవన్ కళ్యాణ్ పేరు దేశవ్యాప్తంగా ప్రాచుర్యంలోకి వచ్చింది.

# రైతులను ఆదుకుంటాం

>> తెలుసుకుంటానని సిఎం చంద్రబాబు అన్నారు.ఈ అంశంపై ఇప్పటికే కేంద్రానికి 3 సార్లు లేఖలు రాశాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా అధికారులు వచ్చి కేంద్ర అధికారులతో మాట్లాడారు. మా ప్రధాన ఉద్దేశం మిర్చి రైతులను ఆదుకోవాలని కోరడానికి ఢిల్లీకి వచ్చాం. రైతులు నష్టపోకుండా ఏం చేయాలో చేస్తాం. రైతులను పట్టించుకోని వారు మాట్లాడుతున్నారు. పంటలకు సంబంధించి ధరలు ఒక్కోసారి తగ్గుతాయి.. ఒక్కోసారి పెరుగుతాయన్నారు. రైతుకు గిట్టుబాటు ధరలేనప్పుడు ప్రభుత్వం వారికి కచ్చితంగా అండగా నిలుస్తోందన్నారు. రైతులకు గతంలో ఏమీ చేయలేని వారు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారు. 2019కి ముందు ధరలు తగ్గితే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.138 కోట్లు విడుదల చేసి మిర్చి రైతులను ఆదుకున్నాం. మళ్లీ డబ్బులివ్వబోయేది ఎన్డీయేనే. బాధ్యత లేకుండా మిర్చి యార్డులోకి వెళ్లారు. ఎన్నికల కోడ్ అన్ని రాజకీయ పార్టీలకు వర్తిస్తుంది. కానీ పోటీలో మేం లేం కాబట్టి మాకు వర్తించదని చెప్తున్నారు. ఎన్నికల కమిషన్ వెళ్లొద్దని చెప్పినా వినకుండా వెళ్లారు. ఇల్లీగల్ పనులు చేసి సెక్యూరిటీ కావాలని అడిగారు. మీరు చేసే ఇల్లీగల్ పనులకు పోలీసులు రక్షణగా ఉండాలా? నేరాలు చేస్తుంటే మీ వెనక పోలీసులు రావాలా? జల్ జీవన్, పోలవరంపై చజలశక్తి శాఖమంత్రి సిఆర్ పాటిల్‌ను కూడా కలిసాను. జల్ జీవన్ మిషన్, పోలవరంపై ఆయనతో చర్చించాం. పోలవరం పనులు సజావుగా సాగుతున్నాయి. 2027 నాటికి పూర్తి చేయాలని ఆశయంగా పెట్టుకున్నాం. నదుల అనుసంధానంపైనా చర్చించాం. సముద్రంలోకి వృథాగా వెళ్లే నీరు ఉపయోగించుకుంటే రాష్ట్రంలో కరవు లేకుండా ఉంటుంది. పోలవరం నుంచి బనకచర్ల నీళ్లు తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం కోరాం. దీనిపై అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రతినిధులు కూడా రాష్ట్రానికి వస్తారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా ఇంటింటికీ కుళాయి నీటిని అందించాలన్నది లక్ష్యం, కానీ గత ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక్కశాతం కూడా ఉపయోగించుకోలేదు. రాష్ట్రానికి రూ. 27 వేల కోట్లను కేంద్రం మంజూరు చేసింది. పైపులైన్ల ద్వారా కాకుండా బోరు బావుల ద్వారా ఇస్తామని చెప్పారు. కేంద్రం ఇచ్చిన రూ.50 వేల కోట్ల నిధులను యూపీ ఖర్చు చేసింది. గుజరాత్‌లో ఇంటికంటికీ కుళాయి ద్వారా నిరంతరంగా నీళ్లు ఇస్తున్నారు. కేంద్రం ఈ పథకాన్ని మళ్లీ నిబంధనలు మార్చి 2028కి పనులు పూర్తి చేయాలని సమయం పెంచింది. దీని ప్రకారం గతంలో కేటాయించిన రూ.27 వేల కోట్లు మాత్రమే వస్తాయి. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కుళాయి ద్వారా నీరివ్వాలంటే అదనంగా రూ.54 వేల కోట్లు అవసరం. దీనిపై కూడా కేంద్రంతో మళ్లీ సంప్రదిస్తాం. ప్రస్తుతం రూ.27 వేల కోట్లకు డీపీఆర్ సిద్ధం చేసి కేంద్రాన్ని నిధులు కోరతాం. తప్పుడు విధానాలతో ప్రజలకు నష్టంగత ప్రభుత్వం అవలంబించిన తప్పుడు విధానాల వల్ల ప్రజలు ఏ విధంగా నష్టపోతారో ఈ జల్ జీవన్ మిషన్ ఒక ఉదాహరణ. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను ఐదేళ్ల పాటు నిర్వీర్యం చేశారు. వాటిల్లో కొన్ని పథకాలకు మేము వచ్చాక మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించి నిధులు ఖర్చు చేసి యూసీలు ఇచ్చాం. కేంద్రం ఇచ్చే పథకాలు ఉపయోగించుకుంటే రాష్ట్రానికి ఎంతో మంచి జరుగుతుంది. కానీ గత ప్రభుత్వ చేతకాని పాలన వల్ల సమస్యలు వచ్చి పడ్డాయి... వాటిని పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నాం. సముద్రంలో కలిసే నీటినే వాడుకుంటున్నాం.నదులు ప్రవహించే వరుసలో చూసుకుంటే ఏపి చిట్టచివర ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 9 ఏళ్ల సిఎంగా ఉన్నప్పుడు అనేక ప్రాజెక్టులు పూర్తి చేసి తెలంగాణాకు నీళ్లందించాం. ఇప్పుడు సముద్రంలోకి వెళ్లే నీరు ఉపయోగించుకోవాలని చూస్తున్నాం. వృధాగా సముద్రంలోకి పోయే నీటిని ఏపి ఉపయోగించుకునే అవకాశం ఉంది. వాటినే వాడుకుంటున్నాం. రాజకీయం అంటే ప్రజల సమస్యల కోసం పని చేయడం రాజకీయం అవుతుంది. ఏపిలో ఎన్డీయే చిత్తశుద్ధితో పని చేస్తోంది అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇక కేంద్రమంత్రులు కింజరపు రామ్మోహననాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు సిఎం చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి శివరాజ్‌చౌహాన్‌తో మిర్చి ధరలపై జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.అంతకు ముందు సిఎం చంద్రబాబు ఢిల్లీ సిఎం రేఖా గుప్తా ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆమె అభినందించారు.జ్ఞాపికను అందజేసారు.


గురువారం ఢిల్లీ సిఎంగా ప్రమాణం చేసిన రేఖా గుప్తాకు జ్ఞాపికను అందించి అభినందిస్తున్న సిఎం చంద్రబాబు

# వడివడిగా పోలవరం

>> నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా కేటాయించవచ్చని సిఎం చంద్రబాబు తెలిపారు.స్వయంగా మూడు సార్లు పోలవరం ప్రాజెక్టును సందర్శించి వర్క్ షెడ్యూల్ విడుదల చేసామని చంద్రబాబు అన్నారు. 2025 డిసెంబర్ నాటికి డయా ఫ్రంవాల్ నిర్మాణం, 2027 డిసెంబర్ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసేలా ఎప్పటికప్పుడు అధికారులు, ఏజెన్సీలతో సమీక్షిస్తున్నామని సిఎం చంద్రబాబు కేంద్రమంత్రికి తెలిపారు. పోలవరం ప్రాజెక్టును నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం పోలవరం ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని సీఆర్ పాటిల్ తెలిపారన్నారు.కేంద్రమంత్రి పాటిల్‌తో బేటీ సందర్భంగా ఆయనను సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేసారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కింజరపు రామ్మోహననాయుడు పాల్గొన్నారు.ఈ భేటీ అనంతరం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఢిల్లీ సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు ఈ కార్యక్రమం అనంతరం ఎన్డీఏ నేతలకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా విందులో చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠంపై రేఖా గుప్తా

>> మంత్రులు, బిజెపినేతలు హాజరయ్యారు. ఏపినుంచి సిఎం చంద్రబాబు, డిప్యూటిసిఎం పవన్‌కల్యాణ్‌లతోపాటు ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా పాల్గొన్నారు. ఉదయం ఇంటినుంచి బయలుదేరిన రేఖాగుప్తా హనుమాన్ ఆలయంలో పూజలుచేసారు తర్వాత ఆమె రామ్‌లీలామైదానానికి చేరుకుని అందరినీ పలకరించారు. సుమారు 25వేలమంది భద్రతాసిబ్బంది బందోబస్తుతో ఉన్న రామ్‌లీలామైదాన్‌లో ఆమె ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసారు. సుమారు 50వేలమందికిపైగా హాజరయిన అభిమానులు, బిజెపి కేడర్‌లమధ్య గుప్తా సిఎంగాను, పర్వేష్‌సింగ్ వర్మ డిప్యూటి సిఎంగాను ప్రమాణాలుచేసారు. రేఖాతోపాటు బిజెపి ఎమ్మెల్యేలు పర్వేశ్‌వర్మ, ఆశీస్‌సూద్, మజీందర్‌సింగ్ సిర్సా, రవీందర్ ఇంద్రజ్‌సింగ్, కపిల్‌మిశ్రా, పంకజ్‌కుమార్‌లు మంత్రులుగా ప్రమాణంచేసారు. కొత్త సిఎంకు జడ్‌కేటగిరీ సెక్యూరిటీని కేటాయించారు. ఇదిలా ఉండగా ప్రమాణ స్వీకారంచేసిన తర్వాత రేఖాగుప్తా మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామన్నారు. మార్చి 8వ తేదీన రూ.2500 నగదును వారి ఖాతాల్లోకి బదలాయిస్తామని చెప్పారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని అన్నారు. ప్రధానిమోడీ కలలను సాకారంచేయడం అనేది ఢిల్లీలోని 48 మంది బిజెపి ఎమ్మెల్యేల బాధ్యత అని అన్నారు. మహిళలకు ఆర్థికంగా సాయం అందించే హామీలన్నీ మేం ఖచ్చితంగా నెరవేరుస్తామని, మార్చి 8 నాటికి సొమ్ములు వారి ఖాతాల్లో ఉంటాయని అన్నారు. ఇదిలా ఉంటే ప్రమాణ స్వీకారంచేసిన తర్వాత మధ్యాహ్నం 3 గంటలప్రాంతంలో కేంద్ర మంత్రి జెపినడ్డాతో కలిసి సిఎం రేఖాగుప్తా ఢిల్లీ సచివాలయానికి చేరారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు ఎమ్మెల్యేలు ఎంపిలు అధికారులు ఘనస్వాగతం పలికారు. సిఎం ఛాంబర్‌లోకి వెళ్లిన రేఖాగుప్తా ముఖ్యమంత్రిగా బాధ్యతలుచేపట్టారు. ఢిల్లీకి నాలుగో మహిళా సిఎంగాను, రెండో బిజెపి మహిళా ముఖ్యమంత్రిగా ఆమె రికార్డు నెలకొల్పారు. సాయంత్రం ఐదు గంటలకు వాసుదేవ్‌ఘాట్, యమునా బజార్‌ను సిఎం సందర్శించారు. తన మొదటి కేబినెట్ సమావేశం ఢిల్లీలోని సచివాలయంలోనే నిర్వహిస్తారు. ఈమేరకు అధికారులు సిఎం షెడ్యూలును సైతం విడుదలచేసారు.

# వెలిగొండ పూర్తికి మరో రెండేళ్లు!

>> పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం2లో 6.8 కి.మి. మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించాల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్‌లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయించి అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే వెచ్చిచడం జరిగిందన్నారు.

పూర్తికాని ప్రాజెక్టులను జాతికి అంకితం చేసిన ఘనుడు జగన్ అన్నారు. అబద్ధాలు చెప్పడం, అభూత కల్పనలు చేయడం, పూర్తికాని ప్రాజెక్టులను ప్రారంభించడంలో జగన్ అంతర్జాతీయ ఖ్యాతి గడించారని నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. ప్రపంచంలో ఇప్పటివరకు ఏడు వింతలు మాత్రమే ప్రజలకు తెలుసు అని ఎనిమిదో వింత జగన్ రూపంలో చూస్తున్నారని ఆయన అన్నారు.

# రైల్వే పరీక్షల్లో భారీ అవినీతి!

>> నింధితులను అరెస్టు చేసింది. పశ్చిమ రైల్వే జోన్‌లో లిమిటెడ్ డిపార్ట్‌మెంటల్ పరీక్షల్లో పదిమంది అభ్యర్థులకు అనుకూలంగా వ్యవహరించేందుకు భారీగా లంచం వసూలు చేసిన ఆరోపణలకు సంబంధించిన కేసులో ముంబై చర్చ్ గేట్ డిప్యూటీ చీఫ్ కమర్షియల్ మేనేజర్,డిప్యూటీ స్టేషన్ సూపరింటెండెంట్,అహ్మదాబాద్‌లోని సబర్మతి డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో నర్సింగ్ సూపరింటెండెంట్‌తో పాటు మరో ప్రైవేటు వ్యక్తిని సిబిఐ అరెస్టు చేసింది.

ఈ సందర్బంగా నింధతుల నివాసాలు,అధికారిక ప్రాంతాల్లో 11చోట్ల నిర్వహించిన సెర్చ్ ఆపరేషన్‌లో లంచం తీసుకున్న రైల్వే ఉద్యోగులు నుండి రూ.57లక్షలు విలువ చేసే 650గ్రాముల బంగారం,బంగారు ఆభరణాలు, సుమారు రూ.5లక్షల నగదు, ఎలక్ట్రానిక్ యాంత్రిక పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సిబిఐ తెలిపింది. అరెస్ట్ చేసిన నింధితులను అహ్మదాబాద్‌లోని సిబిఐ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుచనున్నట్లు విచారణ కొనసాగుతుందని సిబిఐ తన ప్రకటనలో తెలిపింది.

# చుక్కెదురు

>> ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఇటీవల తీర్పు రిజర్వు చేసింది. నేడు పిటిషన్‌ను కొట్టేస్తూ తీర్పునిచ్చింది. వల్లభనేని వంశీ ఆదేశాల మేరకే గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడి జరిగిందని ప్రభుత్వం తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. వాహనాలు దగ్ధం చేసి భయభ్రాంతులకు గురి చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. బాధితులు ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అప్పట్లో అరెస్ట్ చేయలేదని తెలిపారు. వైఎస్సార్సీ అధికారంలో ఈ కేసు దర్యాప్తును నీరుకార్చారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

ముందస్తు బెయిల్ ఇస్తే కేసు దర్యాప్తుపై ప్రభావం పడుతుందని తెలిపారు. పిటిషనర్‌పై రాజకీయ కక్షతోనే కేసు నమోదు చేశారని పిటిషనర్‌కు, దాడికి ఎటువంటి సంబంధం లేదని వంశీ తరుపు న్యాయవాదులు వాదనలు వినిపించారు.ఇరువైపుల వాదనలు విన్న తరువాత వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది.

# ఉన్నతాధికారులపై వేటు

>> ఇంటర్నెట్ వ్యవస్థలో నిత్యం సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఫైబర్‌నెట్ అధికారులు ఎలా పని చేస్తున్నారనేందుకు ఇవన్నీ నిదర్శనమని జివి రెడ్డి అన్నారు. ఫైబర్‌నెట్ ఎండి దినేష్‌కుమార్ ఆగస్టులో వచ్చినా ఒక్కరోజు కూడా సమీక్షించలేదని, ఒక్క ఆపరేటర్‌ను కూడా కలవడం లేదని జివి రెడ్డి వివరించారు. ఫైబర్‌నెట్‌ను చంపేయాలని దినేష్‌కుమార్ భావిస్తున్నారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఉన్నట్లే దినేష్‌కుమార్ పని చేస్తున్నారని అన్నారు. ఈయన కనీసం టార్గెట్లు పెట్టడం లేదని, అలాగే ఆదాయం పెంచేందుకు కూడా ప్రయత్నించడం లేదని వెల్లడించారు. కానీ సిబ్బందికి అక్రమంగా 3 నెలలు జీతాలు చెల్లించారని వివరించారు. ఆ జీతాల మొత్తాన్ని ఎండి దినేష్, ఉన్నతాధికారుల నుంచి వసూలు చేయాలని అన్నారు.

# మార్చి 1 నుండి 20 వరకు ఇంటర్ పరీక్షలు

**విజయవాడ, ఫిబ్రవరి20.ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకూ ఇంటర్మీడియెట్ పరీక్షలు జరగన్నాయి.మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు,3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.ఈపరీక్షల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్ నెలలు పరీక్షలమాసాలని కావున ఆయాపరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ప్రథమ చికిత్స ఏర్పాట్లు, విద్యుత్, బెంచ్‌లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలనిఆదేశించారు.పరీక్షాకేంద్రాల పరిధిలో పరీక్షలసమయంలో జిరాక్సు కేంద్రాలు, నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.

# బంగ్లాపై భారత్ విజయం

## ఆరువికెట్ల తేడాతో బంగ్లాజట్టు ఓటమి

**దుబాయ్, ఫిబ్రవరి 20:** ఐసిసి ఛాంపియన్స్‌ట్రోఫీలో భారత్‌బోణి కొట్టింది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తోజరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరువికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన బంగ్లా 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం లక్ష్యఛేదనలో భారత్ 46.3 ఓవర్లలో నాలుగు వికెట్లను కోల్పోయి 231 పరుగులుచేసి విజయం సాధించింది. భారత ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ 101 పరుగులుచేసి సెంచరీ వీరుడుగా నిలిచాడు. ఇంగ్లండ్‌పై సెంచరీ సాధించి దూకుడుపై ఉన్న కెప్టెన్ రోహిత్‌శర్మ 41పరుగులుచేసాడు. తొలి వికెట్‌కు ఓపెనర్ గిల్‌తోకలిసి పది ఓవర్లలోపే 69 పరుగులు జోడించాడు. రోహిత్ ఔట్ అయ్యా క్రీజులోకి వచ్చిన విరాట్ ఆచితూచి ఆడుతూ 22 పరుగులుచేసాడు. స్పిన్నర్ రిషద్ బౌలింగ్‌లోనే కోహ్లీ వికెట్ పడిపోయింది, శ్రేయస్ అయ్యర్ 15పరుగులేచేసి నిరాశపరిచాడు. అక్షర్‌పటేల్ 8 పరుగులుమాత్రమేచేసి నిరాశకు గురిచేసాడు. వికెట్లు పడుతున్నా ఏకాగ్రతకోల్పోకుండా శుభ్‌మన్‌గిల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. కెఎల్‌రాహుల్ 40 పరుగులుచేసి జట్టును గెలిపించాడు. కెఎల్‌రాహుల్; శుభ్‌మన్‌గిల్ ఇద్దరూ కలిసి జట్టును విజయం వైపు నడిపించారు. గిల్128 బంతుల్లో తొమ్మిదిఫోర్లు, రెండు సిక్సర్లతో 101 పరుగులుచేస్తే కెఎల్‌రాహుల్ 47 బంతుల్లో ఒకఫోరు, రెండుసిక్సర్లతో నాటౌట్‌గా నిలిచారు. బంగ్లా బౌలర్లలో రషీద్‌కు రెండు, తక్సిన్ అహ్మద్,రెహమాన్‌కు చెరోవికెట్ లభించింది.

# గ్రూప్-2 పరీక్షలకు భారీ ఏర్పాట్లు

>> కేంద్రాల్లో ఈపరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 23వ తేదీ ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 12.30 గం.ల వరకూ పేపర్1 వ్రాత పరీక్ష ఉంటుందని అభ్యర్థులు ఉ.9.30 గం.ల లోపు ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఉ.9.45 గం.లకు పరీక్షా కేంద్రాల గేట్లను మూసివేయాలని ఆలస్యంగా వచ్చిన ఎవరినీ లోనికి అనుమతించ కూడదని స్పష్టం చేశారు. అదే విధంగా మధ్యాహ్నం 3గం.ల నుండి 5.30 గం.ల వరకూ పేపర్2 పరీక్ష ఉంటుందని అభ్యర్థులు మధ్యాహ్నం 2.30 గం.ల లోగా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని 2.45 గం.లకు ఆ పరీక్షా కేంద్రాలా గేట్లను మూసివేసి ఆతర్వాత ఎట్టిపరిస్థితుల్లోను అభ్యర్థులెవరినీ లోనికి అనుమతించకూడదని ఆమె స్పష్టం చేశారు.పరీక్షల నిర్వాహణకు సంబంధించి డిటైల్డ్ ఇన్‌స్ట్రక్షన్లతో కూడిన బుక్ లెట్‌ను అన్ని పరీక్షా కేంద్రాలకు పంపడం జరిగిందని ఆసూచనలన్నీ లైజన్ అధికారులు, చీఫ్ సూపరింటిండెంట్లు, ఇన్విజిలేటర్లు తుచ తప్పక పాటించి పరీక్షలు సజావుగా జరిగేలే చూడాలని చెప్పారు. గ్రూపు2 మెయిన్ పరీక్షలకు సంబంధించి సోషల్ మీడియాలో పరీక్షలు వాయిదా పడతాయని, ఇతర దుష్ప్రచారం జరుగుతోందని అటువంటివేమీ అభ్యర్థులు నమ్మవద్దని ఎట్టి పరిస్థితుల్లోను ఈనెల 23వ తేదీన ఈ పరీక్షలను సజావుగా జరిపేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు చైర్మన్ అనురాధ స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేనివిధంగా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు, ఎస్పిలకు ఆమె సూచించారు.అలాగే పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు విధించాలని చెప్పారు.అదే విధంగా పరీక్షా కేంద్రాల సమీపంలో పరీక్షల సమయంలో జిరాక్సు,నెట్ కేంద్రాలన్ని మూసి ఉంచాలన్నారు.పరీక్ష హాల్లోకి మొబైల్ ఫోన్లను, ఎలక్ట్రానిక్ వాచీలు తదితర పరికరాలను ఎట్టిపరిస్థితుల్లోను లోనికి అనుతించరాదని తెలిపారు. అంతేగాక అవసరమైన మేర పరీక్షా కేంద్రాల్లో సిసిటివి కవరేజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఛైర్మన్ అనురాధ కలక్టర్లకు సూచించారు.

రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా మాట్లాడుతూ పరీక్షల సమయంలో ఎక్కడైనా సోషల్ మీడియా లేదా ఇతర ప్రచార మాధ్యమాల్లో నకిలీ వార్తలు ప్రసారం చేస్తే వెంటనే స్పందించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కలక్టర్లకు సూచించారు.అలాంటి వార్తలపై వెంటనే స్పందించి కౌంటర్ చేయడం తోపాటు తప్పుడు లేదా నకిలీ వార్తలు ప్రసారం చేస్తే అలాంటి వారిపై చట్ట పరంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్,ఆశాఖ కమీషనర్ కృతికా శుక్ల, సమాచారశాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల,ఎపిపిఎస్సి కార్యదర్శి ఐఎన్ మూర్తి తదితర అధికారులు పాల్గొనగా వర్చువల్‌గా జిల్లా కలక్టర్లు, ఎస్పిలు, సిపిలు,ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపు లేదు..

>>ఎపిఇఆర్‌సి మొత్తం ఆధాయాన్ని రూ.44.323.30 కోట్ల రుపాయాలను ఆమోదించగా ఇది డిస్కమ్‌ల దాఖలు కంటే కొంచెం ఎక్కువే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.12,632.40కోట్ల సబ్సిడిని భరించటానికి అంగీకరించినట్లు తెలిపారు. అన్ని వినియోగదారుల వర్గాలకు టారిఫ్ పెంపును నివారించినట్లు తెలిపారు. వ్యవసాయ వినియోగదారులు, ఉద్యానవన నర్సరీలు, చాకలి, ఆక్వాకల్చర్ రైతులు, షెడ్యూల్డ్ కులాలు, తెగల కుటుంబాలు మొదలైనవాటితో సహ నిర్ధిష్ట వినియోగదారు వర్గాలకు రాయితీలు, ఉచిత విద్యుత్‌ను అందించే ప్రభుత్వ ఉత్తర్వులు అన్నీకూడా ఉచిత సబ్సిడీలో చేర్చినట్లు తెలిపారు. మొదటిసారిగా ఎపిఇఆర్‌సి స్వల్పకాలిక విద్యుత్ అవసరాల గురించి మరింత వాస్తవిక అంచనా కోసం హార్లీ డిస్ప్చ్‌ను ద్వారా నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని జెన్‌కోలు దిగుమతి చేసుకున్న బొగ్గును సేకరించేందుకు, ఆర్ఎస్ఆర్ మోడ్ ద్వారా బొగ్గును రవాణా చేసుకునేందుకు అనుమతించినట్లు తెలిపారు.

ఏప్రిల్ 1-2025 నుండి ఇళ్లను నిర్మించుకునే లేదా పునఃనిర్మించే వ్యక్తులు వాణిజ్య టారిఫ్ బదులుగా డొమెస్టిక్ టారిఫ్‌లో బిల్ చేయబడతారని తెలిపారు. స్టాండిబై టారిఫ్‌లు ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ ఓపెన్ యాక్సస్ కన్జ్యమర్ మాత్రమే కాకుండా ఓపెన్ యాక్సస్ కన్జ్యమర్స్‌కు వర్తిస్తాయని తెలిపారు. 150 కెడబ్ల్యు వరకు కనెక్ట్ చేయబడిన ఈవి చార్జింగ్ స్టేషన్‌లకు ఎల్‌టి వోల్టేజ్ స్థాయిలో విద్యుత్ సరఫరా చేయడానికి అమోదం తెలిపినట్లు తెలిపారు. డిమాండ్ చార్జీలు లేకుండా ఇవిల టారిఫ్ యూనిట్‌కు రూ.6.70 మాత్రమే వసూలు చేస్తాయని తెలిపారు. డొమెస్టిక్ వినియోగదారుల కోసం అదనపు లోడ్‌లను క్రబద్దీకరించే పథకాన్ని ఎపిఇఆర్‌సి అమోదించి, ఈ పథకం మార్చి 1నుండి జూన్ 30వరకు అమలులో ఉంటుందని తెలిపారు. అన్‌లైన్ విండో ద్వారా వినియోగదారులు స్వచ్ఛంధంగా అదనపు లోడ్‌లను ప్రకటించవచ్చునని తెలిపారు.

# గ్రూప్-2 మెయిన్స్ నిలుపుదలపై పిటిషన్లను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో గ్రూప్2 ప్రధానపరీక్ష(మెయిన్స్) ప్రక్రియను నిలువరించాలంటూ పలువురు అభ్యర్థులు దాఖలు చేసిన అనుబంధ పిటిషన్లను రాష్ట్ర హైకోర్టు గురువారం కొట్టేసింది. ప్రస్తుత వాజ్యాలలో కోర్టు ఇచ్చే తుది తీర్పునకు లోబడి గ్రూప్-2 ఫలితాలు ఉంటాయని హైకోర్టు స్పష్టం చేసింది. గ్రూప్-2 నోటిఫికేషన్‌లో మహిళలు, మాజీ సైనిక ఉద్యోగులు, క్రీడాకారులు, దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు కేటాయించడాన్ని సవాలు చేస్తూ పలువురు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ఈ విధంగా తీర్పు వెలువరించింది. ఫిబ్రవరి 23వ తేదీన గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను నిలువరించాలంటూ పలువురు అభ్యర్థులు ఇటీవల ఎపి హైకోర్టును ఆశ్రయించారు. ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీ కోసం ఫిబ్రవరి 23వ తేదీన నిర్వహించనున్న ప్రధాన పరీక్షను నిలుపుదల చేయాలంటూ వేసిన అనుబంధ పిటిషన్లపై న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.

ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్లు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా రోస్టర్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఫిక్స్ చేసి గ్రూప్-2 పోస్టులకు తాజాగా నోటిఫికేషన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ విశాఖకు చెందిన ఎం. పార్థసారథి, కడపకు చెందిన కనుపర్తి పెంచలయ్యతోపాటు మరో ఇద్దరు హైకోర్టులో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాలు ఇటీవల విచారణకు రాగా పిటిషనర్ల తరపున న్యాయవాదులు బొద్దులూరి శ్రీనివాసరావు, జీవీ శివాజీ వాదనలు వినిపించారు. ఎపిపిఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్.. రిజర్వేషన్ల అమలుతోపాటు సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ప్రభుత్వ జీవోకు విరుద్ధంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, ప్రభుత్వ జీవోను ఈ సందర్భంగా కోర్టు ముందు ఉంచారు. ఈ నెల 23వ తేదీన జరగనున్న గ్రూప్ 2 ప్రధాన పరీక్షను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని వారు కోరారు. అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ ప్రిలిమినరీ పరీక్ష ఇప్పటికే ముగిసిందని, ప్రధాన పరీక్షను నిలువరించవద్దని హైకోర్టును కోరిన విషయం విధితమే. అలాంటి వేళ.. ఎపి హైకోర్టు ఈ విధంగా తీర్పు వెలువరించింది.

## వారం - వర్జ్యం

తేది : 21-02-2025, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి ఉ.11.59
అనూరాధ ప.3.53
వర్జ్యం : రా.9.54-11.37
దు.ఉ.9.00-9.47
2) మ.12.53-1.40
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** పనులలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. చికాకులు ఎక్కువ అవుతాయి.

**వృషభం :** మీ ఊహలు నిజమయ్యే సూచనలు లేవు. ప్రయాణాలు వద్దు.

**మిథునం:** శ్రమపడ్డా ఫలితం దక్కదు. వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

**కర్కాటకం:** కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. వాహనసౌఖ్యం.

**సింహం:** సంఘంలో ఆదరణ పొందుతారు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కన్య :** వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనాలు.

**తుల :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలు.

**ధనుస్సు:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**మకరం:** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వాహనయోగం.

**కుంభం :** కుటుంబంలో బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభవార్తలు.

**మీనం :** వృత్తి వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురైన పట్టుదలతో అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో ఆచార్య యార్లగడ్డ భేటీ

**విజయవాడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మానసీయ సయ్యద్ అబ్దుల్ నజీర్ ను రాజ్య సభ పూర్వ సభ్యులు, విశ్వ హిందీపరిషత్తు జాతీయ అధ్యక్షులు, పద్మభూషణ్ అచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసారు. గురువారం విజయవాడ రాజ్ భవన్ లో జరిగిన భేటీ సందర్భంగా యార్లగడ్డ తాజాగా రచించిన అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ హిందీ, డోనాల్డ్ ట్రంప్ అంగ్ల పుస్తకాలను గవర్నర్ కు బహుకరించారు. అక్కినేని కా విరాట్ వ్యక్తిత్వ పుస్తకాన్ని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ అవిష్కరించిన విషయం విదితమే. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ విశ్వవిద్యా లయాల ఉపకులపతుల నియామకంలో రాష్ట్ర పభుత్వం అనుసరించిన విధానం అభినందనీయమని, కులపతి హోదాలో గవర్నర్ అమలు చేసిన తీరు అందరి ప్రశంసలు అందుకుందని గవర్నర్ నజీర్ కు వివరించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతిభకు పట్టం కడుతూ ఉప కులపతుల నియామకం జరిగిందన్నారు. విశ్వవిద్యా లయాను ప్రక్షాళన చేసే దిశగా ప్రతిభకు పట్టం కట్టారని ప్రశంసించారు. వివిధ విశ్వవిద్య లయాలు, ప్రత్యేకించి ఆంధ్రా విశ్వవిద్యా లయంలో నెలకొన్న క్రమ శిక్షణా రాహిత్యంపై దృష్టి సారించాలని యార్లగడ్డ గవర్నర్ కు విన్నవించారు. రాష్ట్రంలో హిందీ ప్రచారం, సాహిత్య సృజనల వికాసాన్ని వివరిస్తూ అలూరు భైరాగి, అచార్య ఆదేశ్వరరావుల కవితలను వైఎల్పి వినిపించారు. ఆంధ్రప్రదేశ్ కు సర్ అర్థర్ కాటన్ అందించిన సేవలు సైతం వీరి మధ్య చర్చకు వచ్చాయి.

## పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై మంత్రి సవిత ఆందోళన!

**విజయవాడ,ఫిబ్రవరి 20,ప్రభాతవార్తప్రతినిధి:** కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో వేడి పాలు పడి విద్యార్థి గాయపడిన ఘటనపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, సిబ్బంది నితంతరం అప్ర మత్తంగా ఉండాలని, విద్యార్థుల భద్రత పట్ల బాధ్యతతో మెలగాలని గురుకులం కార్యదర్శి మాధవీలతను ఫోన్లో ఆదేశించారు. గురువారం ఉదయం కొండపి ఎంజేపీ బాలుర పాఠశాలలో అయిదో తరగతి చదువున్న మధుమోహన్ పాలు తాగ డానికి కిచెన్ రూమ్ కు వెళ్లాడు. పాలు తాగి వస్తున్న క్రమంలో పక్కన టేబుల్ పై ఉన్న వేడి పాలుతో ఉన్న గిన్నె దొర్లి మధుమోహన్ పై పడిపోయింది. దీంతో బాలుడి చాతి కింద, పొట్ట భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే బాలుడిని ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి ఇన్చార్జి అంకిరెడ్డి బాలునికి వైద్య సేవలందించారు. ఘటన జరిగిన వెంటనే ఎంజేపీ ఇన్చార్జి వార్డెన్ స్రవంతి బాలుని తల్లిదండ్రులకు సమాచారమందించారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి సవిత.గురుకులం కార్యదర్శి మాధవీలతతో ఫోన్ లో మాట్లాడారు. బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. బాలుని ఆరోగ్యం నిలకడగా ఉందని, తీవ్ర గాయాలు కావడంతో మరో మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నట్లు వెల్లడించారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, బాలునికి మెరుగైన వైద్యమందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు బాలుని ఆరోగ్యంపై వివరాలు అందివ్వాలని స్పష్టంచేశారు. వేడి పాలు ఉన్నచోట హాస్టల్ నిర్వాహకులు, సిబ్బంది లేకపోవడంపై మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతమైతే హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని



మంత్రి సవిత హెచ్చరించారు.స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డొక్కా బాలవీరాంజనేయులుతోనూ మంత్రి సవిత మాట్లాడారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసిన వెంటనే మంత్రి బాలవీరాంజనేయులు ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, విద్యార్థికి మెరుగైన వైద్యమందించాలని ఆదేశించారు. ఎంజేపీ స్కూల్లో జరిగిన ఘటనపై మంత్రి సవితకు మంత్రి బాలవీరాంజనేయులు సమాచార మందించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితి గురించి మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు.

## బాలికల రక్షణ కోసం ఆద్య పేరిట సరికొత్త కార్యక్రమం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- రాష్ట్రంలోనే తొలిసారి నసనకోట ఎంజెపి పాఠశాలలో ప్రారంభం
- ఎమ్మెల్యే పరిటాల సునీత, ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం

**అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో** బాలికల శక్తిని తెలియజేస్తూ సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కల్పించే విధంగా రాష్ట్రంలో తొలిసారి శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు ఆద్య అనే కార్యక్రమాన్ని తీసు కొచ్చారు. రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నసనకోట ఎంజెపి పాఠశాలలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న, ట్రైనీ కలెక్టర్ వినూత్న, ఇతర అధికారులు, మేధావులు హాజర య్యారు. ముఖ్యంగా బాలికలు చదువుకునే సమయంలో తీసు కోవాల్సి న జాగ్రత్తలు, ప్రేమ, వ్యామోహాలు, సోషల్ మీడియా వంటి వాటికి ఆకర్షితులు కాకుండా అవగాహన కల్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. బాలికలపై ఎవరైనా కనెన్నెత్తి చూడాలంటే భయపడే విధంగా రాష్ట్రంలో పోలీసులు కీచకులను ఎన్కౌంటర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. బాలికలు చిన్న వయస్సు లోనే ప్రేమ ఇతర వాటిపై ఆకర్షితులు కాకుండా ఉండాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అనుక్షణం తమ పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ.. సెల్‌ఫోన్ అన్నది అరచేతిలో అద్భుతమని, అదే మీకు శాపంగా మారకుండా చూసుకోవాల న్నారు. టెక్నాలజీని మంచి కోసం ఉపయోగిం చాలన్నారు. బాలికల రక్షణ కోసం పోలీసులు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నారని, సైబర్ క్రైమ్ డ్రగ్స్ వంటి వాటిపై పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ట్రైనీ కలెక్టర్ వినూత్న మాట్లాడుతూ.. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో అమ్మాయిలను చదివిస్తుం టారని వారి నమ్మకాలను వమ్ముచేయకుండా మీరు చదువుకోవాలన్నారు. ఒక్కరు తప్పు చేసినా ఆ ప్రభావం మొత్తం మీ పాఠశాల, గ్రామాలపై పడుతుందని ఆమె అన్నారు.

## వల్లభనేని వంశీ కస్టడీ, హెల్త్ పిటిషన్లపై ముగిసిన వాదనలు

**విజయవాడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కస్టడీ హెల్త్ పిటిషన్లపై వాదనలు ముగిశాయి. ఈ రెండు పిటిషన్లపై ఎస్సీ ఎస్టీ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించనుంది. వంశీతో పాటు మరో ఇద్దరి కస్టడీ పిటిషన్లపైనా న్యాయస్థానం తీర్పు ఇవ్వనుంది. గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. దళిత యువకుడు సత్యవర్ధన్ కిడ్నాప్ దాడి కేసులో ఇటీవల వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం ఆయన విజయవాడలోని జిల్లా జైలులో ఉన్నారు.

## హాబీట్రాట్స్ ట్రస్ట్ గ్రాంట్ 8వ ఎడిషన్‌కు దరఖాస్తులు ఆహ్వానం

**విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణ, సామాజిక, సాంకేతిక అంశాలపై ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను ప్రోత్సహించే లక్ష్యంతో భారత దేశ సహజ ఆవాసాలు, స్వదేశీ జాతులను రక్షించడానికి స్వలాభాపేక్ష లేని తాము ఈ ఏడాది ది హాబీటాబ్స్ ట్రస్ట్ గ్రాంట్స్ 8వ ఎడిషన్‌ను ప్రారంభిస్తున్నట్లు హాబీటాబ్స్ ట్రస్ట్ అధిపతి రుషికేష్ చవాన్ ప్రకటించారు. ఈనెల 15 నుండి మార్చి 17 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫైనల్ వివరాలు అక్టోబర్ 2025లో వెల్లడిస్తామన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలి

## నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు రు.25వేలకోట్ల బకాయిల చెల్లింపులపై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అసోసియేషన్ రాష్ట్రాధ్యక్షులు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావులు గురువారం విడుదల చేసిన ప్రకటన ద్వారా తమ డిమాండ్లను తెలిపారు. రాజధానితో పాటు 26 జిల్లా కేంద్రాల్లో రు.500కోట్లతో వెంచర్లు వేసి సబ్సిడీపై ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇళ్ళస్థలాలు కేటాయించి వారి స్వంతింటి కల నెరవేర్చాలన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి రు.3 నుండి రు.5లక్షల మేర ప్రభుత్వం బకాయి వుందని , డిఏ బకాయిలు నగదు రూపంలో చెల్లించాల్సిన నగదుతో కలిపితే మరింత పెరుగుతుందని వీటి చెల్లింపుపై ప్రభుత్వం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో తక్షణ నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగి అనుమతితో ఆ బకాయిలను 30శాతం సబ్సిడిపై ఇళ్ళస్థలాలను కేటాయించడం ద్వారా స్వంతింటి కల నెరవేర్చాలన్నారు.

## యూట్యూబర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ప్రభుత్వ భూవివాదమే హత్యకు కారణం
- వివరాలు వెల్లడించిన డిఎస్‌పి శ్రీనివాస్



అరెస్ట్ అయిన ముద్దాయిలను చూపుతున్న పోలీసులు

**గుంతకల్లు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** గత ఐదు రోజుల క్రితం జరిగిన యూట్యూబర్ భోగాల తిరుమలరెడ్డి హత్య కేసును పోలీసులు ఛేదించారు. ప్రభుత్వ భూమి వివాదమే హత్యకు కారణమని తెలిపారు. ఈ మేరకు గురువారం కసాపురం పోలీసుస్టేషన్ ప్రాంగణంలో డిఎస్‌పి శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. మండలంలోని సంఘాల గ్రామానికి చెందిన ముద్దాయి జీవన్‌కుమార్ తనకున్న నాలుగు ఎకరాల పొలం పక్కనే వున్న ఒక ఎకరం ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్నాడని తెలిపారు. బివిఆర్ న్యూస్ టుడే యూట్యూబ్ ఛానెల్ నిర్వహిస్తున్న తిరుమలరెడ్డి ప్రభుత్వ భూమిని ఎలా సాగు చేసుకుంటావని అభ్యంతరం తెలిపాడని పేర్కొన్నారు. భూమిని సాగు చేసుకుంటున్న విషయాన్ని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసి డబ్బులు డిమాండ్ చేశాడన్నారు. దీంతో ఇద్దరి మధ్య వివాదం పెరిగి పెద్దదైందన్నారు. తిరుమలరెడ్డిని అడ్డు తొలగించుకోవాలని బావించిన జీవన్‌కుమార్ అదే గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు, కసాపురం గ్రామానికి చెందిన బోయ రామన్నల సహాయంతో ఈనెల 17వతేదీ ఉదయం 7.45 గంటల సమయంలో సొంత పొలానికి బైకుపై వెళుతున్న తిరుమలరెడ్డిని ట్రాక్టర్‌తో బలంగా గుద్ది హంద్రీనీవా కాలువలో పడవేశారన్నారు. మృతుని భార్య కామేశ్వరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముద్దాయిలను గురువారం అరెస్ట్ చేసి వారి వద్ద నుండి ఒక ట్రాక్టర్, మోటర్‌సైకిల్, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించామని డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐ టిపి వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు. కేసు ఛేదింపులో ప్రతిభ చూపిన హెడ్‌కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుళ్ల జాఫర్, కిషోర్‌కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వరరావు, అంజి, నూర్‌అహ్మద్‌లను డిఎస్‌పి అభినందించారు.

## శివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి ప్రత్యేక బస్సు

**విజయవాడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీశైలానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శేషగిరిరావు ఒక ప్రకటచనలో తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని సూచించారు. 18 సీట్లున్న మినీ ఏసీ బస్సు ఈ నెల 25న సాయంత్రం ఆరింటికి రాజమహేంద్రవరంలో బయలుదేరుతుందని పేర్కొన్నారు. అదే రోజు రాత్రి 9 గంటలకు విజయవాడ బెర్మ్‌పార్కు హోటల్ వద్దకు చేరుతుందని వివరించారు. పదింటికి మళ్లీ బయలుదేరి 26న ఉదయం శ్రీశైలం చేరుకుంటుందని పేర్కొన్నారు. అక్కడి పర్యాటకాభివృద్ధి సంస్థ హోటల్‌లో అల్పాహారం, మధ్యాహ్నభోజన సదుపాయం కల్పిస్తున్నట్లు ఈడీ వివరించారు. టిక్కెట్ ధర పెద్దలకు రూ.4360 పిల్లలకు రూ.3490గా నిర్ణయించినట్లు తెలిపారు. దర్శనం అనంతరం బస్సు తిరుగు ప్రయాణంలో త్రిపురాంతకం మీదుగా 27న తెల్లవారుజామున రెండింటికి విజయవాడ, ఉదయం ఆరింటికి రాజమహేంద్రవరం చేరుకుంటుందని ఈడీ వివరించారు. వివరాలకు 9848629341, 9848007025 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ముంబయిలో పర్యటించిన మంత్రి నారాయణ, సిఆర్డీయే కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబు

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో రాజధాని అమరావతి పాటు,కీలక నగరాల అభివృద్ధి లక్ష్యం రాష్ట్ర పురపాలక శాఖా మంత్రిత్వ శాఖ కీలక చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో ముంబయి నగరానికి వెళ్ళారు.అక్కడ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ(ఎంఎంఆర్‌డిఏ ), సిడ్కో అధికారులతో మంత్రి నారాయణ, సీఆర్డీయే కమిషనర్ కూనపరెడ్డి కన్నబాబులుఇతర అధికారులు సమావేశమయ్యారు.ఎంఎంఆర్‌డిఏప్లానింగ్ డైరెక్టర్ శంకర్ దేశ్ పాండే,ఇతర విభాగాల అధికారులుముంబయి అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న ఎంఎంఆర్‌డిఏముంబయి లో రోడ్లు,మెట్రో రైలు,హౌసింగ్ ప్రాజెక్టులు చేపడుతున్న ఎంఎంఆర్‌డిఏరోడ్ల అభివృద్ధి,మెట్రో రైలు ప్లానింగ్,రవాణా ప్రణాళికలు, ఇళ్ల నిర్మాణం,రీజినల్ డెవలప్మెంట్,నిధుల సమీకరణ పై మంత్రి నారాయణకు ముంబై అధికారులు వివరించారు.ముంబయి మహానగరంలో విదేశీ పెట్టుబడుల సహకారంతో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్న విధానాన్ని మంత్రి కి వివరించిన లీలీలిదీతి అధికారులుప్రభుత్వ ప్రాజెక్టుల కోసం నిధుల సమీకరణ చేస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్న మంత్రిముంబై మహానగర అభివృద్ధి లో ఎంఎంఆర్‌డిఏ తీసుకుంటున్న విధానాలను ఏపీలోని నగరాల అభివృద్ధికి అనుసరించే ఆలోచనలో మంత్రి నారాయణ ఉన్నారు.

## మహాకుంభమేళాలో ఇస్రో మాజీ ఛైర్మన్ సోమనాథ్ పుణ్యస్నానం

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చంద్రయాన్-3తో గఘన కీర్తిని కట్టబెట్టిన ఇస్రో మాజీ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్యాత్మికతపరంగాను ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. అంతరిక్ష పరిశోధన సంస్థ ఛైర్మన్, డిఓఎస్ అధ్యక్షునిగా అత్యంత ఉన్నత పదవుల్లో ఉన్నప్పుడు కూడా ఆయన పదేపదే ఆధ్యాత్మిక భావాలు వెలిబుచ్చేవారు. సంస్కృత భాషలోనూ కొంత పట్టున్న సోమనాథ్ దక్షిణ భారతదేశంలో పేరెన్నిక కలిగిన పలు ఆలయాలను సందర్శించి ఉన్నారు. గత నెలలో ఇస్రో ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు విరమించిన తర్వాత ఆధ్యాత్మికతపరంగా మరింత చొరవ చూపిస్తున్నారు. ఛైర్మన్‌గా ఉన్నప్పుడు అధికారదర్పం ఎలాగో ఉంటుంది. ప్రస్తుతం ఆయన సాధారణ పౌరుడిగా ప్రయాగరాజ్ త్రివేణి సంగమ తీరంలో కొంతసేపు పడవ కోసం నిరీక్షించి అనంతరం పుణ్యస్నానం ఆచరించారు. మహాకుంభమేళాలో సోమనాథ్‌ని చూసిన భక్తులు ఆయన సాదాసీదాగా ఒక చిన్న బ్యాగు పట్టుకొని నిరీక్షించడాన్ని ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం సోమనాథ్ ప్రయాగరాజ్ తీరంలో పడవ కోసం నిరీక్షించడం, పుణ్నస్నానం చేయడం వంటి ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో విరివిగా కనిపిస్తున్నాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు గొప్ప విజయాలను అందించిన శాస్త్రవేత్త ఇంత సాధారణంగా వ్యవహరించడాన్ని చూసి అక్కడి భక్తులు, సందర్శకులతో పాటు ఈ దృశ్యాలను తిలకించిన వారు కూడా ఆయనను మరింత గౌరవభావంతో చూస్తున్నారు. భారత శాస్త్ర సాంకేతికరంగంలోని ఒక గొప్ప వ్యక్తిత్వాన్ని ఇది ప్రతిబింబించిందని కొందరు అభిప్రాయపడుతున్నారు.



## 'గర్భాలయ శిఖర కలశాలు అపవిత్రం'

### ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం గర్భాలయ కలశాలు అపవిత్రం జరిగిందని మాజీ ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ 2022లో కూడా ఇలా జరిగి గందరగోళం మారిందన్నారు. కుంబాభిషేకాల సమయంలో అర్చకులు కలశాలకు అభిషేకించటానికి తప్ప మరెప్పుడు తాకలేదన్నారు.



గర్భాలయ శిఖరాలపై ఏదైనా చేయాలంటే సంప్రదాయబద్ధంగా ఆగమ నిబంధనల ప్రకారం చేయాలని అలా కాకుండా చేస్తే చేదు అనుభవాలు ఎదుర్కొన్నారని శ్రీనివాసులు ఆరోపించారు. 2020లో ఏం జరిగిందో ఆలయాధికారులు గుర్తించుకోవాలన్నారు.ఇప్పటికైనా అధికారులు జరిగిన పొరబాటును గుర్తించి సరిదిద్దాలన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వైద్యులు, సిబ్బందిపై వేటు తప్పదు

### - రాష్ట్ర ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ మంత్రి వాసంశెట్టి సుభాష్



**సచివాలయం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** కార్మికులకు ఉచితంగా ఉత్తమ వైద్య సేవలు అందజేయాలనే లక్ష్య ంతోనే ఈఎస్ఐ ఆస్పత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని,అయితే అటు వంటి లక్ష్యానికి విఘాతం కల్పించే విధంగా ప్రవరి ్తంచే వైద్యులు,సిబ్బందని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర కార్మిక,ఫ్యాక్టరీలు,బాయిలర్ ్స,ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాక మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు.రాజమండ్రి ఇఎస్ఐ వైద్యులు,సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరినీ స్వయంగా గమనించిన తదుపరి 5గురు వైదు ్యలను,4గురు ఔట్‌సోర్సి ంగ్ సిబ్బందిన సస్పెండ్ చేయడం జరిగిందన్నారు.గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటి సెల్లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ రాజమండ్రి ఈఎస్ఐ వైదు ్యలు,సిబ్బంది విధులపట్ల చూపుతున్న నిర్లక్ష్య వైఖరిదోరణి వల్ల ఆస ్పత్రిలో ఓపి గరిష్టంగా 50కూడా లేదని,అయితే వీరిని సస్పెండ్ చేసిన తదుపరి ఓపి 170కి పెరిగిందనే విషయాన్ని ఆయన స్పష్టంచేశారు.తిరుపతి ఇఎస్ఐ వైద్యులు విదుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్ల ఆ ఆస్పత్రిలో చాలా మంచి వైద్యసేవలు అందజేయడం జరుగుతుందని తద్వారా అక్కడ ఓపి దాదాపు 350దాకా ఉందన్నారు.గత ప్రభుత్వం ఈఎస్ఐ లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని,కాకినాడ ఈఎస్ఐ ఆస్పత్రిని కేంద్రప్రబుత్వానికి అప్పగించిందన్నారు.

రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు,సంక్షేమానికి ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యదిక ప్రాదాన్యతను ఇస్తుందని,ప్రస్తుతం ఉన్న 78డిస్పెన ్సరీలకు అదనంగా మరో 18డిస్పెన్సరీలను తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతుందన్నారు.తమ ప్రభుత్వం ఏర్పడిన 9నెలల కాలంలోనే అమరావతిలో 500పడకల ఈఎస్ఐ సెకండరీ కేర్ ఆస్పత్రితో పాటు ఇఎస్ఐ మెడికల్ కళాశాలను మరియు 150పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఇఎస్ఐసి డైరెక్టర్ జనరల్‌కు పంపడం జరిగిందన్నారు.తిరుపతి ఈఎస్ఐని 50పడకల నుంచి 100పడకల సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామన్నారు.తద్వారా 97రెగ్యూలర్ పోస్టులు,94ఔట్‌సోర్సి ంగ్ పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు.కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని విశాఖ ఫార్మాసిటీలో సిఎస్ఆర్ నిధులతో మొబైల్ ఐసి యూనిట్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఇఎస్ఐ సంచాలకులు ఆంజనేయులు పాల్గొన్నారు.

## పింఛన్ల వెరిఫికేషన్ పారదర్శకం

### - రాష్ట్ర ఎంఎస్ఎంఇ, సెర్ప్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** రాష్ట్రంలో దివ్యాంగుల పించన్లు వెరిఫికేషన్ ఎంతో పారదర్శకంగా జరుగుతుందని రాష్ట్ర ఎమ్ఎస్ఎంఈ,సెర్ప్,ఎన్నారై ఎంపవర్‌మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 8లక్షల దివ్యాంగులకు సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని,ఇందులో ఇప్పటివరకు 1.20లక్షల పింఛన్లు వెరిఫికేషన్ పూర్తయినట్లు తెలిపారు.గతంలోని నియమ నిబంధల ప్రకారమే ఈ ఫించన్లు వెరిఫికేషన్ జరుగుతుందని,అర్హులైన ఏ ఒక్కరికి ఎటువంటి అన్యాయం జరగదన్నారు.ఒక జోన్‌లోని వైద్యులు మరో జోన్‌లో వెరిఫికేషన్‌ను ఎంతో పారదర ్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎమ్ఎస్ఎంఈ ల సర్వే కూడా ముమ్మరంగా సాగుతున్నందని, ఇప్పటివరకు 50శాతం మేర సర్వే పూర్తయిందని,ఈసర్వేకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుది గడువు నిర్ణయించినట్లు మార్చి 15కల్లా ఈ సర్వే పూర్తవుతుందని ఆయన తెలిపారు.



## రాజశేఖరం మృతి పార్టీకి తీరని లోటు

### - పాలవలస కుటుంబ సభ్యులను పరామర్శించిన జగన్

**పాలకొండ (మన్యం జిల్లా), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ పాలవలస రాజశేఖరం మృతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన తాము పెద్ద దిక్కును కోల్పోయామని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మన్యం జిల్లా పాలకొండ పట్టణంలోని పాలవలస రాజశేఖరం ఇంటికి వచ్చిన సందర్భంగా రాజశేఖరం భార్య రేగిడి మండలం జెడ్పీటీసీ పాలవలస ఇందుమతిని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజశేఖర్ మృతి వార్త నన్ను కలచి వేసింది అన్నారు. తండ్రి సమానుడు తాను పార్టీలో ఎదుగుదలకు నా వెంట నడిపించారని జగన్మోహన్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. మరణ వార్త తెలియగానే దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. నా తండ్రికి కూడా ఉత్తరాంధ్రలో అప్పుడు ఎవరైతే ఉన్నారంటే అది రాజశేఖర్‌ని గుర్తు చేసుకున్నారు. దూరంగా ఉండడం వలన రాలేకపోయానని రాజశేఖరం కుటుంబానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజశేఖరం భార్య ఇందుమతిని కుమార్తె పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి, కుమారుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌బాబులను పరామర్శించి వారితో కొద్దిసేపు మాట్లాడారు. అనంతరం పాలవలస రాజశేఖరం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక హెలికాప్టర్‌లో పాలకొండ సమీపంలో మధ్యాహ్నం 2 గంటలకు హెలికాప్టర్‌లో దిగారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం పార్వతీపురం, విజయనగరం జిల్లాల నుంచి మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలతో పాటు మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణిలు జగన్మోహన్‌రెడ్డికి స్వాగతం పలికారు. పాలవలస విక్రాంత్‌బాబు ఇంటికి సుమారు రెండు కిలోమీటర్ల రోడ్‌షోలో జగన్మోహన్‌రెడ్డి వచ్చారు. దారి పొడుగునా జగన్మోహన్‌రెడ్డిని చూడడానికి మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోప తండాలుగా వచ్చారు. ముఖ్యంగా రాజశేఖరం ఇంటి వద్ద వివిధ కళాశాల విద్యార్థులు, రైతులు తమ సమస్యలను వివరించేందుకు బార్లు తీరారు. జగన్‌ను చూసిన ఆనందంలో జై జగన్ జైజగన్ అంటూ నినాదాలు చేశారు. ప్రజల కేరింతలను చూసి కాన్వాయ్ నుంచి బయటకు వచ్చిన జగన్ దారి పొడవునా ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముందుకు వెళ్లారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ దాన్ని ఉల్లంఘించారని తెలుస్తోంది. ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి రోడ్‌షోలో దారి పొడుగునా జగన్ జగన్ అంటూ నినాదాలు వినిపించాయి. ముఖ్యంగా జగన్మోహన్‌రెడ్డి ప్లేకార్డులు జెండాలు కనిపించాయి జగన్మోహన్‌రెడ్డి పర్యటనలో పాల్గొన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు ప్రజల్లో మంచి క్రేజ్ ఏర్పడింది. పాలవలస ఇంటి నుంచి బయటకు వచ్చిన దువ్వాడ శ్రీనివాస్‌ను ప్రజలు ముఖ్యంగా యువత చుట్టుముట్టి సెల్ఫీలు దిగారు.



వార్త


జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండీ అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యసిద్ధి అవసరం.

న-సి.డబ్ల్యు.వెండైట్

# 'ప్రక్షాళన' మొదలు!

దేశంలో నదులన్నీ జీవనదులే. నదీ స్నానాలకు విశేష ప్రాధాన్యత ఉంది. పర్వదినాలప్పుడు భక్తులు ఎంతో పవిత్రంగా భావించే ఆ నదుల్లో పుణ్యస్నానాలాచరిస్తుంటారు. పన్నెండేళ్లకోసారి ఆయా నదులకు పుష్కరాలూ జరుపుతుంటారు. ప్రస్తుతం మహాకుంభమేళాలో పవిత్ర స్నానాల కోసం జనం తండోపతండాలుగా వచ్చి వెళ్తున్నారు. ఒకరోఇద్దరో కాదు తాజా లెక్కల్ని బట్టి 57కోట్ల మంది స్నానం చేసి వెళ్లారు. అంతటి అమృత స్నానాల కారణంగా గంగా, యమున, సరస్వతి నదులను త్రివేణి సంగమ పవిత్ర భూమిగానే కొలుస్తాం. కానీ నదీ జలాలు అనేక కారణాల చేత కాలుష్యంతో నిండిపోయాయి. పర్యావరణ శాస్త్రజ్ఞులు వీటి విషయంలో జాగ్రత్తలు చెబుతూనే ఉంటారు. నదులు తమ సహజ స్వరూపస్వభావాలను కోల్పోవడం తెలిశాక వాటి సంరక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సంకల్పించిన ప్రభుత్వాలు వాటి మీద పలు కారణాల వలన శ్రద్ధ చూపించలేకపోయాయి. నదుల్లో కాలుష్యం నియంత్రించలేని స్థాయికి చేరుకున్నదని ఏనాడో గుర్తించారు. ఒక అడుగు ముందుకు పడలేదు. ఆయా నదుల్లో మురుగు నీటి ప్రవాహాల వలన కళ్లల కాసారాలుగా పేరుపడిపోతున్నాయి. ఇదే పరిస్థితి దేశవ్యాప్తంగా తారసిల్లుతోంది. పారిశ్రామిక వ్యర్థజలాలే కాదు, ప్లాస్టిక్‌తో కూడిన చెత్తకూడా చివరకు చేరేది ఈ నదీ తీరానికే. నదుల్లో కాలుష్య నియంత్రణకు కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ ప్రత్యేకించి నదుల కట్టడి సంబంధాల్లాలు లేవు. జాతీయ హరిత ట్రిబ్యునల్ కూడా అనేక కేసుల్లో వీటి విషయాన్ని ప్రస్తావిస్తూనే ఉన్నది. గోదావరి, కృష్ణా జలాల్లో సైతం తీసుకున్న జలనమూనాలన్నీ విష లోహాలతో నిండిఉన్నట్లు నివేదికలొచ్చాయి.ఆర్సెనిక్, నికెల్, కాడ్మియం, క్రోమియం వంటి రసాయనిక పదార్థాలు కలిసి ఉన్న ఈ జలాల వలన వాటిని తాగునీరుగా వాడే జనానికి అనారోగ్యహేతువవుతున్నాయి. దేశంలోని 187 నదుల్లో నీరు అత్యంత కాలుష్యాన్ని మోసుకెళ్తున్నట్లు చెప్పుకుంటారు.గంగానదిలోకి ఉత్తరాదిన దాదాపు అన్ని ప్రధాన పట్టణాల నుంచి రోజూ 300కోట్ల లీటర్లకు పైగా మురుగునీరు వచ్చి చేరుతోందని అంచనా. వీటి రసాయనాలు, క్రిమిసంహారక మందులు, ఇవిగాక పశుకళేబరాలు,మృతదేహాలు కూడా ఈ నదుల్లో కలిసిపోతుండడం వల్ల పవిత్ర నదులుగా భావించే వాటి మీద తీరా స్నానం చేస్తే ఎలాంటి అనారోగ్యాలు దరిచేరతాయోనని భయం పట్టుకుంటోంది. అందుకే నదిజలాలు తాగునీటిగా ఉపయోగపడవనే అభిప్రాయం ప్రజల్లోకి బలంగా వచ్చేసింది. నదీ కాలుష్యం గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇటీవలనే చేసిన అధ్యయనాన్ని బట్టి గంగానది ఇప్పుడు నీటిలో మలసంబంధిత బ్యాక్టీరియా నిండిపోయింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఈ నెల 3న సమర్పించిన నివేదికను బట్టి ఈ నది నీటి నాణ్యత స్నానానికి పనికిరాదు. హరిద్వార్‌లోనూ గంగానది కలుషితమైంది. 1986లో కేంద్రప్రభుత్వం గంగానది శుద్ధికోసం 'నమామి గంగే' ప్రాజెక్టు ప్రారంభించింది. వేలాది కోట్లు ఖర్చుచేసినా సత్ఫలితాలు సాధించ లేకపోయారు. అమెరికా, యూరప్ వంటి పశ్చిమదేశాల్లో నదులను అత్యంత శుభ్రంగా ఉంచుకోవడం మనకు తెలిసిన విషయమే. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిన రోజుల్లో కూడా మురుగునీటి శుద్ధి పారిశుద్ధ్య సంరక్షణ వంటి విషయాల్లో వెనుకబడి ఉన్నామని మన కార్యాచరణలో లోపముందన్నది తేటతెల్లం. ఆ నేపథ్యంలోనే యమునా నది కాలుష్యాన్నాలు నానాటికీ పెరిగిపోయాయని పెద్ద చర్చేసాగుతోంది. నిన్నమొన్నటి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కూడాయమునా నది కాలుష్యం గురించిప్రచారంజరిగింది. ప్రధాన పోటీ లో ఉన్న ఆప్, భారతీయ జనతాపార్టీలు యమునా నదీ జలాలు ప్రక్షాళనపై విసుర్లు కూడా విసురుకున్నాయి.కానీ వివరకు 'యమునా నది ప్రక్షాళన' తాము చేస్తామంటే తాము చేస్తామని హామీలు ఇచ్చాయి. కేంద్ర ప్రభుత్వం అందచందాలు లేకుండా ఇలాంటి మహత్ర కార్యక్రమాలు చేయడం కష్టసాధ్యం. అయినా 'ఆప్' కూడా ఆ పాటే పాడింది.2020లోనే ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ పీఠం ఎక్కినా కేంద్రప్రభుత్వంతో వైరంతో యమునా నదిప్రక్షాళన ఊసేఎత్తలేదు. ఏమైతేనేం పాలకులుఎవరైనా, ఏపార్టీ వారైనా ప్రక్షాళన అవసరమేనని ఒప్పుకున్నారు. అనుకున్నట్లుగానే ఈ నెల 16 నుంచి యమునా నది శుద్ధిపనులను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. నిత్యం పారిశ్రామిక వ్యర్థాలు, 3 కోట్లకుపైగా జనాభా ఉన్న ఢిల్లీ ప్రాంతాల నుంచివస్తున్న మురుగు కూడా దీనిలోకే కలుస్తోంది. 4అంచెల ప్రణాళిక తో ముందుకు వెళ్లింది. కొత్త ప్రభుత్వం ఏర్పడకుండానే ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో పనులు మొదలయ్యాయి. యమునా నది ఉత్తరాఖండ్ హిమాలయాలను దాటి హర్యానా, యుపి సరిహద్దుల మీదుగా ప్రవహించి ఢిల్లీకి చేరుతుంది. ప్రస్తుతానికి ఈ 57 కిలో మీటర్ల మేర పనులు పూర్తి చేస్తారు.ఢిల్లీని దాటితే మధుర ఆగ్రా ప్రాంతంలో కూడా నదిజలాలు కలుష్యమే. నదిశుభ్రం కోసం క్లీనింగ్ ఆపరేషన్ మొదలెట్టారు. ట్రాష్ స్కిమ్మర్లు, వీడ్ హార్వెస్టర్లు, డ్రెడ్జి యుటిలిటీ యూనిట్లతో నదిని శుభ్రం చేస్తున్నారు. సుందరీకరణ, కాలుష్యం కలిగించే వ్యర్థాల తొలగింపు జరుగుతోంది. మురుగునీటితో పేరుకుపోయిన మేటలను డ్రెడ్జింగ్ యంత్రాలు తొలగిస్తాయి. ఆ తర్వాత సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాటులను ఏర్పాటుచేయిస్తారు. ఏమయితేనేం ఢిల్లీ విషయంలో కేంద్రం ఓ ముందడుగు వేసింది. దేశవ్యాప్తంగా ఉన్న ఇతర నదుల్లో కాలుష్యం తొలగించేందుకు కూడా యుద్ధప్రాతిపదికపై నడుం కట్టాల్సిన ఆవశ్యకత ఉంది.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

మీరు గౌరవాన్ని కోరుకుంటే, ముందు మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీ అనుమతి లేనిదే మిమ్మల్నెవరూ చిన్నచూపు చూడరు.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు

### కుల భావజాలానికి కాలం చెల్లింది!

వైకాపానేత, పులివెందుల శాసనసభ్యులు జగన్ మోహన్ రెడ్డి తన విజయవాడ పర్యటనలో చంద్రబాబు నాయుడుకి తన సామాజిక వర్గానికి చెందిన వారు ఎదగటం ఇష్టం ఉండదంటూ ఒక వ్యర్థప్రేలాపన చేశారు. వల్లభనేని వంశీని అరెస్టు చేస్తే న్యాయ పోరాటం చేయవచ్చు. జగన్ అందుకు అన్నివిధాలా సహాయ పడవచ్చు. ఇక్కడ కుల ప్రస్తావన అసంబద్ధం, దివాళా కోరు రాజకీయాలకు పరాకాష్ట! గతంలో కులాలమధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందారు. వైకాపా పాలనలో బిటెక్ రవి గారిని కూడా వేధింపులకు గురిచేశారు. మరి ఇదే నీతిసూత్రం అప్పుడు కూడా వర్తించాలి కదా? ఇదే భావజాలం కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఆ పదకొండు స్థానాలు కూడా రావు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### ఎస్జీటీ ఉపాధ్యాయులకు పరీక్షల విధులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాల్లో అధిక భాగం స్కూళ్లలోఒకరు లేక ఇద్దరుఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు.ఈఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చి, ఏప్రిల్ నెలల్లోఇంటర్మీడియట్ పరీక్షలఇన్విజిలేషన్ డ్యూటీలు, పదవ తరగతి పరీక్షల ఇన్విజీలేటర్ స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతున్నాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగుతున్నది.రాబోవురోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యా బోధనకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్ డ్యూటీ,స్పాట్‌వాల్యూయే షన్ డ్యూటీల నుంచి ఎస్జీటీ ఉపాధ్యాయులను మినహాయించాలి.

- వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### మాదకద్రవ్యాల నియంత్రణ ఎక్కడ?

మాదకద్రవ్యాల సమస్య రోజురోజుకు తీవ్రతరమై యువతరాన్ని నిర్వీర్యం చేస్తుంది. మాదకద్రవ్యాల మత్తులో పడి నిండు నూరేళ్ల జీవితాలను చిత్తు చేసుకుంటున్నారు. వీటిని సేవించడంవల్ల కలిగేదుష్ఫలితాలను చిన్నవయసు నుంచే పసిపిల్లలకు వివరించి చెప్పాలి. పాఠశాలలో వీటి దుష్ఫలితాలను గురించి స్పష్టంగా బోధించాలి.

- తూలుగు రమణారావు, అక్కరాపల్లి

### కుంభమేళా భక్తుల జేబుకు చిల్లు

మహా కుంభమేళా ఫిబ్రవరి 26న వచ్చే శివరాత్రితో ముగియనుంది. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్ రాజ్ తరలివెళ్తారు. విమాన మార్గంలోనూ పెద్ద సంఖ్యలో భక్తులు వెళుతున్నారు.ఈడిమాండ్‌ను ఆసరాగాచేసుకుని విమానయాన సంస్థలు భక్తుల జేబుకు చిల్లులు పెడుతున్నాయి. సాధారణ రోజుల్లో రూ.5000 నుండి రూ. 10,000 లోపు ఉండే చార్జీలను ఏకంగా రూ.30 వేలకు పైనే వసూలు చేస్తున్నాయి. ఈ వారం ఆరంభంలో ప్రయోగ్ రాజ్ నుండి బెంగుళూరు ప్రయాణానికి ఓ ప్రయివేటు విమాన కంపెనీ ఒక్కొక్కరికి రూ. 39,146 వసూలు చేసింది. సాధారణంగా రూ.10 వేల లోపు ఉన్న విమాన చార్జీలను కుంభమేళా సమయంలో బెంగుళూరుకు రూ.22వేల వరకు వసూలు చేశాయి. తాజాగా ఈ చార్జీలు మరింత దంచుకోవడం పై భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో వెంటనే కేంద్ర విమాన మంత్రిత్వ శాఖ ట్రావెల్స్ ఏజెన్సీలపై చర్యలు తీసుకొని విమాన చార్జీలను తగ్గించే విధంగా చేయాలని ప్రయాణికుల విన్నపం.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### భారత్,బంగ్లా సంబంధాలు

షేక్ హసీనాకు ఆశ్రయం ఇవ్వడం వల్ల బంగ్లా కొంత మనకు దూరం జరిగిన పాకిస్థాన్‌తో అంటకాగడం వల్ల వచ్చే లాభం ఏమి ఉండదు భారత్‌లోద్వాక్రా స్కింతయారీలో అమర్త్యసేన్‌తో పాలుపంచుకున్న మహమ్మద్ యూనిస్ పాలకుడుగా బంగ్లాలో నివసించే మైనారిటీలకు ముఖ్యంగా హిందువులకు ఏమాత్రం విశ్వాసం కలిగించిన దాఖలాలు లేవు అదే అతి పెద్ద విషాదం. అయితే భారత్‌కు బంగ్లాకు సాంస్కృతిక సంబంధాలు కూడా ఉన్నాయి. అంత మాత్రమే కాదు భారత్ బంగ్లా మధ్య కుషియారానది రహీంపూర్ కాలువ సంబంధాలు కూడా ఉన్నాయి. కావున ఆ దిశగా భారత్ బంగ్లా అడుగులు పటిష్టంగా ఉండాలి.

-భారత అవినాష్, జనగామ

### ప్రజల అవసరాలు పట్టించుకోండి

గ్రామాల్లో పాఠశాల, వైద్య శాల, పార్కు, గ్రంథాలయం, పబ్లిక్ టాయిలెట్స్ వంటి మౌలిక వసతులు ఉన్నప్పుడే గ్రామం సమగ్రా భివృద్ధి చెందుతుంది. ప్రభుత్వాలు ఇంటి పన్ను వసూలు చేస్తూ కనీస సౌకర్యాలు కల్పించడం లేదు.రాజకీయ పార్టీలు ఓట్ల కోసం ఉచితబియ్యం, బస్సు,రైతుబంధు వంటి పథకాలు ప్రకటిస్తూ ప్రజల అవసరాలను మాత్రం విస్మరిస్తున్నాయి.

- పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# తెలుగు భాషా సంస్కృతులను పరిరక్షించాలి

**ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు "తెలుగు లెస్స" అన్న నానుడి దేశ భాష లందు "తెలుగు లెస్" అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు ప్రజలు తమ మాతృభాషను కాపాడుకుంటూ ప్రపంచమంతా విస్తరించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు మాట్లాడేవారు 15 కోట్ల దాకా ఉంటారని ఒక అంచనా. 2011 జనాభాలెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 9కోట్లమంది తెలుగు మాట్లాడే వారున్నారు. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీ ర్యంచేస్తున్నది తెలుగుజాతి. తెలుగుకు పట్టిన ఈ 'తెగులు' ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్రదేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. అజంతాలతో ఉండటం వలన ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని సంబోధించబడిన, అద్భుత భాష అంతరించి పోకుండా మరల జవసత్వాలని అందించాల్సిన అవసరం ఉంది.**

రామ కిష్టయ్య సంగన భట్ల

ఒక సమాజపు సంపూర్ణ జీవన విధానమే ఆ సమాజపు సంస్కృతి. సంస్కృతి అంటే సంస్కరించినది అని అర్థం. ఆ సమాజంలో పాటించే ఆచారాలు, పద్ధతు లు, సంప్రదాయాలు, వస్త్రధారణ, భాష, మతం, ఆటలు, విశ్వాసాలు, కళలు, జీవన విధానం, అన్నీ సంస్కృతిలోని భాగాలే. తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలకు వేలాది ఏళ్ల చరిత్ర ఉంది. ప్రాచీన అర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు ఆలవాలమైన భారతావనిలో తెలుగు సంస్కృతికి విడదీయ రానిది బంధం అనుబంధం ఉన్నాయి. తెలుగు సంస్కృతి లో భాగమై నానాటికీ అనాదరణకు గురవుతున్న తెలుగు భాష పునర్ వైభవానికి కృషి సల్పాల్సిన సమయం ఆసన్న మైంది. విదేశాల్లో తెలుగు వికాసానికి ఎనలేని కృషి జరుగు తుంటే, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనుమరుగయ్యే ప్రమా దంలో పడింది. బతుకు తెరువు కోసం ఆంధ్ర ప్రాంతం నుంచి మారిషస్‌కు వెళ్లినవ్యవసాయ కూలీలు 185 సంవత్సరాలుగా తమ మాతృభాష అయిన తెలుగు భాషను పరిరక్షిస్తూనే ఉన్నారు. 12.5 లక్షలకు పైగా జనాభాలో లక్ష మందికి పైగా తెలుగువాళ్లు ఉండగా తమ వారసు లకు, భావితరాల వారికి, తెలుగు భాషలో సాధికారికతను సాధించి పెట్టేందుకు కృతనిశ్చయంతో, తెలుగుభాషా మాధ్యమంలో పాఠశాలలు నిర్వహింప చేసు కుంటూ తమ పిల్లల్ని తమ మాతృభాషలోనే చదివించడం గొప్పలలో కెల్లా గొప్ప. అక్కడ తెలుగు వారికోసం చాలా సంస్థలున్నాయి. ఉత్సవాల్లో అందరూ తెలుగులోనే మాట్లాడే ప్రయత్నం చేస్తారు. మారిషస్ అధికారిక టీవీ ఛానెల్లో కూడా వారానికి ఒక తెలుగు సినిమా వేస్తారు. డీడీ యాదగిరి ఛానెల్ మారిషస్‌లో వస్తుంది. ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయ స్థాయి వరకూ తెలుగు నేర్చుకునే అవకాశాలు ఉన్నాయి. మారిషస్ యూనివర్సిటీలో తెలుగులో డిప్లొమా, డిగ్రీ కోర్సులున్నాయి. అంతేకాకుండా, మారిషస్ తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక కళానిలయం, తెలుగు సాంస్కృతిక నిలయం, తెలుగు భాషా సంఘం వంటి సంస్థలు అక్కడ తెలుగు భాషను, సంస్కృతిని కాపాడటానికి ప్రయత్నిస్తున్నాయి. ఆస్ట్రేలియాలో తెలుగు భాషా వికాసం కోసం చాలాకాలంగా అనేక సాహిత్య, సాంస్కృతిక సంస్థలు కృషి చేస్తూ భావితరాలకు బాటలు వేస్తున్నాయి. 'తెలుగుమల్లి' సాహిత్య మాసపత్రిక, 'భువన విజయం' వంటి సాంస్కృతిక సంస్థలు ఈక్రమంలో తెలుగు ప్రజల అస్తిత్వానికి ప్రతీకలుగా నిలిచాయి. తెలుగు భాషకు ఆస్ట్రేలి యాలో అరుదైన గౌరవం లభించింది. అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక ఆదేశాలిచ్చింది. దీంతో ప్రాథమిక, మాధ్యమిక పాఠ శాలల్లో ఇకపై పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలిగింది. ఇందుకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్, సిడ్నీ,విక్టోరియా, న్యూసౌత్ వేల్స్, క్వీన్స్ లాండ్, సౌత్ ఆస్ట్రేలియా మొదలైన రాష్ట్రాల్లోని తెలుగు వారి పిల్లలకు ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు తెలుగు ఐచ్ఛికంగా ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో చదువుకొనే అవకాశం కలగనుంది. అమెరికాలో తెలుగు భాషకు గౌరవం దక్కింది. డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అమెరికాలో ప్రజలకు సమాచారం అందించేందుకు అధికారిక భాషగా తెలుగు భాషను గుర్తించింది. యూఎస్ ఆధారిత ఇమ్మిగ్రేషన్ స్టడీస్ ఇటీవలి అధ్యయనం తెలుగును యుఎస్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న భాషగా చూపిస్తుంది. ఇది గత ఏడు సంవత్సరాలలో 86శాతం పెరిగింది. 2020లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్




3న జరగగా, ఆ ఎన్నికల్లో ఓటరు బ్యాలెట్ పేపర్‌లోని అధికారిక భాషల జాబితాలో తెలుగు భాష కూడా చేర్చారు. ఇటీవలే సద్గురు ఘంటసాల ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ట్రస్ట్, వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, సాంస్కృతిక కళా సారథి సింగపూర్ సంయుక్త ఆధ్వర్యంలో తానా, వంగూరి ఫౌండేషన్, యునైటెడ్ కింగ్డ మ్ తెలుగు అసోసియేషన్, సీపీ బ్రౌన్ తెలుగు సమాఖ్య (లండన్),దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక, తెలుగు మల్లి ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ సిడ్నీ, న్యూజిలాండ్ తెలుగు అసోసియేషన్, హాంగ్ కాంగ్ తెలుగు సమాఖ్య, వేగేశ్న ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో కళాప్రపూర్ణ, పద్మభూషణ్, సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత దేవులపల్లి కృష్ణశాస్త్రి 123వ జయంతి సందర్భంగా మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్య సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతేకాదు మొట్టమొదటి ప్రపంచ సంగీత సాహిత్యసమ్మేళనం కార్యక్రమానికి వండర్ బుక్ ఆఫ్‌రికార్డ్స్, తెలుగు బుక్‌ఆఫ్ రికార్డ్స్‌లో గౌరవ స్థానం దక్కింది. 12 గంటల ఈ నిర్విరామ సంగీత కార్యక్రమాన్ని వేలాదిమంది వీక్షించి, ఆనందించడం సంగీత చరిత్రలో ఒక చెరిగిపోని సంఘటన. ప్రపంచ తెలుగు సాంస్కృతి మహోత్సవంలో దాదాపు 45 దేశాలనుంచి 64 తెలుగు సంఘాలు ఒకే తాటిపైకి వచ్చాయి. తెలుగు చరిత్రలో కనీవినీ ఎరుగని రికార్డ్అది. జయహో భారతీయం భారతదేశం, జిజ్ఞాస-భారతదేశం తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా, ఆంధ్రప్రదేశ్ అసోసియే షన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, ఫ్రాన్స్ తెలుగు అసోసియేషన్, సౌత్ ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ, జర్మనీ తెలుగు అసోసియేషన్, సింగపూర్ తెలుగు సమాజం, తెలుగుఅసోసియేషన్ ఆఫ్‌లండన్, బహరేన్ తెలుగు కళాపరిషత్, తెలుగు వెలుగు జర్మనీ, డెన్మార్క్ తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసి యేషన్ ఆఫ్ ఆస్ట్రేలియా, తెలుగు అసోసియేషన్ ఆఫ్‌సౌత్ ఆస్ట్రేలియా, సింగపూర్ తెలుగు కమిటీ,చైనా తెలుగు అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ స్కాట్లాండ్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ కెన్ బెర్రా, కామన్ అసోసియేషన్ ఆఫ్ చైనా, యునైటెడ్ తెలుగు అసోసియేషన్ ఫోరమ్-కువైట్, తెలుగుకళా సమితి కువైట్, ఆస్ట్రేలియా తెలుగుసమితి, ఆస్ట్రేలియా తెలంగాణ స్టేట్ అసోసియేషన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్‌సిడ్నీ,సౌదీ తెలుగు అసోసియేషన్, సౌత్‌ఆఫ్రికా తెలుగు కమ్యూనిటీ, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, తెలుగుకల్చరల్ సొసైటీ నార్త్రెన్ ఐర్లాండ్, తెలుగు కళాసమితి బహరెయిన్, తెలుగు అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఇజ్లాండ్ - న్యూజి ల్యాండ్, తెలుగు బ్యాత్మెంటిన్ క్లబ్ ఆఫ్ కాంటెంబరి - న్యూజిల్యాండ్, తెలుగు కళాసమితి-ఓమాన్, దుబాయ్ తెలుగు అసోసియేషన్, ఖత్తర్ తెలుగు అసోసియేషన్, నార్వే తెలుగు అసోసియేషన్, అమెరికా తెలుగు మహిళ సంఘం లతోపాటు ఆయా దేశాలలో వివిధరాష్ట్రాల తెలుగు అసోసియేషన్స్ భాగస్వామ్యం అయ్యాయి. తెలుగు భాషనునికోలే కొంటి "ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని 1402లోనే ప్రశంసించారు. మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీభాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధాపరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్రశిక్ష విధించిన విషయం చరిత్రచెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనువదించడమే కాక, తనకాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబులాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు. ఈతరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాలపట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు తెలుగులెస్స అన్న నానుడి దేశ భాషలందు తెలుగు లెస్ అనే దురవస్థకు రాబోతోంది.తెలుగు ప్రజలు తమ మాతృభాషను కాపాడుకుంటూ ప్రపంచమంతా విస్తరించారు. ప్రపంచ వ్యాప్తంగా తెలుగుమాట్లాడేవారు 15కోట్ల దాకా ఉంటారని ఒక అంచనా. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో దాదాపు 9కోట్ల మంది తెలుగు మాట్లాడే వారున్నారు. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యంచేస్తున్నది తెలుగుజాతి. తెలుగుకు పట్టిన ఈ 'తెగులు' ఈనాటిది కాదు. కాలక్రమేణ, అవిభక్త ఆంధ్రదేశం పూర్తిగామారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దుకుంటోంది. అజంతాలతో ఉండటం వలన ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అని సంబోధించబడిన, అద్భుత భాష అంతరించి పోకుండా మరల జవసత్వాలని అందించాల్సిన అవసరం ఉంది. ●

# పరీక్షల ఒత్తిడిని తగ్గించుకోవడం ఎలా?


బి.మధుపాళి

మార్చి,ఏప్రిల్ మాసాలు భారత్‌లో వార్షిక పరీక్షల సీజన్‌గా పరిగణించబడుతున్నది. విద్యార్థినీవిద్యార్థులు, తల్లితండ్రులు, పాఠశాల యాజమాన్యాలు మార్కులు, ర్యాంకుల వేటలో తమ కృషిని కొనసాగిస్తారు. పరీక్ష అంటేనే ఒక రకమైన ఒత్తిడి పెరుగుతుంది. మంచి ఫలితాలు సాధించాలనే ఆశావహ మానసిక ఒత్తిడి లేదా పాజిటివ్ స్ట్రెస్ ఉన్న యువత పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను పొందుతారు. పరీక్షలకు తయారు అవుతున్న విద్యార్థులు అతిగా ఆలోచిస్తూ, ఏమవుతుందో అనే అనవసర ఆందోళనలు, తీవ్రమైన నెగెటివ్ ఒత్తిడులు పరీక్షల్లో ఫలితాలను తారుమారు చేస్తాయని తెలుసుకోవాలి. విద్యార్థులపై తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ప్రభావం కూడా పరీక్షల ఒత్తిడిని పెంచుతుందని గమనించాలి. పరీక్షల్లో తాహత్తుకు మించి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని లక్ష్యం పెట్టుకున్నయువతలో 'పరీక్షల ఆందోళన' తారస్థాయికి చేరి ఫలితాలను మరింత ప్రతికూలంగా ప్రభావితం చేస్తాయి. గత పరీక్షల్లో పొందిన మార్కులు లేదా ర్యాంకుల కన్న కొంతైనామెరుగైన ఫలితాలను సాధించాలనే ఆచరణయోగ్య లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. మన శక్తి సామర్థ్యాలకు మించి మార్కులు లేదా ర్యాంకులు రావాలని ఆశపడడం వల్ల మన చదువులపైప్రతికూల ప్రభావాలు పడడంతోపాటు గతంకన్న తక్కువ స్థాయిలో ఫలితాలు వస్తాయి. పరీక్షలంటే అనవసర ఆందోళనలు మన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారి తీస్తాయి. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణంగా జరుగుతుంది. ప్రతికూల ఒత్తిడిపెరిగిన యువతలో ఏకాగ్రత సడలడం, ఆందోళనలు పెరిగి ఎక్కువ సమయం చదవకపోవడం జరుగుతుంది. పరీక్షలంటే భయం పెరిగిన యువతలో శారీరకంగా అతిగా చెమటలు పట్టడం,వాంతులు, జీర్ణసంబంధ సమస్యలు, గుండెవేగం పెరగడం, శ్వాస మందగించడం,తలనొప్పి, కోపం పెరగడం, అధిక బీపీ, ప్రతికూల ఆలోచనలు వెంటాడడం, భయదాడి (పానిక్ అటాక్) లాంటి అవలక్షణాలన్నీ కనిపిస్తాయి. రాబోయే పరీక్షలకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకొని చదవడం ప్రారంభించాలి. పరీక్షా ఫలితాలపట్ల అనవసర ఆలోచనలు మన ఏకాగ్రతను మింగేస్తాయి. సబ్జెక్టుల వారీగాప్రణాళికలు రాసుకొని ప్రాధాన్యతా క్రమంలో చదవడం మంచిది. చదివిన పాఠాలు ఎంతవరకు గుర్తున్నాయో తెలుసుకోవడానికి స్వయం పరీక్షలు రాయాలి. చదువుతున్న సమయంలో గంట లేదా రెండు గంటలకు ఒకసారి స్వల్ప విరామం తీసుకోవడం, దీర్ఘశ్వాసలు తీసుకోవడం ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. గత పరీక్షలో పొందిన మార్కులకన్న ఎక్కువరావాలనే లక్ష్యాలు మంచి ఫలితాలను ఇస్తాయి. నిన్నటికన్న నేడు మెరుగైతే మనం ప్రగతి బాటన నడిపినట్లే అని నమ్మాలి. మనం చదివేచదువుపై అనవసర ప్రతికూల ఆలోచనలకు స్వస్తిపలకాలి. నా శక్తి వంచన మేరకు చదువుతున్నాను, నేను మంచి ఫలితాలను సాధించగలను, నేను అనుకున్న ఫలితాలు పొందకపోయినా రానున్న పరీక్షల్లో మెరుగు పరుచుకోగలను లాంటి ఆత్మవిశ్వాసాన్ని పెంచే ఆశావహ ఆలోచనలు మన ప్రతిభను పెంచుతాయి. దినచర్యను నిర్ణయించుకొని, మధ్యమధ్య పాలు లేదా టీ లాంటివి తాగుతూ మానసిక ఆరోగ్య పరిరక్షణకు కృషిచేయాలి. చదవడాన్ని వాయిదా వేయవద్దు. చదువుతున్న పాఠంలోని ముఖ్యఅంశాలను అండర్‌లైన్ చేసుకోవడం మంచిది. గ్రాఫ్‌లు,లెక్కలు, డయా గ్రామ్స్, సూత్రాలు,సమీకరణాలు లాంటిఅంశాలను చదివే సందర్భంలో రాసుకుంటూ చదవడంమంచిది. ఒకసారిరాస్తే పదిసార్లు చదివినట్లే అని తెలుసుకోవాలి. ప్రతిరోజు కొన్ని నిమిషాలు శారీరక వ్యాయామానికి కేటాయించండి.పరీక్ష రోజునకనీసం 15, 30 నిమిషాల ముందు పరీక్ష కేంద్రానికి చేరే విధంగా ప్రణాళిక వేసుకోవాలి. పరీక్షకు వెళ్లే ముందు అతిగా తినడం మంచిది కాదు. పరీక్షకు ముందు రోజు సమయానికి నిద్రపోవాలి. సమయానికి చేరలేమేమో అనే ఆందోళనలు మన ఏకాగ్రతకు భంగంకలిగిస్తాయి. పరీక్ష హాలుకు తీసుకుపోవలసిన హాల్‌టికెట్, పెన్నులు,పెన్సిల్‌లు,ఇతర సామాగ్రినిముందుగానే సిద్ధం చేసుకోవాలి. ఒక్కనిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్‌లోకి అనుమతించరని గుర్తుంచుకోవాలి. ●

# సామాజిక న్యాయదిశగా వర్గీకరణ అడుగులు

గురం రాంమోహన్ రెడ్డి

సామాజిక సమ న్యాయం దిశగా అడుగులు పడుతున్నాయి. మహోజ్వాలంగా సాగిన ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమం వర్గీకరణ రూపేణ ఫలితాలు అందేందుకు మార్గాలు సుగమవుతున్నాయి. ఎస్సీలకు, ఉపకులాలకు ఎ.బి.సి వర్గీకరణ రూపేణ విద్యా, ఉద్యోగ రంగాల్లో వాటను పొందనున్నారు. తెలంగాణ ప్రభుత్వం షెడ్యూల్డు కులాల రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి వున్నామని అధికారికంగా ప్రకటించింది. ఇచ్చిన మాటకు కట్టుబడి వుండాలన్న సంకల్పంతో జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమీషన్ను నియమించింది. ఎస్సీలోని 59 కులాలు అభిప్రాయాలను ఆలోచనలను మనోగతాన్ని కమీషన్ సేకరించి, నివేదికి రూపొందించి ప్రభుత్వంకు అందజేసింది. ఏక సభ్య కమీషన్ అధ్యయనం చేసి రూపొందించిన నివేదికను రాష్ట్ర కేబినేట్ ఆమోదించి చట్ట సభలైన శాసనసభ, శాసన మండలలో ప్రవేశపెట్టి అధికారిక ప్రకటనను శాసన సభలో ముఖ్యమంత్రి శాసన మండలి ఆర్థికమంత్రి చేసి చర్చకు పెట్టారు. ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను అధికార పక్షంతోపాటు ప్రధాన రాజకీయ పక్షాలు బి.ఆర్.యస్., బి.జె.పి. ఎం.ఐ.ఎం, సి.పి.ఐ పార్టీల సభ్యులు ససమర్థించారు. ఎస్సీలకు, ఉపకులాలకు, మాలలకు సమన్యాయం దక్కే దిశగా అడుగులు పడటాన్ని అన్ని పార్టీలు స్వాగతించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం వర్గీకరణ అమలు కోసం చట్టం చేయాలా,ఆర్డినెన్స్ తీసుకురావాలన్న యోచనలో నిమగ్నమైంది. గతంలో షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లను ఎ.బి.సి.డిగా వర్గీకరణ చేసి విద్య ఉద్యోగ రంగాల్లో అమలు చేశారు. జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ రిజర్వేషన్ల ఎ.బి.సి. మాత్రమే అమలు చేయాలని సూచించింది. 9 శాతం ఎస్సీలకు ఉపకులాలకు (ఎ గ్రూప్) 5 శాతం మాలలు ఇతర ఉపకులాలకు "డి గ్రూప్), 1 శాతం ఉపకులాలకు (సి గ్రూపు) మొత్తం 15 శాతం అమలు చేయాలని సూచించింది. ఎస్సీ జాబితాల్లోని మొత్తం కులాలకు సమన్యాయం దక్కే అవకాశం ఉంది. రాష్ట్ర జనాభాల్లో ఎస్సీలు 61 లక్షల 84 వేల 319 శాతం జనాభా వున్నట్లుగా తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సామాజిక, ఆర్థిక విద్యా, ఉపాధి రాజకీయ సమగ్ర సర్వేలో వెల్లడైంది. మొత్తం తెలంగాణ జనాభలో ఎస్సీల శాతం 17.43 ఉన్నట్లు సర్వేలో తెలింది. సుప్రీమ్ కోర్టు భారత రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పునుఅమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చకచకగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఎస్సీల (59 కులాల) జనాభా, అక్షరాస్యత ఉపాధి, విద్యా, ప్రభుత్వ ఉద్యోగాల నియమాకాలు, ఆర్థిక



స్థితిగతులను అధ్యాయనం చేసిన కమీషన్ రిజర్వేషన్ల వర్గీకరికరించి ప్రభుత్వంకు సిపార్సు చేసింది. కమీషన్ 199 పేజీల నివేదికలో ఎస్సీల్లోని 59 కులాలపై వివరణాత్మక అంశాలను పొందుపర్చి మూడు గ్రూపులుగా విభజించాలని సూచించిన నేపథ్యం వేగంగా ఆచరణ యోగ్యమైన నిర్ణయాలకు తెలంగాణ ప్రభుత్వం ఉపక్రమిస్తుంది. 2011 జనాభా గణన ప్రకారం గ్రూప్లో అత్యంత వెనుకబడి ఎవరు పట్టించుకోని ఎస్.సి. కులాలకు 1 శాతం, గ్రూపు 2లో మధ్యస్థంగా లబ్ధిపొందిన 18ఎస్.సి.కులాలకు 9 శాతం (జనాభాలో 62.748 శాతం) గ్రూపు 3లో మెరుగైన ప్రయోజనం పొందిన 26 ఎస్.సి. కులాలకు 5 శాతం (జనాభాలో 33,963 శాతం) రిజర్వేషన్లు కల్పించనున్నది. కమీషన్ గ్రూపు 1లో బావుర్, బుడజంగం, చలాటి, డక్కలి, జగ్గలి, పంబాద, పంబాలో, వంబండ, మాగ్, మన్నే, మస్తీ, మాంగ్ గరోడి, మాతంగి, మోహతర్, ముండాల, సంబన్, స్రప్తు కులాలకు 1 శాతం రిజర్వేషన్లు వర్తించనున్నాయి. గ్రూపు 2లోని అరుందతీయ, బైండ్ల, చమర్, మోచి,మూని, చమర్, రవిదాస్, చమర్ రోహిదోస్, చంచర్, చండాల, డోమ్, ఓంబరా, పైడి,పానో, ఎల్లమ్మ వాడ్ల గోదార్, జాంబువులు, ఎస్సీ మాదిగదాసు, మస్తీక, పామిడి, పంచమ, పరియ ప్రమగర, చిందోల్లు, యాటల, వల్లువన్, ఎస్.సి. కులాలకు 9శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం అడుగులు వేస్తుంది. గ్రుపు3లోని ఆది ఆంధ్ర,ఆది ద్రావిడ, అనాముక్, అరేమాల, అర్వమాల, బ్యాగర, చలవాడి, డోర్, ఘాసి, చండి, శల్లీ, గోసంగి, హెలియా, హెలియాదాసరి, మాదాసి కురవ, మదారి కురవ, మహర్, మాల, మాలదాసరి, మాలదాసు, మాల హన్యాయ్ మాల జంగం, మాల మస్తీ, నేతకాని, మాలసన్యాసి, మిత అయ్యల్వార్, పాక్, మోత, రేల్లి కులాలకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. రిజర్వేషన్ల పరిధి నుండి క్రిమిలేయర్ను మినహాయించడానికి వర్గీకరణలోని 4వ నంబర్ (డి గ్రూపు) ను సిఫార్సు నుంచి తొలగించేలాని కమీషన్ సిపార్సు చేసిన క్రమమంలో ప్రస్తుతం గ్రూపు1, గ్రూప్2, గ్రూప్3 వర్గాలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయి. 1999లో ప్రారంభమైన ఉద్యమ ఆకాంక్షలు నేరవేరడానికి బాటలు పడ్డాయి. ప్రకాశం జిల్లా ఇది మూడిలో ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమం ఆరంభమై మహాజ్వాలంగా గల్లి నుంచి హస్తిన వరకు 32 ఏళ్లపాటు కొనసాగి విజయ తీరాలకు చేరుకోబోతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కదిలించి, మెప్పించి ఒప్పించి ఎం.ఆర్.పి. ఎస్.ఉద్యమం దళిత బహుజనుల్లో శ్రామికు కులాల్లో ఉద్వేగాన్ని నింపి జయగీతం పాడనున్నది. ఇప్పటికే హర్యానా రాష్ట్ర ప్రభుత్వం గత అక్టోబర్ 19 నుంచి విద్యా ఉద్యోగ రంగాల్లో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తుంది. సుప్రీమ్ కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేరకు అన్ని రాష్ట్రాల్లో వర్గీకరణ అమలు కొరకు ఎం.ఆర్.పి.ఎస్. ఉద్యమబేరిమోగించనున్నది. ●

# ఒటిటిలు 'ఎథిక్స్ కోడ్' పాటించాలి




## స్వీయనియంత్రణ సంస్థలు అశ్లీలకంటెంట్ నిషేధించాలి

### కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ఇండియాస్ గాట్ లాటెంట్ కార్యక్రమంలో రణవీర్ అల్హాబాదియా చేసిన వ్యాఖ్యలు దేశంలో తీవ్ర దుమారంరేపాయి. ఈక్రమంలో ఐటి నిబంధనల్లోని కోడ్ ఆఫ్ ఎథిక్స్‌ను ఒటిటిలు, సామాజిక మాధ్యమాలు తప్పనిసరిగా పాటించాలనికేంద్రం హెచ్చరించింది. చిన్నారులకు 'ఏ'రేటెడ్ కంటెంట్ అందుబాటులో లేకుండాచూడాలని ఆదేశించింది. సమాచార ప్రసార మంత్రిత్వశాఖ గురువారం ఈ మార్గదర్శకాలు విడుదలచేసింది. ఒటిటి ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలోని అశ్లీల అసభ్యకరమైన కంటెంట్‌లపై ఫిర్యాదులు వచ్చాయి. ఐటి నిబంధనల్లోని నైతిక నియమావళిని ఖచ్చితంగా అనుసరించాలని సూచించింది. లేనిపక్షంలో ఆంక్షలు విధించాల్సి ఉంటుందని కూడా ప్రకటించింది. ఆన్‌లైన్ క్యూరెటెడ్ కంటెంట్‌పై సోషల్‌మీడియా తప్పనిసరిగా కేంద్రం చట్టాలను అనుసరించాల్సిందేనని అన్నారు. వయసు ఆధారిత నిబంధనలు విధిగా పాటించాలన్నారు. చట్టంనిషేధించిన కంటెంట్‌ను ప్రసారంచేయ కూడదని నిర్దేశించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల కంటెంట్‌ను రెగ్యులేట్ చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు కేంద్రం స్పందించింది. స్వీయనియంత్రణ ఉన్న ఒటిటిలు నైతిక విలువలుపాటించాలన్నారు. ఐజిఎల్‌లో పాల్గొన్న ఒక వ్యక్తిని తల్లితండ్రుల గురించి శృంగారంపై ప్రశ్నించడంతో ప్రముఖ యూ ట్యూబర్ అల్హాబాదియాపై తీవ్రనిరసనలు వ్యక్తం అయ్యాయి. ఆతడి వ్యాఖ్యలపై పలువురు పార్ల మెంటు సభ్యులుకూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు.

సమయ్‌రైనాషోలో రణవీర్ ఈ వ్యాఖ్యలు చేసారు. దీనితో పలు రాష్ట్రాల్లో ఆతడిపై ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఇటీవల యూట్యూబర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదయిన ఎఫ్ఐఆర్‌లు అన్నింటినీ క్లబ్‌చేయాలని ఒక పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణలో భాగంగా సుప్రీంకోర్టు అల్హాబాదియా వ్యాఖ్యలపై అసహనం వ్యక్తంచేసింది. అశ్లీల కంటెంట్ నియంత్రించేందుకు చర్యలు తీసుకునే ఆలోచన ఉందా అని సుప్రీం కేంద్రాన్ని స్పందిం చింది. దీనిపై వివరణ ఇవ్వాలని నోటీసులుసైతం జారీచేసింది.



# భారత్‌లో టెస్లా తయారీ అన్యాయమే!

## మస్క్ పక్కన ఉండగానే ట్రంప్ వ్యాఖ్యలు

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అమెరికా దిగ్గజ విద్యుత్ కార్ల కంపెనీ టెస్లా భారత్‌మార్కెట్‌లోకి ఎంట్రీకి సిద్ధం అవుతోంది. ఇప్పటికే ఈ సంస్థ నియామకాలు, షోరూంల ఏర్పాటుకోసం ప్రయత్నాలు ప్రారంబించింది. అయితే ఈప్రక్రియ ఎంత మాత్రం ట్రంప్‌కు ఇష్టంలేదు. భారత్‌లో టెస్లా ఫ్యాక్టరీ ఏర్పాటుచేయాలనే టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ప్రణాళిక అమెరికాకు అన్యాయం చేయడమే అని అన్నారు. మస్క్ పక్కన ఉండగానే అమెరికా అధ్యక్షుడు ఈ వ్యాఖ్యలుచేసారు. ఇద్దరూకలిసి ఒక టివి ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. భారత్‌లోకి టెస్లా ఎంట్రీ ప్రణాళికలపై ట్రంప్ మాట్లాడారు. ప్రపంచంలోని ప్రతిదేశం అమెరికాను వాడుకోడానికి ప్రయత్నిస్తోందని, సుంకాలతో మానుంచి లబ్ధిపొందాలని చూస్తున్నారని అందువల్లనే ఎలాన్‌మస్క్ తన కార్లను విక్రయించడం అసాధ్యం అవుతోందన్నారు. భారత్‌నే చూడండి ఆయన భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటుచేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఆయన వరకూ అది మంచిదే కావచ్చు. కానీ అమెరికాపరంగా అది చాలా అన్యాయమైన నిర్ణయమని ట్రంప్ అన్నారు.

గతవారం ప్రధానిమోడీతో భేటీని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. ఆ సమావేశంలో విద్యుత్ కార్లపై అధిక సుంకాల విషయాన్ని మోడీతో ప్రస్తావించినట్లు తెలిపారు. సుంకాలసమస్యను పరిష్కరించుకోవడంతోపాటు వీలయినంత సత్వరమే వాణిజ్య ఒప్పందంకోసం ఇరుదేశాలు కలిసి పనిచేసేలా నిర్ణయంచామని అన్నారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటనలో టెస్లా అధినేతతో భేటీ అయ్యారు. తర్వాత కొన్నిరోజులకే ఈసంస్థ భారత్‌లో నియామకాలుచేపట్టింది. ఈ ఏడాది ఏప్రిల్‌నుంచే అమ్మకాలు ప్రారంభించనున్నది. అయితే కార్ల తయారీపై మాత్రం టెస్లా నిర్ణయాన్ని ప్రకటించలేదు. భారత ప్రభుత్వం నూతన ఈవీ పాలసీని ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. కార్లతయారీ సంస్థలుదేశంలో కనీసం 500 మిలియన్ డాలర్లుపెట్టుబడి పెట్టడంతో ఇక్కడ ఫ్యాక్టరీని ఏర్పాటుచేస్తే దిగుమతి సుంకాలను 15శాతానికి తగ్గించేవిధంగా కేంద్రం కొత్తవిధానం తెస్తోంది. దీనితో మస్క్ భారత్‌లో టెస్లా తయారీకి సిద్ధం అవుతున్నారు.



## ఒకప్పటి బహిష్కృతనేత

# ఇపుడు ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీలో ఒకప్పుడు అసెంబ్లీ మార్షల్స్ బలవంతంగా ఎత్తుకుని బయటకు తీసుకెళ్లిన వ్యక్తి ఇపుడు అదే ఢిల్లీ అసెంబ్లీకి స్పీకర్ అయ్యారు. రోహిణి ఎమ్మెల్యే విజేందర్‌గుప్తాను పార్టీ స్పీకర్‌గా ఎంపికచేసింది. సుమారు పదేళ్లక్రితం అసెంబ్లీనుంచి ఆయన బహిష్కరణకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన పాత వీడియోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి. 2015లో ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యే అల్కాలాంబాపై మరో ఎమ్మెల్యే ఓపీ శర్మ వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దీనితో సభలో ఒక్కసారిగా ఆందోళనలు చెలరేగాయి. ఇందులోపాల్గొన్న బిజెపి ఎమ్మెల్యే అయిన విజేందర్‌గుప్తాను అప్పటి స్పీకరు ఆరోజు సాయంత్రం నాలుగు గంటలవరకూ సభనుంచి బహిష్కరించారు. అయితే బయటకు వెళ్లేందుకు ఆయన నిరాకరించడంతో మార్షల్స్ గుప్తాను భుజాలపై ఎత్తుకుని అసెంబ్లీనుంచి బయటకు తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఆయన అభిమానులు ఇపుడు వైరల్ చేస్తున్నారు. ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌గా తనను ఎంపికచేయడంపట్ల గుప్తా హర్షంప్రకటించారు. హైకమాండ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ముడా కేసులో 8వేల పేజీలతో

# లోకాయుక్త 'బి' రిపోర్టు!

**మైసూరు, ఫిబ్రవరి 20:** మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికారసంస్థ (ముడా) కుంభకోణంపై కర్ణాటక లోకాయుక్త ఎస్పీ టిజె ఉదేశ్ గురువారం ఎనిమిది పేజీల తాత్కాలిక బి రిపోర్టును కోర్టులో దాఖలుచేసారు. లోకాయుక్త అధికారుల బృందం ముడా దర్యాప్తునకు సంబంధించిన పత్రాలు నాలుగు బ్యాగ్‌ల్లో ప్రజాప్రతినిదుల కోర్టుకు తరలించారు. ఎస్పీ ఉదేశ్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం దర్యాప్తు జరుగుతోందన్నారు. కోర్టుకు సమర్పించిన పత్రాలు దర్యాప్తునకు సంబందించిన కీలకమూనవన్నారు. ముడా కుంభకోణం కేసులో సిఎం సిద్ధరామయ్యతోపాటు ఆయన భార్యకు లోకాయుక్త క్లీన్‌చిట్ ఇచ్చింది.

ఈ కుంభకోణంలో ఆరోపణలపై ఆధారాలు లేవని దాంతో కుంభకోణాన్ని నిరూపించలేమని పేర్కొంటూ లోకాయుక్త పోలీసులు సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణకు లేఖరాసారు. ఐపిసి, అవినీతి నిరోధక చట్టం, కర్ణాటక బూసేకరణ చట్టం వంటి అనేక నిబంధనలను లేఖలోప్రస్తావించారు. అక్రమా లకు పాల్పడినట్ల ఎదుర్కొంటున్న సిఎం సిద్ధరామయ్య, ఆయన భార్య పార్వతితోపాటు నలుగురికి వ్యతిరేకంగా ఎలాంటి ఆధారాలు లేవని ఈకేసులో నలుగురు నిందితులపై వచ్చిన ఆరోపణలకు ఆధారాలులేక నిరూపితం కాలేదన్నారు. అభ్యంతరాలు తెలిపేందుకు స్నేహ మయికి వారంరోజులు గడువు ఇస్తున్నట్లు లేఖలో వెల్లడించారు.

కేసులో దర్యాప్తుసాగుతోందన్నారు. కేసులు నలుగురు నింది తులపై చట్టపరమైన చర్యలు సాధ్యంకాదని తుదినివేదికను కోర్టుకు అందించామని ఎస్పీ ఉదేశ్ అన్నారు. లోకా యుక్తపై సామాజిక కార్యకర్త ఫిర్యాదుదారుడు స్నేహ మయి కృష్ణ స్పందించారు. లోకాయుక్తపై ఆయన విమర్శలు కురిపించారు. రాజకీయ నేతలకు రక్షణ కల్పిస్తున్నారన్నారు. లోకా యుక్తపై తనకు సందేహాలునిజమని రుజువు చేసారన్నారు. లోకాయుక్త అధికారులు తమ



ఆత్మలను రాజకీయ నాయకులకు అమ్ముకున్నట్లు వ్యవహరించారని విమర్శించారు. తాను అవసరమైన అన్ని పత్రాలు ఇచ్చినప్పటికీ సిద్ధరామయ్య పార్వతి మల్లిఖార్జనస్వామి దేవరాజ్‌లపై ఎలాంటి ఆధారాలేలేవంటూ బీ రిపోర్టునుదాఖలుచేయబోతున్నారని ఆరోపించారు.




# జెలెన్‌స్కీ ఒక సక్సెస్‌ఫుల్ కమెడియన్

## ఉక్రెయిన్ అధ్యక్షుడిపై ట్రంప్ వ్యాఖ్యలు వైరల్

**వాషింగ్టన్,ఫిబ్రవరి 20:** ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ఒక విజయవంతమైన కమెడియన్ అని వ్యాఖ్యానించారు. అంతకుముందే తప్పుడు సమాచారం ఉచ్చులో ట్రంప్ ఉంటున్నారని, తనకు రేటింగ్ తగ్గిందని, ఈసారి ఎన్నికలు లేకుండానే జెలెన్‌స్కీ అధ్యక్షుడు కావాలని కలలు కంటున్నారన్న ట్రూత్‌లో పోస్టుచేసారు. దీనిపై జెలెన్‌స్కీ స్పందిస్తూ రష్యా ఇచ్చిన తప్పుడు సమాచారమే వాస్తవమన్న భ్రమలో ట్రంప్ ఉన్నారని తనకు 57శాతం రేటింగ్ ఉందని ప్రైవేటు ఏజెన్సీలే చెప్పాయని ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ట్రంప్ తప్పుడు సమాచార బబుల్‌లో కొనసాగుతున్నారని చేసిన వ్యాఖ్యలపై అమెరికా అధ్యక్షుడికి కోపం వచ్చింది. ఆయనొక సక్సెస్‌ఫుల్ కమెడియన్ అనిపించుకున్నారని అలాగే కొనసాగుతారని భావిస్తున్నట్లు పోస్టుచేసారు.అంతేకాకుండా రష్యాతో మొదట ఉక్రెయిన్ వివాదాన్ని ప్రారంభించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. 350 బిలియన్ డాలర్లు అమెరికా ఖర్చుచేసినా యుద్ధంలో విజయం సాధించలేకపోతున్నారని ట్రంప్ వ్యాఖ్యా నించారు. అమెరికా లేకుండా రష్యాసేనలను ఢీకొనడం కష్టమేనని గతంలోనే జెలెన్‌స్కీ చెప్పిన సంగతి తెలిసిందే. అమెరికా లేకుండా ఉక్రెయిన్ ఈసమస్యను ఎప్పటికీ పరిష్కరించుకోలేదని ట్రంప్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌చేస్తున్న వ్యాఖ్యలు రష్యాకు మద్దతిచ్చేవిగా ఉన్నాయని, తనకు ఎన్నికల్లో రేటింగ్ నాలుగుశాతంగా ఉందని చేసిన వ్యాఖ్యలు రష్యా ఇచ్చిన తప్పుడు సమాచార మేనన్నారు. మొదట వివాదం తామే ప్రారంభించామని చెప్పడంకూడా విడ్డూరంగా ఉందని రష్యా ఉక్రెయిన్ యుద్ధంలోకి జెలన్‌స్కీ అమెరికాను లాగుతున్నారని ట్రంప్‌చేసిన వ్యాఖ్యలను కూడా ఆయన ఖండించారు. యూరోప్‌కంటే అమెరికా 200 బిలియన్ డాలర్లు వ్యయంచేసిందని, యూరోప్ సొమ్ములకు గ్యారంటీ ఉందని, అమెరికా ఎప్పటికీ వెనక్కి తీసుకోలేదని అన్నారు. ఈ యుద్ధం అమెరికాకంటే యూరోప్‌కే ఎక్కువ ప్రయోజనకరమని వేర్పాటుకు మద్యలో ఒక పెద్ద సముద్రం ఉందన్నారు.

# కుంభమేళాలో స్నానంచేస్తున్న మహిళల విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు

## కేసు నమోదు చేసిన యుపి పోలీసులు



**ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 20:** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తూనే ఉన్నారు. ఇప్పటివరకు 55కోట్ల మందికి పైగా భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ క్రమంలో కుంభమేళాలో స్నానం చేస్తున్న మహిళా భక్తుల వీడియోలు విక్రయిస్తున్న రెండు సామాజిక ఖాతాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు యుపి పోలీసు అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహిళల గోప్యత, గౌరవానికి భంగం కలిగించే ఇలాంటి వీడియోలను కొన్ని ప్లాట్‌ఫామ్‌లలో అప్‌లోడ్ చేస్తున్నాయి. సోషల్ మీడియా మానిటరింగ్ టీమ్ దీన్ని గుర్తించింది. దీనిపై కొత్వాల్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ వీడియోలు అప్‌లోడ్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను గుర్తించేందుకు మెటా నుంచి వివరాలు కోరినట్లు పోలీసులు వెల్లడించారు. మరోవైపు టెలిగ్రామ్ ఛానళ్లలో ఈ వీడియోలు విక్రయిస్తున్నట్లు మరో కేసు నమోదయింది. వీటిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మహాకుంభమేళాకు సంబంధించి అభ్యంతకరమైన, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే సామాజిక మాధ్యమాలపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. జనవరి 13న మొదలైన మహా కుంభమేళా కార్యక్రమం ఫిబ్రవరి 26 వరకు కొనసాగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26 నాటికి త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలుచేసే భక్తులసంఖ్య 60 కోట్లుదాటే అవకాశంఉందని అంచనా వేస్తు న్నారు. తొలుత దీనికి 45కోట్లమంది మాత్రమేవస్తారని అంచనావేయగా ఊహించనిరీతిలో భక్తులు పోటెత్తారు.

# శ్రీలంకలో రైలు ఢీకొని ఆరు ఏనుగులు మృతి

**కొలంబో, ఫిబ్రవరి 20:** శ్రీలంకలో రైలు ఢీకొని ఆరు ఏనుగులు మృతి చెందాయి. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున జరిగింది. రైలులోని ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగలేదు. అయితే ఏనుగుల గుంపును ఢీకొన్న రైలు పట్టాలు తప్పింది. కొలంబోకు తూర్పున ఉన్న హబరానాలోని వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్టులో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. గాయపడిన రెండు ఏనుగులకు చికిత్స అందిస్తున్నారు. శ్రీలంకలో గత యేడాది ఏనుగుల వల్ల 170 మంది మృతి చెందారు. అయితే వేర్వేరు ఘటనల్లో 500 ఏనుగులు కూడా ప్రాణాలు కోల్పోయాయి. లంకలో సగటున ప్రతి యేడాది సుమారు 20 ఏనుగులు రైలు ఢీకొనడం వల్ల మృతి చెందుతున్నట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. అడవుల నరికివేత వల్ల జంతువులు మానవ ప్రదేశాల్లోకి వస్తున్నాయి. అటవీ ప్రాంతాల్లో రాత్రి పూట రైళ్లను నెమ్మది నడపాలని, హారన్లు ఇవ్వాలని డ్రైవర్లకు ఆదేశాలు ఉన్నట్లు అధికారులు చెప్పారు. శ్రీలంలో సుమారు ఏడువేల ఏనుగులు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. బౌద్ధ మతస్తులు ఆ జంతువుల్ని పవిత్రంగా భావిస్తారు. ఏనుగుల్ని చంపితే అక్కడ జైలు శిక్ష లేదా జరిమానా విధిస్తారు.

## ముఖ్య ఆర్థిక సలహాదారు అనంత నాగేశ్వరన్

# పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ పదవీకాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరో రెండేళ్లు పొడిగించింది. ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేబినెట్ నియామకాల కమిటీ ఆమోదం తెలిపింది. దాంతో నాగేశ్వరన్ మార్చి 31, 2027 వరకు పదవిలో కొనసాగుతారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన 2022, జనవరి 28న సిఇఎగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన వివిధ ఆర్థిక విధానాలపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడంతో పాటు కేంద్ర బడ్జెట్‌కు ముందు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ఆర్థిక సర్వేను రూపొందించడం ఆయన కార్యాలయం బాధ్యత. మాజీ క్రెడిట్ సూయిస్ గ్రూప్ ఎజి, జూలియస్ బేర్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్, విద్యావేత్త అయిన నాగేశ్వరన్.. కెవి సుబ్రమణియన్ స్థానంలో ప్రధాన ఆర్థిక సలహాదారుగా నియామకయ్యారు.

ఆసియాలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో మందగమన సంకేతాల మధ్య 2024-25 ఆర్థిక సర్వే రాబోయే ఆర్థిక సంవత్సరానికి 6.3-6.8 శాతం వృద్ధి రేటును అంచనా వేసిన కొద్దివారాల తర్వాత.. నాగేశ్వరన్ పదవీకాలాన్ని పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. కేంద్రం అంచనా ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక వ్యవస్థ 6.4 శాతం వృద్ధి చెందుతుందని అంచనా. నాగేశ్వరన్ సిఇఎగా బాధ్యతలు స్వీకరించడానికి ముందు.. 2019 నుంచి 2021 వరకు ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలిలో పార్ట్‌టైమ్ సభ్యుడిగా పని చేశారు. భారత్, సింగపూర్‌లో అనేక బిజినెస్ స్కూళ్లకు పని చేశారు. నాగేశ్వరన్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, అహ్మదాబాద్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (ఎంబిఎ) డిగ్రీని పొందారు. 1994లో మసాచుసెట్స్ విశ్వవిద్యాలయం నుంచి ఫైనాన్స్‌లో డాక్టరేట్ పట్టా అందుకున్నారు. ఆయన ఐఎఫ్ఎంఆర్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్, క్రియా విశ్వవిద్యాలయంలో ఎకనామిక్స్‌లో విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్నారు.

## 30 యేళ్ల క్రితం కేసులో

# మహారాష్ట్ర మంత్రికి రెండేళ్ల జైలు..

**ముంబయి, ఫిబ్రవరి 20:** దాదాపు 30 ఏళ్ల క్రితం మోసానికి పాల్పడిన కేసులో ఎన్సీపి నేత, మహారాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి మాణిక్‌రావ్ కొకతేకు కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించింది. మంత్రితో పాటు అతని సోదరుడికి జైలు శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ నాసిక్ కోర్టు తీర్పు వెలువరించింది. నకిలీ పత్రాలు సృష్టించి, అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ కోటాలో ఫ్లాట్‌లు పొందారని మాజీ మంత్రి దివంగత టిఎస్ డిఘూలే అప్పట్లో చేసిన ఫిర్యాదుతో కోకటే సోదరులపై కేసు నమోదైంది. 1995 నాటి ఈ కేసులో మొత్తం 10 మంది సాక్షులను విచారించిన నాసిక్ జిల్లా సెషన్స్ కోర్టు కోకటే సోదరులిద్దరినీ దోషులుగా తేల్చి శిక్షలు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మరోవైపు, కోర్టు విచారణకు హాజరైన మంత్రి మాణిక్‌రావ్ మాట్లాడుతూ ఈకేసులో తనకుబెయిల్ మంజూరైందని తెలిపారు. ఈతీర్పుపై అప్పీల్‌కు వెళతానని చెప్పారు.

## జడ్జిలను విచారించే అధికారం తమకు ఉందన్న లోక్‌పాల్‌కు

# సుప్రీం నోటీసులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** హైకోర్టు జడ్జిలను విచారించే అధికారం తమకు ఉందంటూ లోక్‌పాల్ జారీచేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఆ ఉత్తర్వులు ఆందోళనకర మంటూ ఈ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

ఇందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం, లోక్‌పాల్ రిజిస్ట్రార్‌లకు నోటీసులు పంపింది. హైకోర్టు సిట్టింగ్ అదనపుజడ్జిపై దాఖలైన రెండు ఫిర్యాదులను లోక్‌పాల్ విచారిస్తోంది. లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు జడ్జిలను విచారించే అధికారం తమకు ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుని విచారణ చేపట్టి స్టే విధించింది.

# తూర్పు ఐరోపా నుంచి అమెరికా దళాలు వెనక్కి!



**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రష్యాకు అనుకూలంగా మరో కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ మేరకు జర్మనీ పత్రిక బిల్డ్ కథనం ప్రచురించింది. దీని ప్రకారం.. 1990 తర్వాత నాటోలో చేరిన దేశాల్లో ఉన్న అమెరికా సేనలను వెనక్కి పిలిపించాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. దీంతో అల్బానియా, బల్గేరియా, క్రొయేషియా, ఎస్తోనియా, ఫిన్‌లాండ్, హంగేరి, లాత్వియా, లిథువేనియా, మాంటెనెగ్రో, నార్త్ మెసిడోనియా, పోలాండ్, రొమానియా, స్లొవేకియా, స్లొవేనియా, స్వీడన్‌ల నుంచి దళాలు వెనక్కి వచ్చే అవకాశాలున్నాయి. వీటితోపాటు ఇటలీ, కొసావో నుంచి అమెరికా దళాలు వైదొలిగే అవకాశాలున్నాయి.

ముఖ్యంగా బాల్టిక్ దేశాల నుంచి దళాలను వెనక్కి రప్పించడంపై ట్రంప్ సానుకూలంగా స్పందించొచ్చని అధికార వర్గాలు నమ్ముతున్నాయని ఫైనాన్షియల్ పత్రిక పేర్కొంది. దీనిపై లథువేనియా అధ్యక్షుడు స్పందిస్తూ.. అమెరికా-ఐరోపా సైనిక సహకారం భవిష్యత్తుపై చర్చలు జరుగుతున్నట్లు వెల్లడించారు. అమెరికా దళాలను వెనక్కి తీసుకొంటుందనే సంకేతాలు ఇప్పటివరకు లేవన్నారు.

తూర్పుఐరోపాలోని పోలాండ్‌లో అమెరికా దళాలు అత్యధికంగా ఉన్నాయి. వీరి సంఖ్య 10,000కు పైగా ఉండొచ్చు. రష్యా- ఉక్రెయిన్ యుద్ధాన్ని ఎట్టి పరిస్థితుల్లోను ముగించేలా ట్రంప్ హడావుడిగా చర్యలు చేపట్టారు. కాస్తభూమితో పోయేదాన్ని యుద్ధం వరకూ తీసుకొచ్చారని జెల్‌న్‌స్కీనే ట్రంప్ నిందించారు. ఈ క్రమంలో తాజాగా తూర్పు ఐరోపా నుంచి సేనల విరమణ కూడా రష్యాకు సానుకూలంశం అవుతుంది.

**పెంటగాన్ రక్షణ బడ్జెట్‌ను తగ్గించుకోవాలని ఆదేశాలు**

పెంటగాన్‌న డిఫెన్స్ బడ్జెట్‌ను తగ్గించుకోవాలని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సే ఆదేశాలు జారీ చేశారు. యేటా 8 శాతం చొప్పున తగ్గించుకొంటూ రావాలని పేర్కొన్నారు. ఈ కోతలను ఫిబ్రవరి 24 నాటికి సిద్ధం చేయాలని వెల్లడించారు. బడ్జెట్ తగ్గింపుల నుంచి 17 విభాగాలకు మాత్రమే మినహాయింపు ఇచ్చారు. వీటిల్లో అణ్వాయుధాలు, అమెరికా దక్షణ సరిహద్దుల్లో కార్యకలాపాలు, మిసైల్ డిఫెన్స్ ప్రోగ్రామ్‌లు వంటివి ఉన్నాయి. గతేడాది అమెరికా 850 బిలియన్ డాలర్లను రక్షణ కోసం వెచ్చించింది. 2023 నాటికి దీనిలో 300 బిలియన్ డాలర్లను తగ్గించాలని హెగ్సే లక్ష్యంగా పెట్టుకొన్నారు.

# చైనాతో అమెరికా ఒప్పందం!

## వాణిజ్య యుద్ధ భయాల వేళ ట్రంప్ పచ్చజెండా

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** దూకుడు నిర్ణయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. చైనా విషయంలో మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు సిద్ధం అవుతున్నారు. డ్రాగన్‌తో ట్రేడ్ వార్ డీల్ రూపుదాల్చే అవకాశం ఉందని తాజాగా వ్యాఖ్యలు చేశారు. 2020లోనే చైనాతో ఒక గొప్ప వాణిజ్య ఒప్పందం జరిగిందని మీడియాతో మాట్లాడుతూ గుర్తు చేశారు. రెండు దేశాల మధ్య ట్రేడ్‌వార్ జరుగుతుందన్న ఆందోళనల వేళ అగ్రరాజ్య అధ్యక్షుడి నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన నోటిలో టారిఫ్ పదమే వినిపిస్తోంది. దానికి తగ్గట్టే మిత్రులు, శత్రువులు అనే తేడా లేకుండా అన్ని దేశాలపై పరస్పర సుంకాలు విధిస్తానని తేల్చి చెప్పారు. వాణిజ్య లోటును తగ్గించుకోవడం కోసమే ఆయన దూకుడుగా వ్యవహరిస్తున్నారు.

చైనా నుంచి అమెరికాకు దిగుమతి చేసుకునే వస్తువులపై 10 శాతం సుంకాలు విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దానికి చైనా కూడా కౌంటర్ ఇచ్చింది. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న బొగ్గు, ద్రవీకృత సహజ వాయువుపై (ఎల్ఎన్‌జి) 15 శాతం సుంకం విధిస్తున్నట్లు చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించిన సంగతి తెలిసిందే.

ముడి చమురు, వ్యవసాయ పరికరాలు, పెద్ద ఇంజిన్ల కార్లపై 10 శాతం సుంకాన్ని వసూలు చేయనున్నట్లు తెలిపింది. ఇలా ఒకరిపై ఒకరు పరస్పర సుంకాలు విధించుకుంటున్న తరుణంలో ట్రంప్ నుంచి ఈ స్పందన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# రాష్ట్రంలో అత్యంత శక్తిమంతమైన, సమర్ధవంతమైన పాలన సాగుతోంది

## - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో అత్యంత శక్తివంతమై, సమర్ధవంతమైన ప్రభుత్వపాలనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో సాగిస్తున్నామని రాష్ట్ర



డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.గత ప్రభుత్వం ఆర్దికరంగంలో చేసిన విధ్వంసాన్ని గుర్తించి, పరిస్దితిని చక్కదిశే దిశలో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు.తమంతా ప్రతి విషయంలోను సమన్వయంతోనే కలిసి ముందుకెళ్తున్నాం పవన్ కల్యాణ్ తెలిపారు.ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత ఎన్డీఏ నేతలందరికీ భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా విందును ఏర్పాటు చేశారు. విందుకు హాజరై బయటకు వస్తున్న సమయంలో పవన్‌తో జాతీయ మీడియా కాసేపు చిట్‌చాట్ నిర్వహించింది. ఈ సందర్భంగా ఏపీలో తాజా పరిస్థితులపై మీడియా అడిగిన ప్రశ్నలకు పవన్ సమాధానం ఇచ్చారు.వెన్నునొప్పితో ఏపీలో కొన్ని భేటీలకు హాజరుకాలేకపోయానని పవన్ కల్యాణ్ అన్నారు. ఇప్పటికీ వెన్నునొప్పి తీవ్రంగా బాధిస్తోందని పవన్ కల్యాణ్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి పనిచేస్తోందన్నారు.పవన్ జగన్ అప్పుల కుప్పగా మార్చినందున ఆర్థిక ఇబ్బందులు చవిచూడాల్సి వస్తుందన్నారు.వాటి ప్రభావం ప్రజలపై లేకుండా సీఎం చంద్రబాబు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నామని పవన్ కల్యాణ్ వివరించారు.పర్యావరణ, అటవీశాఖలు నాకు ఇష్టమైన శాఖలని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.నిబద్ధతతో నా మంత్రిత్వశాఖ బాధ్యతలు నిర్వహిస్తున్నా అన్నారు.ఏపీ పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్దిని తాము అధికారంలోకి అడుగుపెట్టిన తరువాత గాడిలో పెట్టామన్నారు.జల్‌జీవన్ మిషన్ అమలులో కీలకంగా వ్యవహరిస్తున్నామన్నారు.ఇందుకు అవసరమైన నిధులను కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ తెప్పించుకుంటున్నామన్నారు.గ్రామీణ రహదారుల రూపురేఖలు మారుతున్నాయన్నారు.అన్ని మౌలిక వసతుల కల్పనకు అవకాశం కల్పిస్తున్నామన్నారు.సనాతన ధర్మం పట్ల తనకు అపారమైన నమ్మకం,గౌరవం ఉన్నాయన్నారు.తాను వాటిని ఆచరిస్తున్నా అన్నారు.ప్రధాని తన పట్ల అభిమానంతో " హిమాలయాలకు వెళ్తున్నావా ! అని చమత్కరించారన్నారు.తాను ఆయన చెప్పినట్లే బాధ్యతగా వ్యవహరిస్తున్నానన్నారు.ఈ దేశంలో అత్యుత్తమ సంస్కరణలతో,చప్రజల పట్ల బాధ్యత కన్పరుస్తూ ప్రధాని మోడీ పరిపాలన అందిస్తున్నారన్నారు.ఆయన పట్ల ప్రజాభిమానానికి నిదర్శనం ఢిల్లీలో 27ఏళ్ళ తరువాత బిజెపి అధికారంలోకి రావడమన్నారు.ఇది సామాన్య విషయం కాదన్నారు.



స్వర్ణశోభితంగా కనువిందు చేస్తున్న శ్రీకాళహస్తీశ్వరాలయ దృశ్యం (ఇన్‌సెట్‌లో) కన్నప్ప

# భోళాశంకరుని సన్నిధిలో మహాశివరాత్రి సంబరాలు

## నేడు కన్నప్ప ధ్వజారోహణతో శివరాత్రికి శ్రీకారం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శ్రీకాలహస్తీశ్వరాలయంలో శుక్రవారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు చక్కటి ఏర్పాట్లు చేశారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గెలిచిన శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డికి ఇవి మొదటి శివరాత్రి బ్రహ్మోత్సవాలు కాబట్టి ఆయనే అన్ని తానే అయి పర్యవేక్షించుకుంటూ ముందుకు సాగారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముగ్గురు మంత్రులను రప్పించి సమీక్షలు జరిపారు. ఖర్చులతో సంబంధం లేకుండా నిర్వహించుటకు నిర్ణయించారు.ఇక్కడి ఉత్సవాల్లో అగ్రతాంబూలం భోళాశంకరుడు తనకు కన్నులు అర్పించిన తిన్నడికి ఇచ్చారు.ఇది ఈ దివ్యక్షేత్రంలో ప్రసిద్ధి. ఆలయానికి తూర్పున కొండపై భక్తకన్నప్ప ఆలయ నిర్మాణం గమనిస్తే మూగజీవాలకే కాకుండా తన భక్తులకు కూడా ఎంతటి ప్రాధాన్యత ఇచ్చారో మనకు అర్థమౌతుంది.శుక్రవారం సాయంత్రం భక్త కన్నప్ప ధ్వజారోహణతో ఉత్సవాలు ప్రారంభమౌతాయి.ఇందుకు అధికారులు ముస్తాబులు చేశారు. కన్నప్ప కొండను అందంగా తీర్చి దిద్దారు. నెల రోజుల నుంచి అధికారులు, సిబ్బంది రేయింబవళ్ళు తేడా లేకుండా కృషి చేసి ఏర్పాట్లు పూర్తి చేశారు.శివరాత్రికి అవసరమైన ఏర్పాట్లు అన్ని చేపట్టారు. దేశ నలుమూలలోని ప్రజా ప్రతినిధులు మంత్రులకు శాసనసభ్యుడే ఆహ్వానాలు అందించారు. స్వర్ణశోభిత ఆలయంలో బ్రహ్మోత్సవ సంబరం: దక్షిణకైలాసంగా బాలసిల్లుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం స్వర్ణశోభితంతో విరాజిల్లుతోంది.వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కుటుంబం సహకారంతో ఆలయం బంగారుమయమైంది. సాధారణంగా పరమేశ్వరుడు స్మశానాధీశుడుగా విష్ణుమూర్తిని లక్ష్మీనిలయుడుగా వర్ణిస్తుంటారు. శివుని ఆలయాలు సాధారణ అలంకారాలతో కనిపిస్తుంటే, వైష్ణవాలయాలు స్వర్ణకాంతులతో కనువిందు చేస్తూంటాయి. తెలుగుదేశం గతంలో నియమించిన పాలకమండలి ప్రత్యేక శ్రద్ధ చూపడంతో దాతల సహకారంతో కైలాసనాధున్ని నిలయాన్ని స్వర్ణమయంగా మార్చారు. 2017లో మహాకుంభాభిషేకాన్ని పురస్కరించుకుని వాయులింగేశునిపై అచంచల భక్తిభావంతో పలువురు దాతలు ముందుకు వచ్చి భూరి విరాళాలుగా ఆలయంలో స్వర్ణతాపడం పనులను చేపట్టిరికార్డు స్థాయిలో పూర్తిచేశారు. ఆలయ శిఖరాలు సుమారు 99 కలశశిఖరాలు ఆలయపరిధిలో ఉండగా నేడు అన్నింటినీ బంగారు తాపడం చేయించి ప్రతిష్టింపచేశారు. దీంతో సుదూర ప్రాంతాల నుంచే శ్రీకాళహస్తి ఆలయం స్వర్ణకాంతులతో ప్రకాశవంతమవుతూ భక్తులకు కనువిందు చేస్తోంది. అంతేకాక శ్రీకాళహస్తికే తలమానికంగా ఉండిన శ్రీకృష్ణదేవరాయలచే నిర్మించబడిన గాలిగోపురం 2010లో కుప్పకూలడంతో ప్రధానలోటుగా మారింది. అయితే నవయుగ నిర్మాణ సంస్థ ప్రతిష్టాత్మక ంగా తీసుకుని రాజగోపురాన్ని పునఃనిర్మించి కుంభాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈ ఏడాది గోపురానికి సరికొత్త అందాలను దిద్దారు. దాంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకాళహస్తికి తలమానికమైన గాలిగోపురం కూడా బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక కళ సంతరించుకుంది.గోపురం చుట్టూ హరితాన్ని ఆపాదించారు . ఇక ఆలయం లోపల స్వామివారి ధ్వజస్తంభానికి బంగారు తాపడం పనులు భక్తులు ఆనందపరవశులయ్యేలా చేస్తోంది. స్వామి వారి గర్భాలయమే అత్యంత విశేషమహిమాన్వితమైనది స్వామివారి ఉచ్ఛ్వాసనిశ్వాసలకు నిలయమైన వాయుదీపం చూసి భక్తులు భక్తితన్మయత్వంలో మురిసిపోతుంటారు. అలాంటి మహాభాగ్యంతోపాటు శివరాత్రికి స్వామివారి పానమట్టం స్వర్ణతాపడం భక్తజనాన్ని మనోఆనందాన్ని రెట్టింపుచేయనున్నది.

**.జ్ఞానాంబిక-స్వర్ణాంభికః** శ్రీకాళహస్తి ఆలయంలో కొలువుదీరిన దేవేరి జ్ఞానప్రసూనాంబికాదేవి స్వర్ణతేజోమయంతో వెలిగిపోతోంది. దేవేరి జ్ఞానాన్ని అనుగ్రహించే మాతగా సకల కోరికలను తీర్చే కల్పవల్లిగా భాసిల్లుతోంది. అలాంటి అమ్మవారి నిలయం మహాశివరాత్రికి స్వర్ణశోభితంతో భక్తజనాలకు కనువిందు చేస్తోంది. పాలకుల విశేషకృషితో అమ్మవారి నిలయాన్ని బంగారు తేజోమయంగా తీర్చిదిద్దారు. అమ్మవారి ముఖమండపాన్ని బంగారు తాపడం చేయించారు.దీంతో దేవేరి నిలయం స్వర్ణశోభితంగా మారింది. అంతేకాక అమ్మవారి మకరతోరణం కూడా దాత ముందుకు వచ్చి స్వర్ణతాపడం చేయించడంతో గర్భాలయంలో దేవేరి అటు నిత్యాలంకరణలో బంగారు చీర,

వజ్రకిరీటం, బంగారు మకరతోరణంతో జ్ఞానాంబిక స్వర్ణాంభికగా భక్తులకు దర్శనమిస్తోంది. ఇలా ఆలయంలో ప్రధానమైన కలశాలు, ధ్వజస్తంభం, అమ్మవారి గర్భాలయం స్వర్ణశోభితంగా మారి శ్మశానాధీశుని నిలయం స్వర్ణతేజో నిలయంగా మారి శివరాత్రికి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందడోలికల్లో తేలియాడేలా చేస్తోంది. రేపటి నుండి ప్రారంభమౌతున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సంబరాల్లో భక్తజనాలను స్వర్ణాలయం విశేషంగా ఆకర్షించనున్నది.

# గన్నవరంలో మైనర్ బాలికలు అదృశ్యం

## - 4 గంటల్లో పట్టుకున్న పోలీసులు

**గన్నవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఒకేసారి 5గురు మైనర్ బాలికలు అదృశ్యం కావటం కృష్ణాజిల్లాలో కలకలం సృష్టించింది. విజయవాడలోని ఓప్రయివేటు కళాశాలలో ఇంటర్ మీడియట్ ప్రధమ సంవత్సరం చదువుతున్న ఐదుగురు మైనర్ బాలికలు గురువారం ఉదయం ఒక్కసారిగా అదృశ్యం కావటంతో పోలీసువర్గాల్లో కలవరం రేకెత్తింది. వెంటనే స్పందించిన గన్నవరం సిఐ శివప్రసాద్ తన సిబ్బందితో రంగంలోకి అదృశ్యమైన విద్యార్ధినిలను నాలుగుగంటల్లో పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే గన్నవరం మండలం ముస్తాబాద గ్రామానికి చెందిన నలుగురు బాలికలు కళాశాలకు బస్సులో వెళుతుంటారు. వీరితో విజయవాడ మాచవరంకు చెందిన మరో బాలిక స్నేహం చేస్తుంది. ఈనేపథ్యంలో ముస్తాబాద గ్రామానికి చెందిన ఒక బాలిక కళాశాలకు సరిగా వెళ్ళటం లేదని తల్లిదండ్రులు మందలించారు. దీంతో ఈఐదుగురు స్నేహితులు ఇంటి నుండి పారిపోవాలని పధకం రూపొందించుకున్నారు. శుక్రవారం వేకువ జామున మూడుగంటల సమయంలో ఓబాలిక అదృశ్యం కావటం తల్లిదండ్రులు గుర్తించి 112కి ఫోన్‌చేసి ఫిర్యాదు చేసారు. వెంటనే స్పందించిన గన్నవరం సిఐ శివప్రసాద్ రంగంలోకి దిగి ముస్తాబాద గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఈబాలిక స్నేహితులను విచారించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో మిగిలిన ముగ్గురు బాలికలు ఇంటిలోలేని విషయం వెలుగులోకి వచ్చింది. ఈదశలో ఓబాలిక హైదరాబాద్‌లో పరీక్షరాసేందుకు వెళుతున్నట్లు చెప్పటంతో సదరు బాలిక తండ్రి తన కుమార్తెను ఉదయం 4గంటలకు విజయవాడలో దింపివచ్చినట్లు పోలీసుల విచారణలో వెల్లడికాగా పోలీసులు శరవేగంగా విజయవాడ చేరుకుని విచారణ వేగవంతం చేసారు. ఓబాలిక వద్ద ఫోన్ ఉండటంతో ఫోన్‌లో బాలిక తల్లితో మాట్లాడించారు. ఈక్రమంలో బాలికలు కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ వెళుతున్నట్లు గుర్తించి ఆమార్గంలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం అందించారు. బాలికలు ప్రయాణిస్తున్న రైలు పిడుగురాళ్ల వద్దకు చేరుకోగానే ఐదుగురు బాలికలను గుర్తించిన పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు.

# జిఒ నెం.426ని సమర్థిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే కొనసాగింపు

**విజయవాడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:** హిందూ దేవాదాయ ,ధర్మాదాయ చట్ట పరిధిలోకి వచ్చే ఆలయాల ప్రాంగణాల్లోని దుకాణాల నిర్వహణకు పిలిచే టెండర్లలో హిందూయేతరులు పాల్గొనకూడదని పేర్కొంటూ 2015 లో ఏపీ ప్రభుత్వం జారీచేసిన జీఓ నెం.426 ని సమర్థిస్తూ హైకోర్టు 2019 సెప్టెంబరు 27న ఇచ్చిన తీర్పుపై స్టే కొనసాగిస్తూ సుప్రీంకోర్టు బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ఎండీ రఫీ, మరికొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించగా 2020 ఫిబ్రవరి 27న జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ కేఎం జోసెఫ్‌ల నేతృత్వంలోని ధర్మాసనం, హైకోర్టు తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. తర్వాత ఈ కేసు విచారణ 12 సార్లు వాయిదా పడింది. జీఓ అమలుపై సుప్రీంకోర్టు స్టే విధించిన, ఆలయాల దుకాణాల నిర్వహణలో హిందూయేతరులు పాల్గొనకుండా ఇదివరకు రెండుసార్లు టెండర్లు జారీ చేయడంతో పిటిషనర్లు కోర్టు దిక్కరణ పిటిషన్లు దాఖలు చేశారు.వాటిని దృష్టిలో ఉంచుకొని అధికారులు కోర్టుకు క్షమాపణలు చెప్పి ఆ టెండర్లను ఉపసంహరించారు. మళ్లీ ఇప్పుడు శ్రీశైలం మరికొన్ని ఆలయాల దుకాణాల నిర్వహణకు హిందూయేతరులను మినహాయిస్తూ టెండర్లు పిలిచిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని పిటిషనర్లు తాజాగా క్లారిఫికేషన్ పిటిషన్లు దాఖలు చేశారు. వాటిపై బుధవారం జస్టిస్ అభయ్ ఎస్.ఓక, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టినప్పుడు ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ దేవాదాయశాఖ అధికారులు తప్పు తెలుసుకొని టెండర్లను ముందే ఉపసంహరించుకున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. ఇదే సమయంలో పిటిషనర్ల తరపు న్యాయవాదులు జోక్యం చేసుకుంటూ రాష్ట్ర అధికారులు పదేపదే ఇలాంటి టెండర్లుజారీ చేస్తున్నారని, మూడోసారి ఇలాంటి పొరపాటు చేసినందున భవిష్యత్తులో ఇలా జరుగకుండా స్పష్టత ఇవ్వాలని ధర్మాసనాన్ని కోరడంతో 2020 ఫిబ్రవరి 27న జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే ఉందని, తదుపరి ఉత్తర్వులు జారీ చేసేవరకు అది కొనసాగుతుందని స్పష్టం చేసింది.

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైఎస్సార్సీ నేతలు

## - కూటమి దురుద్దేశాలు మాకు తెలుసు: ప్రతిపక్షనేత బొత్ససత్యనారాయణ



గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందిస్తున్న వైకాంగ్రెస్ పార్టీ నేతలు

**విజయవాడ ఫిబ్రవరి 20 ప్రభాతవార్త ప్రతినిధి:**మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తోందని శాసన మండలిలో ప్రతిపక్షనేత బొత్సా సత్యనారాయణ ఆరోపించారు.టీడీపీ ప్రభుత్వ అరాచకాలకు పాల్పడుతుంద న్నారు. తాజాగా గుంటూరు పర్యటనలో ఆయనకు భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏపీ ప్రభుత్వ వైఫల్యంపై వైఎస్సార్‌సీపీ నేతలు బొత్స సత్యనారాయణ,మెరుగు నాగార్జున,అంబటిరాంబాబు,కారుమూరి నాగేశ్వరరావు, మొండితోక అరుణ్‌కుమార్, వెల్లంపల్లి శ్రీనివాస్ తదితరులు గురువారం రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ జస్టిస అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదుచేసారు.ఆయనకు ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై వినతి పత్రం అందించారు. అనంతరం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎంగా వైఎస్ జగన్ కు జెడ్ ఫస్ల సెక్యూరిటీ ఉంటుంది. ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడ భద్రత కల్పించాలి. కానీ గుంటూరు పర్యటనలో ఒక్క కానిస్టేబుల్ కూడా కనిపించలేదు. వైఎస్ జగన్ భద్రతపై మాకు ఆందోళన ఉంది. మా ఆందోళనను గవర్నర్‌కు తెలియజేశాం. ఆయకు రక్షణ కల్పించాలని గవర్నర్‌ను కోరాం మా ఫిర్యాదుకు గవర్నర్ సానుకూలంగా స్పందించారు. చట్టం తమ పని తాను చేసుకునేలా చేయాలి. కానీ కూటమి ప్రభుత్వం దురుద్దేశాలు మాకు తెలుసు. జగన్‌ను ఇబ్బందిపెట్టాలనే ఏకపక్షంగా భద్రత తగ్గిస్తున్నారు. మా హయాంలో ఎక్కడైనా భద్రత తగ్గించామా? అని కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి బొత్స నిలదీశారు. ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కుతున్న టీడీపీ నేతలు ఇబ్బందుల్లో ఉన్న రైతులను తమ పార్టీనేత పలకరిస్తే కొత్త భాష్యాలు చెబుతున్నారన్నారు.ఎన్నికల కోడ్ అధికార పార్టీకి వర్తించదా ? అన్నారు.

# మంత్రులపైనా క్రిమినల్ కేసులు

## ఇద్దరు ఢిల్లీ మంత్రులు బిలియనీర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశరాజధాని ఢిల్లీలో కొత్త సీఎంగా బాధ్యతలుచేపట్టిన రేఖాగుప్తా కేబినెట్ మంత్రులపై తీవ్రస్థాయి క్రిమినల్‌కేసులు కూడా ఉన్నాయి. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినవారిపై క్రిమినల్‌కేసులు నమోదయి ఉన్నాయి.మంత్రి ఆశిష్‌సూద్‌పై తీవ్రమైన నేరారోపణలున్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక (ఎడిఆర్) క్రటించింది. ఎన్నికల్లో వారిచ్చిన అఫిడవిట్ల ఆధారంగానే వీటిని ప్రకటించింది. షాలిమార్‌బాగ్‌నుంచి తొలిసారి బిజెపి ఎమ్మెల్యే అయిన రేఖ గుప్తా ఢిల్లీ 9వ సీఎంగా గురువారంబాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. కేబినెట్‌మంత్రుల్లో ఇద్దరు బిలియనీర్లు ఉన్నారు. రాజౌరి గార్డెన్‌నియోజకవర్గంనుంచి బిజెపి ఎమ్మెల్యే మంజీందర్‌సింగ్ సిర్సాకు 248.85 కోట్ల ఆస్తులున్నాయి. కరావాల్ నగర్‌నియోజకవర్గానికి చెందిన మంత్రి కపిల్‌మిశ్రా అతితక్కువగా 1.06 కోట్లఆస్తులుప్రకటించారు. ఏడుగురు మంత్రుల సగటు ఆస్తులు రూ.56.03 కోట్లుగా ఉంది. న్యూఢిల్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం తనకు అత్యధికంగా రూ.74.36 కోట్ల అప్పులున్నట్లు చెప్పారు. ఏడుగురు మంత్రుల్లో ఆరుగురు గ్రాడ్యుయేట్ లేదా అంతకంటే ఎక్కువస్థాయి విద్యార్హతలున్నఆరు అయితేఒక మంత్రి మాత్రం 12వ తరగతి మాత్రమే పూర్తిచేసారు.

# నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడి హోదాలో రిజర్వే షన్లపై మాట్లాడిన కేసులో కోర్టుకు రేవంత్‌రెడ్డి కోర్టుకు హాజర య్యారు. ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్‌రెడ్డిపై బేగంబజార్ పీఎస్‌లో, నల్గొండ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో, మెదక్ జిల్లా కౌడిపల్లి పీఎస్ పరిధిలో మొత్తం 3 కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల విచారణ నిమిత్తం ఆయన కోర్టుకు హాజరయ్యారు. రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ ప్రభు త్వం ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదు చేసిందని టీపీసీసీ లీగల్‌సెల్ వైస్‌చైర్మన్ తిరుపతి వర్మ అన్నారు. తదుపరి విచారణను ప్రజాప్రతినిధుల కోర్టు వచ్చే నెల 23కి వాయిదా వేసింది.

# ఏఐజి ఆస్పత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్న మాజీ సిఎం కెసిఆర్

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గురువారం గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఉదయం కెసిఆర్ తన సతీమణి శోభతో కలిసి ఏఐజీ ఆసుపత్రికి వచ్చి పలు వైద్యపరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కెసిఆర్ తిరిగి తన ఇంటికి వెళ్లిపోయారు. ఆసుపత్రికి వచ్చిన కెసిఆర్ ఆరోగ్యంపై పూర్తివివరాలు సేకరించిన ఆసుపత్రి డాక్టర్లు అవసరమైన పరీక్షలు నిర్వహించారు. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ అధినేత తన ఎర్రవెల్లి ఫాంహౌజ్‌లో కాలుజారి పడిపోవడంతో తుంటిఎముక విరిగి గాయ పడిన విషయం తెలిసిందే. ఈ మేరకు తుంటి ఎముక శస్త్రచికిత్స చేయిం చుకున్న కెసిఆర్ కొన్ని నెలలుగా తన ఫాంహౌజ్‌లోనే విశ్రాంతి తీసుకుం టున్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాక్రమాలపై ఫాంహౌజ్ నుంచే పర్య వేక్షించడంతోపాటు ఫాంహౌజ్ కేంద్రంగా పార్టీ నేతలతో సమావే శమవుతున్నారు. కాగా కొన్నినెలల అనంతరం ఫాంహౌజ్ నుంచి బయటకు వచ్చిన కెసిఆర్ బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ 25 వసంతాల వేడుకలో పాల్గొని కార్యకర్తలతో సమావేశమయ్యారు. కాగా గురువారం కెసిఆర్ ఏఐజీ ఆసుపత్రికి వచ్చినట్లు తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన చెందగా, సాధారణ వైద్య పరీక్షల కోసమే కెసిఆర్ ఏఐజీ ఆసుపత్రికి వెళ్లినట్లు బిఆర్ఎస్ వర్గాలు ప్రకటించాయి. కాగా తన మనవడు, మాజీమంత్రి కెటిఆర్ కుమారుడు హిమాన్షును చూసేందుకు కెసిఆర్ త్వరలో విదేశాలకు వెళ్లనున్నారని, అందులో భాగంగానే తన ఆరోగ్య పరిస్థితి దృష్ట్యా ముందు జాగ్రత్త కోసం ఏఐజీ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకున్నారని సమాచారం అందుతుంది. ఇందులో భాగంగానే కెసిఆర్ తన పాస్‌పోర్టు రిన్యూవల్ కోసం బుధవారం సికిందరాబాద్ పాస్‌పోర్టు కార్యాలయాన్ని సందర్శించారని అంటున్నారు. గురువారం వైద్య పరీక్షల అనంతరం కెసిఆర్ తన కుటుంబసభ్యులతో కలిసి నందిహిల్స్‌లోని తన నివాసానికి వెళ్లారు.

# కలుషితాహారంతో 28 మంది విద్యార్థులకు అస్వస్థత

## మూడు రోజులుగా వర్సిటీలోనే చికిత్స
## యాజమాన్యంపై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి సెజ్‌లోనీ ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సి టీలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సంఘటన చోటుచేసుకున్నది. పోలేపల్లి సెజ్‌లోనీ ఎస్‌వీకేఎం ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో కలుషిత, నాణ్యతలేని ఆహారం తీసుకోవడం వల్ల సుమారు 28మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు, విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యి మూడు రోజులు కావడంతో సమాచారం బయటకు రాకుండా చర్యలు తీసుకున్నారు. యూనివర్సిటీలోనే బెడ్లపై, మంచాలు వేసి సెలైన్లు పెట్టి చికిత్స అందిస్తూ వచ్చారు. విషయం బయటకు వస్తే తమ యూనివర్సిటీకి చెడ్డపేరు వస్తుందని గుట్టుగా చికిత్స అందించారు. ఎన్‌ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి హుటా హుటీగా యూనివర్సిటీని సందర్శించారు. యూనివర్సిటీ యాజమాన్యానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ ఫైర్ అయ్యారు. ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని యూనివర్సిటీ యాజమాన్యానికి సూచించారు. యాజమాన్యం నిర్లక్ష్యానికి తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు. విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ ఘటనపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్పందించారు. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. యూనివర్సిటీలోనే ఆహారం కల్తీ జరగడం విద్యార్థులు అస్వస్థకు గురికావడం బాధాకరమన్నారు. యాజమాన్యం మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.

# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

## 300 కిలోల సరకు, కంటైనర్ వ్యాను స్వాధీనం

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** డ్రగ్స్‌విక్రేతను పట్టు కున్న ఎస్‌ఓటీ, అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు నిందితుడి నుంచి 300 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మహారాష్ట్ర పూణెకి చెందిన అహ్మద్ గులాబ్ షేక్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. విలాసాలకు అలవాటు పడిన నిందితుడు సులు వుగా డబ్బు సంపాదించేందుకు గంజాయి రవాణా మార్గాన్ని ఎంచుకున్నాడు. ఈ క్రమంలో అరకు నుంచి మహారాష్ట్రకు డిసిఎం కంటైనర్ వ్యానులో స్క్రాప్ మధ్యలో గంజాయిని తరలిస్తుండగా... విశ్వ సనీయ సమాచారం మేరకు మహేశ్వరం ఎస్‌ఓటీ పోలీసులు అబ్దుల్లా పూర్‌మెట్ పోలీసుల సహకారంతో రామోజీ ఫిల్మ్‌సిటీ వద్ద డీసీఎం కంటైనర్ వాహనాన్ని(ఎంహెచ్ 16 సీడీ 2076)పట్టుకుని తనిఖీ చేసి గంజాయిను గుర్తించారు.

# అమృత తుల్యమైన మన తెలుగును కాపాడుకుందాం

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** మనం తల్లి గర్భంలో ఉన్నప్పటి నుంచే మనకు అలవడే భాష మాతృభాష, ఇదే మన అస్తిత్వం, ఇదే మన సంస్కృతి, సంప్రదాయాలకు మూలం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. భాష, సంస్కృతులకు అవినాభావ సంబంధముందని, భాష మన సంస్కృతికి జీవనాడి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఉన్నతమైన సంస్కృతి, ఉన్నతమైన సమాజానికి బాటలు వేస్తుందన్నారు. భారతదేశపు భాషా వైవిధ్యతే, మన గొప్ప నాగరికతకు పునాది. మన ఆటలు, మాటలు, పాటలు, సంగీతం, కళలు, పండుగలు, పబ్బాలు, వ్యాపార సంబంధాలు భాష లేకుండా పెంపొందలేవు అన్నారు. వీటన్నింటినీ కాపాడుకుని భవిష్యత్ తరాలకు అనుగుణంగా పరిస్థితులు కల్పించాలంటే మన మాతృభాషను మనం కాపాడుకోవాలని అన్నారు. మన దైనందిన జీవితంలో మాతృభాష వినియోగం పెరగాలన్నారు. మన మాతృభాష అయిన తెలుగు ప్రాశస్త్యం గురించి ఎంత చెప్పినా తక్కువే. మన భాష చాలా గొప్పది. ఇందులో ఎలాంటి సందేహం లేదన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని కృష్ణ దేవరాయలు అన్నా, ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్‌గా ప్రశంసలందుకున్నా విశ్వనాథ సత్యనారాయణ అమర భాష అని కీర్తించినా సినారె, శ్రీశ్రీ వంటి ప్రముఖులెందరో తమ జీవిత సర్వస్వం తెలుగే అని ఎలుగెత్తి చాటినా తమిళ కవి సుబ్రమణ్య భారతి, తెలుగు వంటి సుందరమైన భాష మరొకటి లేదని పొగడినా, నికొలో కోంటీ, అబ్దుల్ అల్ హసన్ బహమనీ వంటి విదేశీయులు, తెలుగును స్వర్గపు భాషగా పేర్కొన్నా ఇదంతా తెలుగు భాష గొప్పదనమే అన్నారు. ఎన్నో యాసలు, మరెన్నో మాండలికాలు. ఒక్కో దాంట్లో, ఒక్కో అందమైన భావన అన్నారు. ఇవేవీ ఇతర భాషల్లో అంతగా కనిపించవు అన్నారు. అవధానం వంటి అద్భుతమైన ప్రక్రియ ఒక్క తెలుగు భాషకే సాధ్యం అన్నారు. ఇదీ మన తెలుగుభాష గొప్పదనం. అందుకే మన అమృతపు భాషను కాపాడుకోవడానికి మనమంతా పునరంకితం అవుదామని కేంద్ర మంత్రి అన్నారు.

# ఎన్నికల్లో ఓడిపోతే నా పరిస్థితి ఘోరంగా మారేది!

## అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అధ్యక్ష న్నికల్లో ఓటమి పాలయి ఉంటే తన జీవితం మరింత దారుణంగా ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అన్నారు. గత ప్రభుత్వం తనతో అత్యంత దారుణంగా వ్యవహరించిందని ఆరోపించారు. మియామిలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ అధ్యక్ష ఎన్నికల్లో ఓడిపోయి ఉంటే తన జీవితం చాలాఘోరంగా మారిపోయేదని అన్నారు. న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ జీవితంగడిసపే పరిస్థితి వచ్చుండేదన్నారు. అధ్యక్షుడుగా ఎన్నికైనందుకు సంతోషంగా ఉందన్నారు. ఎన్నికల్లో ఓటమి పాలయితే తర్వాత పోటీచేసేందుకు చాలా ధైర్యం అవసరం అయ్యేదన్నారు. గత ప్రభుత్వం తనపై అత్యంత దారుణంగా ప్రవర్తించిందంటూ ఆరోపించారు. 2024లో అధ్యక్ష ఎన్నికల్లో డెమొక్రాట్ అభ్యర్థి కమలా హ్యారిస్‌పై ట్రంప్ ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు ముందు ట్రంప్ పోర్న్‌స్టార్‌కు హష్‌మనీ కేసుతో సహా పలు క్రిమినల్, సివిల్‌కేసులు ఎదుర్కొన్నారు. అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతరం ఆయనపై ఉన్న రెండు ఫెడరల్‌కేసులనుంచి ఊరట లభించింది. హష్‌మనీకేసులో న్యూయార్క్ న్యాయమూర్తి షరతులులేని డిశ్చార్జిని వర్తింపచేసారు.

# క్యూ ఆర్ కోడ్ ద్వారా మెరుగైన పౌర సేవలు : కలెక్టర్ పి ప్రశాంతి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

ప్రజలకు అందుబాటులో ఉన్న పౌర సేవలు విషయంలో క్యూ ఆర్ కోడ్ ద్వారా అందుతున్న సమాచారాన్ని విశ్లేషణ చెయ్యడం జరుగుతుందని కలెక్టర్ ప్రశాంతి పేర్కొన్నారు. ఏపీ సచివాలయం సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఏపీపీఎస్సీ, గ్రూప్-2 పరీక్షలు, ఇంటర్మీడియట్ పరీక్షలు, పి4 మోడల్ సర్వే, ఎంఎస్ఎంఈ సర్వే, జిల్లా వారీగా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లు, సంబంధిత ఉన్నతాధికారులతో కలసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహిస్తున్న సమీక్షించారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీ సీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, ఎస్ ఎస్పీ డి. నరసింహా కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, తూర్పు గోదావరి జిల్లాలో ఇంటర్ పరీక్షలు కోసం 51 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసామన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం 20591 మంది, రెండవ సంవత్సరం 19062 , ఒకేషనల్ మొదటి సంవత్సరం 2226 మంది, రెండవ సంవత్సరం 1875 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు.హా ఇంటర్ పరీక్షలు నిర్వహణ కోసం ఆర్ ఐ వో కార్యాలయం లోహా పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు కంట్రోల్ రూమ్ నంబర్ 0883-2473430 అందుబాటులో ఉంటుందని తెలిపారు. రాజమహేంద్రవరంలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని తెలిపారు. రెవిన్యూ, పోలీస్, విద్యా శాఖ తరపున తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐదు సెన్సిటివ్ పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేకంగా దృష్టి సారించామని, గతంలో ఎదురైన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

# దేశ సేవలో భాగస్వామ్యం పొందాలి : స్కౌట్స్, గైడ్స్ సలహాదారుడు గోపాలకృష్ణ



**అంబాజీపేట, ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

దేశభక్తిని,క్రమశిక్షణను పెంపొందించుకుని సమాజంలో దేశ సేవకులుగా పేరు తెచ్చుకోవాలని స్కౌట్స్, గైడ్స్ సలహాదారులు జె.ఎన్.ఎస్.గోపాలష్ణ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సూచించారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో హెచ్ఎం కడలి సాయిరాం అధ్యక్షతన సీనియర్ స్కౌట్స్, గైడ్స్ సలహాదారులు జె.ఎన్.ఎస్.గోపాలకృష్ణ నేతృత్వంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఉన్నత పాఠశాల నుండి ఎంపికైన 16 మంది బాలికలు,16 మంది బాలురులు, శిక్షణ పొందిన స్కౌట్స్ టీచర్లు ఎల్. వెంకటేశ్వరరావు,టి. రమా కుమారిలచే స్కౌట్స్ అండ్ గైడ్స్ నియమ నిబంధన లచే ప్రమాణం చేయించారు.

అలాగే విద్యార్థులు చేయి విధులపై వివరించారు. అనంతరం స్కౌట్స్ విద్యార్థులు యూనిఫామ్ ధరించి మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కె. వెంకటేశ్వరరావు, ఎం.ప్రకాష్, ఎస్ఎంసీ చైర్మన్ పితాని త్రిమూర్తులు,వైస్ చైర్మన్ బండారు అమ్మాజీ, స్టాఫ్ సెక్రటరీ వెన్నపు సత్యనారాయణ, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, బెహరా మూర్తి పాల్గొన్నారు.

# జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ రిఫరీ కాశీ విశ్వనాథం మృతి తీరనిలోటు

## - అంబాజీపేటలో పూర్వ విద్యార్థులు,క్రీడాకారులు సంతాపం


**అంబాజీపేట, ఫిబ్రవరి 22,( ప్రభాతవార్త )**

జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ రిఫరీ, రిటైర్డ్ హెచ్ఎం రంకిరెడ్డి కాశీ విశ్వనాథం మృతి క్రీడా లోకానికి తీరని లోటని అంబాజీపేట వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి కొర్లపాటి వీర వెంకట సత్యనారాయణ (బాబులు) అన్నారు. కాశీ విశ్వనాథం మృతికి సంతాపంగా అంబాజీ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వపు విద్యార్థులు, క్రీడాకారులు గురువారం సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాబులు మాట్లాడుతూ అంబాజీ పేట ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేసిన కాశీ విశ్వనాథం ఎంతోమంది క్రీడాకారులను జాతీయ స్థాయికి ఎదిగేలా చేశారన్నారు.పాఠశాల విద్యా



కమిటీ చైర్మన్ పితాని త్రిమూర్తులు మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయునిగా కాశీ విశ్వనాథం సేవలు మరువ లేనియన్నారు.కాశీ విశ్వనాథం మృతికి సంతాపంగా విద్యార్థులు, క్రీడాకారులు రెండు నిముషాలు మౌనం వహించారు. పాఠశాల పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, వెటరన్ క్రీడాకారులు గోదాసి శ్రీను, కొర్లపాటి వెంకటేశ్వరరావు, కోటిపల్లి శ్రీను, బొంతు రమేష్, మేడిద సతీష్, కె.దావీదు, పిల్లా విజయ్ తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు : ఎస్.ఐ శ్రీ హరిబాబు



**శంఖవరం , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

జాతీయ రహదారిపై గల జంక్షన్లో ప్రమాదాలు నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పా రావు సూచనల తో పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే పై కత్తిపూడి మండపం సెంటర్లో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రమాదాలు శాతాన్ని తగ్గించాలని లక్ష్యంతో జాతీయ రహదారిపై రాంగ్ పార్కింగ్ వాహనాలు, బ్రిడ్జిపై నిలపకుండా ఉండేందుకు, రేడియం స్టిక్కర్ తో కూడిన టైర్లు ఏర్పాటు చేయడం జరిగిందని. అదే విధంగా మండపం సెంటర్ నేషనల్ హైవే పై రేడియం స్టిక్కర్ తో కూడిన టైర్లు మరియు స్టాపర్ బోర్డులు రోడ్డుపై ఉంచి వాహనాలు యొక్క వేగాన్ని నియంత్రించే విధంగా చర్యలు చేపట్టామన్నారు. వాహనాలు నడిపే డ్రైవర్లు బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని తమపై ఆధారపడి కుటుంబం ఉందని గుర్తుంచు కోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే అధిక శాతం ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని పేర్కొన్నారు.

# కిమ్స్ చైర్మన్ చైతన్య రాజుకు ఎమ్మెల్యే పరామర్శ

**కోనసీమ బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

కిమ్స్ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ చైతన్య రాజు మాతృమూర్తి కలిదిండి లక్ష్మీ కాంతం మృతి పట్ల అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల అనందరావు సంతాపం వ్యక్తం చేశారు.

అమలాపురం కిమ్స్ కళాశాల కు వెళ్లి ఆమె మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు రంకిరెడ్డి కాశి కుటుంబీకులను ఎమ్మెల్యే



పరామర్శించారు. కాశి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ఏడిబి రోడ్డు విస్తరణలో పోలీసుల అండతో కుప్పకూల్చిన భవనాలు

## - అన్యాయం జరిగిందంటూ రామేశంపేట గ్రామస్తులు ఆవేదన

**గండేపల్లి , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

ఏళ్ళ తరబడి గుంతలు పడి వాహన చోదకులకు ఇబ్బందులు కలిగించి ఎన్నో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలను బలిగొన్న ఏడిబి రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం కలుగుతుంది.గత ప్రభుత్వంలో మంజూరైన రోడ్డుకు నిధులు సక్రమంగా విడుదల చేయకపోవడంతో రోడ్డు పనులు నిలిచిపోయాయి.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రోడ్డు పనులు ప్రారంభించగా ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు నిధులు సకాలంలో మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు.దీంతో రోడ్డు విస్తరణ పనులు పూర్తి వేగవంతం చేసి రంగంపేట, పెద్దాపురం వైపు సుమారు 70 శాతం పూర్తి చేశారు. గండేపల్లి మండలం రామేశంపేట ఏడిబి రోడ్ జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణలో కోల్పోయిన భవనాలను ఖాళీ చేయకపోవడంతో రెవెన్యూ,పోలీసు అధికారుల అండతో ఆర్.అండ్.బి అధికారులు తొలగింపు చర్యలు చేపట్టారు.పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి, గండేపల్లి తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని విఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది పాల్గొనగా పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు,జగ్గంపేట సీఐ వైర్ కే శ్రీనివాస్ నేతృత్వంలో గండేపల్లి ఎస్సై శివ నాగబాబు,పెద్దాపురం ఎస్సై,జగ్గంపేట ఎస్సై లు ఆధ్వర్యంలో 70 మంది పోలీస్ సిబ్బందితో మోహరించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రోడ్డు విస్తరణలో కోల్పోయిన గృహాలను తొలగింపు ప్రారంభించారు.ఈ నేపథ్యంలో గృహాలు కోల్పోయిన వ్యక్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ తమకు అన్యాయం జరుగుతుందంటూ అధికారులు ఇష్టారాజ్యముగా వ్యవహరిస్తూ ఉన్నది ఉన్నట్టుగా కుప్ప కూల్చుచున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 64 గజాల స్థలం పోయినవారికి 8 లక్షలు నష్టపరిహారం,130 గజాలు స్థలం పోయిన వారికి అదే 8 లక్షల రూపాయలు నష్టపరిహారం



ఇవ్వడం పై బాధితులు తీవ్ర ఆవేదన చేశారు.ఈ విషయమై స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ ను వివరణ కోరగా చాలా కాలం క్రితమే రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోయిన ఖాతాలో సొమ్ము జమ చేయడం జరిగిందని, ఖాళీ చేయాలని కోరుతూ వారికి నోటీసులు పంపడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ వారు ఖాళీ చేయలేదన్నారు. వారికి ఇటీవల కాలంలో అనేక మార్లు తెలియ పరిచామని ఎవరు పట్టించుకోకుండా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని దీంతో బుధవారం మైక్ తో బాధితులకు ఖాళీ చేయాలని కోరుతూ తెలియపరచడం జరిగిందని అన్నారు. అయినప్పటికీ వారు ఖాళీ చేయడానికి ముందుకు రాకపోవడంతో పోలీస్ ప్రొడక్షన్ తో కాళీ చేయించడం జరిగిందన్నారు. పెద్దాపురం జగ్గంపేట ఆర్ అండ్ బి ఏఈ లు ఉన్నారు.

# శ్రీ బాల బాలాజీస్వామి వారి నిత్య అన్నదానానికి రూ.30 వేల విరాళం



**మామిడికుదురు,ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త )**

మామిడికుదురు మండలం అప్పనపల్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ బాల బాలాజీ స్వామి (బాలతిరుపతి)వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు హైదరాబాద్ వాస్తవ్యులు జాన ప్రభాకర్ రావు, నాగరత్నం దంపతులు వారి కుటుంబ సభ్యులు గురువారం రూ.30 వేలు విరాళంగా సమర్పించారు.వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందజేసి శ్రీ స్వామి వారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు.

# నిరుపేదలను ఆదుకోవడం కోసమే ఎం ఎం ఆర్ ట్రస్ట్ : మురళి రాజు



**ప్రత్తిపాడు , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త )**

మండలంలో ధర్మవరం గ్రామంలో ఈగల కొండమ్మ ఇటీవల చేతికి ఆపరేషన్ చేయించుకోవడంతో కొండమ్మ ను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత ముదునూరి మురళి రాజు .అనంతరం ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేదలను ఆదుకోవ డమే లక్ష్యంగా ట్రస్ట్ ముందుంటుందని మురళి రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు, పోకనాటి వెంకటేశ్వరరావు, జువ్వల దొరబాబు, కోన బాబ్జి, యళ్ళ ఏసు తదితరులు పాల్గొన్నారు.

# 23న న్యూడెమోక్రసీ విజయవాడలో విలీన సభ

**రాజమహేంద్రవరం సిటీ ( రాజానగరం) , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

ఈ నెల 23 వ తేదీన విజయవాడ లో జరుగు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీలు విలీన సభను జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జనుపల్లి సత్తిబాబు, పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యుడు పల్లా వెంకటనాయుడు అన్నారు. రాజానగరం డివిజన్ కార్యాలయంలో రెండు న్యూడెమోక్రసీ పార్టీలు విలీన సభ గోడ పత్రిక గురువారం ఆవిష్కరించారు. రాష్ట్రంలో రెండు పార్టీలు విలీన సభ విజయవాడలో ఉదయం పది గంటలకు ఎంబీ భవన్ ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. దీనికి సిపిఎంఎల్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వై సాంబశివరావు, సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పీ ప్రసాద్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జే వి చలపతిరావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. దీనిలో సంఘం నాయకులు డివిజన్ మరి కుర్తి వీరలక్ష్మి, బులశెట్టి సత్యవతి, గోర్ఛ దుర్గ, నక్క లక్ష్మి, దొమ్మ సీత తదితరులు పాల్గొన్నారు. జరుగు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీలు విలీన సభను జయ



ప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జనుపల్లి సత్తిబాబు, పార్టీ జిల్లా కార్యవర్గం సభ్యుడు పల్లా వెంకటనాయుడు అన్నారు. రాజానగరం డివిజన్ కార్యాలయంలో రెండు న్యూడెమోక్రసీ పార్టీలు విలీన సభ గోడ పత్రిక గురువారం ఆవిష్కరించారు. రాష్ట్రంలో రెండు పార్టీలు విలీన సభ విజయవాడలో ఉదయం పది గంటలకు ఎంబీ భవన్ ఆడిటోరియంలో జరుగుతుందన్నారు. దీనికి సిపిఎంఎల్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వై సాంబశివరావు, సాధినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి పీ ప్రసాద్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జే వి చలపతిరావు తదితరులు పాల్గొంటారని చెప్పారు.

# జర్నలిస్టులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

## - ది శంఖవరం ప్రెస్ క్లబ్ డిమాండ్



**శంఖవరం , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

ఇటీవల పార్వతీపురం జిల్లా మక్కువ మండలానికి చెందిన ప్రజాశక్తి జర్నలిస్ట్ రామారావుపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ శంఖవరం ప్రెస్ క్లబ్ డిమాండ్ చేసింది. మండల కేంద్రం శంఖవరంలో ది శంఖవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులంతా శంఖవరం గ్రామంలో జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి, తహశిల్దార్ తాతారావుకు వినతి పత్రం అందించారు. తహశిల్దార్ తాతారావు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ వారికి పంపించి, జర్నలిస్టుల డిమాండ్ ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మక్కువ మండల విలేఖరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. తక్షణమే కేసు నమోదు చేసి వేణుగోపాల్ నాయుడుని అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ది శంఖవరం ప్రెస్ క్లబ్ నాయకులు గుండ్ర శివ గణేష్, రేలంగి దొరబాబు, వెంకటరమణ, ఈగల రవి, రాధాకృష్ణ, కృష్ణ , నాగేశ్వరరావు , రామారావు, అపురూప్, తాతాజీ, రామకృష్ణ, హారి గోపాల్, గణపతి, దాసరి శ్రీనివాసరావు, సూర్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి : మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్

**గోపాలపురం , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

రాష్ట్ర ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం బూటకం ప్రభుత్వం అని అమలాపురం మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ గోపాలపురంలో విమర్శించారు. ఈనెల 27న జరగబోవు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో తన కుమారుడు జీవీ సుందర్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడని, పట్టభద్రులందరు సుందర్ ను గెలిపించాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గోపాలపురం లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించి హర్షకుమార్ మాట్లాడారు. పట్టభద్రుల సమస్యలను అర్థం చేసుకుని మాట్లాడగలిగి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాయకుడు సుందర్ అని అన్నారు. 8 నెలల కూటమి



పాలనలో ఇచ్చిన యేఒక్క వాగ్దానాన్ని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని అన్నారు. చదువుకున్న నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు రైతు భరోసా, విద్యార్థులకు తల్లికి వందనం వంటి ఏ సంక్షేమ పథకాలను అమలు చెయ్యకపోవడంతో ప్రభుత్వ పనితీరు ప్రజలకు అర్థమైపోయిందన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. అబద్దాలు చెప్పడం, దళితుల ఐక్యతలో చిచ్చుపెట్టడంలో చంద్రబాబుకు మంచి నైపుణ్యం ఉందని హర్షకుమార్ అన్నారు. జీవీ శ్రీరాజ్ మాట్లాడుతూ.. పట్టభద్రులు సుందర్ ను గెలిపిస్తే విద్యాభివృద్ధికి, నిరుద్యోగులకు ఉపాది కల్పన, ఉద్యోగ భద్రత వంటి వాటిని కల్పిస్తాడని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాడని ఎదురుచూసిన నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వంతో నిరాసే మిగిలిందని దుయ్యబట్టారు. పట్టభద్రులందరు సుందర్ కు ఓటు వేసి గెలిపించాలని, అందరికి నిరంతరం అందుబాటులో ఉంటాడని, పట్టభద్రుల సమస్యలపై పోరాడతాడని అన్నారు. అనంతరం ఎన్నికల కరపత్రాన్ని అందరికి పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వరిగేటి కిరణ్, నాగేశ్వరరావు, బట్టు గాంధీ, పైడి దొరబాబు, యర్రా రామకృష్ణ, దాసరి కుటుంబరావు, దాకే రాజశేఖర్, తప్పేట్ల రవింద్ర, గుమ్మడి నాగబాబు, గుమ్మడి ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ హఠాన్మరణం..పలువురు సంతాపం



**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**

అమలాపురానికి చెందిన విశ్రాంత వ్యాయామోపాధ్యుడు రంకిరెడ్డి కాశీ విశ్వనాథం గురువారం గుండె పోటుతో అమలా పురంలో మరణించారు. ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు సాత్విక్ సాయిరాజ్ ఈయన కుమారుడు. ఆయన హఠాన్మరణం పట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు దిగ్భ్రాంతి చెందారు.వారి కుటుంబ సభ్యులను పరా మర్శించి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చినారు. శాసన మండలి సభ్యులు కుడుపూడి సూర్యనారాయణ రావు,అమ్ముడా చైర్మన్అల్లాడ స్వామి నాయుడు, కోనసీమ జిల్లా బ్యాడ్మింటన్ అధ్యక్షులు అల్లాడ శరత్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిక్కాల గణేష్, కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, ది. అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోణం సత్తిబాబు పట్టణ ప్రముఖులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# మండపేట కాదు..దోమల పేట

- విపరీతంగా పెరిగాయి
- చర్యలు శూన్యం
- కౌన్సిల్ సమావేశం



**కోనసీమ బ్యూరో ( మండపేట) , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
మండపేట కాదని దోమల పేట గా తయారైందని మండపేట పురపాలక సంఘం కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ ( రాజబాబు) ఎద్దేవా చేశారు. మండపేట మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఎక్స్ అఫిషియో సభ్యులు ఎమ్మెల్యే, రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కోడ్ అమలు లో వుండటం తో అత్యవస సమావేశం లో అజెండా లో రెండే అంశాలు చేర్చారు. పద్దులు కు సంబందించిన ఓచర్లు ఆమోదించారు. దీనికి సంబంధించి 001 పద్దు ద్వారా రూ 28.79 లక్షలు, 002 పద్దు ద్వారా రూ 63.43 లక్షలు సమావేశం లో రికార్డు చేసినట్లు చైర్ పర్సన్ రాణి ప్రకటించారు. ఈ సందర్భంగా రెడ్డి రాధాకృష్ణ మాట్లాడుతూ గతం లో ఎప్పుడు లేని విధంగా దోమలు విపరీతంగా పెరిగాయనీ అవేదన వ్యక్తం చేశారు. దోమల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ పేర్కొన్నారు. దోమ కాటు కు దురదలు పెరిగి పుండ్లు పడుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ దోమల నివారణ కు మునిసిపాలిటీ చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. కమిషనర్ టివి రంగారావు వార్డుల్లో పర్యటిస్తున్నరని ఆయా వార్డు కౌన్సిలర్ లకు కనీస సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. వారికి ఆహ్వానం ఇచ్చి వార్డుల్లో కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ యరమాటీ గంగరాజు మాట్లాడుతూ మండపేట బస్ స్టాండ్ లో మరుగు దొడ్లు నిర్వహణ మెరుగ్గా వుందన్నారు. అక్కడ ప్రజలకు అందుబాటు లో వుండేలా ధర తగ్గించాలని కోరారు. కౌన్సిల్ సమావేశం అనంతరం కౌన్సిలర్ లతో అంతర్గత సమీక్ష సమావేశం ఎమ్మెల్యే ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ టివి రంగారావు, డి ఇ శ్రీనివాస్, ఇతర శాఖల అధికారులు ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# పరామర్శ పేరుతో జగన్ దండయాత్ర : మంత్రి నిమ్మల రామానాయుడు



**రాజమహేంద్రవరం సిటీ , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
గుంటూరు మిర్చి యార్డులో పరామర్శ పేరుతో రైతులపై జగన్ దండయాత్ర చేశాడని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. పంటలకు ఇన్సూరెన్స్ చేయించాలన్నదీ తెలియని వ్యక్తి జగన్ అన్నారు. పట్టభద్రల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి నాయకులతో రాజమహేంద్రవరం హెూటల్ లా హాస్పిన్ లో సమావేశమైనారు. అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ అధికారంలో ఉన్న ఐదేళ్ళు బయటకు రాకుండా పదవి కోల్పోయిన తర్వాత ప్రజల్లోకి వస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పోటీ చేయకపోతే కోడ్ వర్తించదు అనుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి పని చేయడం దురదృష్టకరం అన్నారు. గతంలో చంద్రబాబు రైతులకు వ్యవసాయ పరికరాలు రూ.50 శాతం సబ్సిడీపై ఇస్తే, జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క బరకం కొనడానికి రైతులకు సబ్సిడీ ఇవ్వలేదన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారం లోకి వచ్చిన జగన్ అన్ని రంగాలను ప్రజలను ఇబ్బంది పెట్టాలని ఆరోపించారు. సామాజిక పింఛన్లు రూ. 3000 నుంచి 4000 కి పెంచి ఇస్తున్నామని, 20 లక్షల మంది కి ఉద్యోగాలు కల్పించే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి తెలిపారు. డెల్టాకు గత ఐదేళ్లు ఒక్కరూపాయి ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నాయకుడని, పోలవరాన్ని 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఢిల్లీలో పాటిల్ తో చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడారని, కేంద్ర సహకారం తీసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. దీనిలో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముప్పిడి వెంకటేశ్వరరావు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అవంతి నగర్‌లో నేరాల నియంత్రణపై అవగాహన

దొంగతనాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలి, ట్రైనీ ఐపీఎస్ సుస్మిత



**కాకినాడ రూరల్ , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
రూరల్ మండలం తిమ్మాపురం గ్రామం అవంతి నగర్ లో నేరాల నియంత్రణపై కాలనీ వాసులకు ట్రైనీ ఐపీఎస్ సుస్మిత, రూరల్ సీఐ చైతన్య కృష్ణ అవగాహన సదస్సు కల్పించారు. ట్రైనింగ్ ఐపీఎస్ సుస్మిత మాట్లాడుతూ దొంగతనాలను అరికట్టడంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, కాలనీవాసులు తప్పనిసరిగా సీసీ కెమెరాలును ఏర్పాటు చేసుకోవలని సూచించారు. సిఐ చైతన్యకృష్ణ మాట్లాడుతూ కాలనీలో అజ్ఞాత వ్యక్తులు తిరుగుతున్నప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని , ప్రజలు ఇల్లు వదిలి బయటకు వెళ్లేటప్పుడు ఇంటి తాళాలను బయటకు కనబడకుండా లోపల వైపు వేసుకో వడం వల్ల సాధ్యమైనంతవరకు దొంగతనాలను అరికట్టవచ్చు అన్నారు. దొంగతనాలను అరికట్టడంలో 112 కాల్ చేస్తే పది నిమిషాలలో పోలీసులు ఆ ప్రదేశానికి చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాదారపు తాతాజీ, తిమ్మాపురం ఎస్సై రవీంద్రబాబు, పితాని శ్రీనివాసరావు, అవంతి నగర్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు, తిమ్మాపురం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్‌తో యువకుడు మృతి

- విద్యుత్ అధికారులు నిర్లక్ష్యమే..రైతులు



**గండేపల్లి , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామ శివారు పంట పొలంలో రంగంపేట మండలం పెదరాయవారం గ్రామానికి చెందిన కాకర్ల నాగేంద్ర (34)అనే రైతు గురువారం ఉదయం పొలంలోకి వెళ్లి మొక్క జొన్న కోస్తుండగా కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడకక్కడే మృతి చెందాడు.వివరాలిలా ఉన్నాయి..రంగంపేట మండలం పెదరాయవరం గ్రామానికి చెందిన కాకర్ల నాగేంద్ర తాను శిస్తు కు తీసుకున్న పొలంలో మొక్క జొన్న కోసేందుకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగిందని వెంటనే చుట్టుపక్కల రైతులు వచ్చి సి పి ఆర్ చేసిన లాభం లేకపోయిందని వారు తెలిపారు.వెంటనే విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చిన ఆలస్యంగా రావడం పట్ల రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని ఇతనిపై ఆధారపడి ఆరుగురు కుటుంబ సభ్యులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు పొలాల్లో విద్యుత్ వైర్లను ట్రాన్ఫర్ చేతికి అందే విధంగా లేకుండా చర్యలు తీసుకోకపోతే చాలామంది ప్రాణాలు పోయే అవకాశం ఉందని ఆగ్రహించారు. సంఘటన స్థలానికి చేరుకున్న హెడ్ కానిస్టేబుల్ రమణ వీరబాబు భాషాలు మృతుడు వివరాలు తీసుకొని మృతదేహాన్ని అంబులెన్స్ పై పెద్దాపురం పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివ నాగబాబు తెలిపారు.

# పేరా బత్తులకు మద్దతుగా ఎమ్మెల్యేలు విస్తృత ప్రచారం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా పేరా బత్తుల రాజశేఖర్ పోటీలో నిలిచారు. ఆయనకు మద్దతుగా ఎమ్మెల్యేలు విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తుందని వారు గ్రాడ్యుయేట్స్ ఓటర్లకు వివరించారు. విద్యావంతుడైన పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కానవరం, ముక్కినాడ, నరేంద్రపురంలో ని గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో ఉన్న ఓటర్లను కలిసి కరపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

**రావులపాలెంలో :**
రావులపాలెం మండలంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ స్థానిక ప్రభుత్వ



డిగ్రీ, జూనియర్ కళాశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్లమెంట్ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**గోపాలపురంలో :**
గోపాలపురం మండలంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, వడ్లమూరి రమేష్, మద్దిపాటి రమేష్ తదితరులుపాల్గొన్నారు.

**శంకవరంలో :**
ప్రతిపాడు ఎమ్ ఎల్ ఏ వరుపుల సత్యప్రభ ఆదేశాలతో నియోజవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు, గొంప నూకరాజు ఆధ్వర్యంలో స్థానిక నాయకులు అన్నవరం లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ, పర్వత సురేష్, మిరపల నరసయ్య, బొమ్మిడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షురాలుగా సీతామాలక్ష్మి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షురాలుగా రెండోసారి యే%శీ%దూరి సీతామాలక్ష్మి . ప్రమాణస్వీకారం చేశారు. అన్నవరం లో జరిగిన కార్యక్రమంలోముఖ్యఅతిథి ప్రగలపాటి కనకరాజు ప్రమాణం చేయించారు. సేవా కార్యక్రమాలు చేస్తూ జిల్లా మహిళ సంఘాన్ని ముందు తీసుకెళుతున్నందుకు జిల్లా అధ్యక్షులు కంచర్ల బాబి కి మహిళా అధ్యక్షురాలు సీతామాలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. కార్యవర్గ మహిళలు అందరి చేత ప్రమాణ స్వీకారం చేయించారు.

# మోటార్ వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు పాటించాలి

- ద్వి చక్ర వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి : అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్




**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
మోటార్ వాహనాలు నడిపేటప్పుడు రహదారి భద్రతా నియమాలు పాటించి జాగ్రత్త గా ఉండాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ అన్నారు. గురువారం స్థానిక ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధి లో గల వ్యవసాయ కళాశాల నందుజాతీయ రహదారి భద్రతా ప్రచారం "శ్రద్ధ వహించండి" కార్యక్రమం అసోసియేట్ డీన్ డా. డి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని విద్యార్థులకు సూచించారు. మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం యుక్త వయస్సు వారు భారిన పడటం దిగ్భ్రాంతి కలిగించే విషయం అని, కనుక వాహనాలు నడిపేటప్పుడు అన్ని నియమాలు పాటించి జాగ్రత్త గా ఉండాలని సూచించారు. అనంతరం విద్యార్థులు, బోధనా,బోధనేతర సిబ్బందికి రహదారి భద్రత మీద అవగాహన కల్పించి, ప్రభుత్వం విధిస్తున్న వివిధ రకాల ఫైన్ ల గురించి విద్యార్థులకి వివరించారు. అసిస్టెంట్ మోటార్ ఇన్స్పెక్టర్ రాధిక దేవి మాట్లాడుతూ రహదారి భద్రత గురించి విద్యార్థులు తమ తల్లిదండ్రుల తో పాటు స్నేహితులకి కూడా అవగాహన కల్పించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత వివరించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు డా. ప్రవీణ, డా. వసంత భాను, డా. శేఖర్, డా. శ్రీనివాస్, డా. గంగాధర్ లతో పాటు విద్యార్థులు మరియు భోదనేతర సిబ్బందిపాల్గొన్నారు.

# పేరాబత్తుల ని గెలిపించాలంటూ తుమ్మలపల్లి ప్రచారం



**గండేపల్లి , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గండేపల్లి లో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు ఓటువేసి గెలిపించాలని జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ప్రచారం నిర్వహించారు. రాజశేఖర్‌కీ గ్రాడ్యుయేట్స్ మొదటి ప్రాధాన్యతను ఓటుని వేసి గెలిపించాలని జగ్గంపేట లో గత 15 రోజులుగా జనసైనికులు ప్రతీ గ్రామం లో ఉన్న గ్రాడ్యుయేట్ ని కలిసి కోరడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోన శివ , వీరబాబు, కనకం వెంకన్న, అక్కిరెడ్డి వీరబాబు, సత్తిబాబు, శ్రీనివాస్, ప్రసాద్, లక్ష్మీనారాయణ మాదారపు వీరబాబు గంధం ప్రభాకర్ పాఠంశెట్టి రమేష్ ఉన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ పేరాబత్తుల అఖండ మెజారిటీతో గెలుపొందాలి : మంత్రి నిమ్మల రామానాయుడు



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం అఖండ మెజారిటీతో గెలుపొందాలని తూర్పు గోదావరి జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సూచించారు. ఎన్డియే నాయకులతో రాజమండ్రి లా హెూస్పిన్ హెూటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతి గ్రామంలోని ఎన్డియే నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొని కూటమి అభ్యర్థి అయిన పేరాబత్తుల రాజశేఖరం ని అఖండ మెజారిటీతో గెలిపించవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమండ్రి టౌన్,రూరల్ ఎమ్మెల్యే లు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బొడ్డు వెంకట రమణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ ఆదిత్యాలో ఉల్లాసంగా..ఉత్సాహంగా..ఉత్సవ్ టుకే25

- ఘనంగా 41వ వార్షికోత్సవ వేడుక



**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో , ఫిబ్రవరి 22, ( ప్రభాతవార్త ) :**
శ్రీనగర్ ఆదిత్యాలో ఉల్లాసంగా.. ఉత్సాహంగా..ఉత్సవ్ టూ కే 25 పేరిట ఆదిత్య పాఠశాల 41 వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, డైరెక్టర్ శృతి రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా పడాల చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ సూర్యప్రసాద్,గౌరవ అతిథిగా ఆదిత్య పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్సై జి కరుణ ప్రియాంక విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. డైరెక్టర్ శృతి రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది కాంపిటేషన్ ఎగ్జామ్స్ లో అద్భుత విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.చైర్మన్ శేషారెడ్డి మాట్లాడుతూ 41 సంవత్సరాలుగా ఆదిత్య విద్యా ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిందని ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ మార్థాన్ ద్వారా ఆదిత్య స్కూల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సంపాదించడం చాలా ప్రత్యేకం అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ టి రమేష్ మాట్లాడుతూ ఈసారి ఉత్సవ్ టుకే 25 వినూత్న రీతిలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

## మెదడుకు మేలుచేసే కొర్రలు



కొర్రబియ్యాన్ని ఫాక్స్ టెయిల్ మిల్లెట్ అంటారు. చిన్నగా నలుసంతా ఉంటే వీటిని నక్కతోకతో పోల్చడం తమాషానే కదూ! ఆడ ఉంచితే ఇది గొప్ప పోషకాహారం. ఇవి తెలుపు, పసుపు రంగుల్లో దొరుకుతాయి. వీటితో జావ, రొట్టెలు, ఇడ్లీలు, గారెలు, ఉప్మా, కిచిడీ, ప్యాన్‌కాక్, సలాడ్, పలావ్, దోక్లా, వెజ్జీ బౌల్, లడ్డూ, ఖీర్, హల్వా, ఇలా ఎన్నో వంటకాలు చేసుకోవచ్చు. కొర్రలు ఎంత మేలు చేస్తాయంటే.

- వీటిలో ప్రొటీన్లు, క్యాల్షియం, భాస్వరం, మెగ్నీషియం, ఐరన్, పీచు, విటమిన్ బి3, బి6, బి9, బి12 ఉన్నాయి. తింటే, కండరాలు, ఎముకలు పటిష్టంగా ఉంటాయి. హాయిగా నిద్రపడుతుంది.
- ! రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణప్రక్రియ బాగుంటుంది. ఇది ప్రో బయాటిక్గా పనిచేస్తుంది. ఊబకాయం రాదు. ఒత్తిడి తగ్గి ఉల్లాసంగా ఉంటారు. మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మధుమేహం నుంచి ఉపశమనం కలుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయి క్రమబద్ధంగా ఉంటుంది. రక్తపోటు అదుపులో ఉంటుంది.

కొర్రలు కప్పు, మినప్పప్పు అరకప్పు, కాస్త ఉప్పు, అర చెంచా మెంతులు తీసుకోవాలి. కొర్రలు, మినప్పప్పులను ఆరు గంటల పాటు విడివిడిగా నానబెట్టి మెంతులు, ఉప్పు జోడించి గ్రైండ్ చేయాలి. ఈ పిండిని సుమారు పది గంటలు నానబెట్టి ఇడ్లీలు వేసి రోటి పచ్చడి లేదా సాంబార్ తింటే ఎంతో బలం. ■

# కలిసొచ్చిన అదృష్టం

నమ్ముకొని ఓటేసిన ప్రజల సంక్షేమానికి అనునిత్యం పాటుపడాలి. ఈ మాటలే తన మనసులో నింపుకొని ముందుకుసాగుతున్నా రేఖా గుప్తా. విద్యార్థి దశ నుంచే రాజకీయాలపై మక్కువ చూపిన ఆమె తొలుత ఆర్ఎస్ఎస్‌లో చేరారు. ఆపై ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకురాలిగా, అధ్యక్షురాలిగా సేవలందించారు. ఇక చదువు పూర్తయ్యాక పాలిటిక్స్‌వైపే అడుగులేసిన ఆమె భాజపాలో చేరి వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారు. ఇన్నేళ్లలో తన రాజకీయ చతురతతో పార్టీ నాయకుల మనసుగెలుచుకున్న ఇప్పుడు ఢిల్లీ ప్రజల మనసులు కొల్లగొట్టారు. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మెగించారు. భారతీయ జనతా పార్టీ పాలిత పదునాలుగు రాష్ట్రాలలో ఎక్కడా మహిళ ముఖ్యమంత్రిగా లేరు. అదే ఆమె పాలిట వరమయ్యింది. ఆమె షాలిమార్ బాంగ్ నుంచి గెలిచిన రేఖా గుప్తా. తొలిసారి గెలిచిన వారికి ఇంత కీలకమైన పదవిని సాహసించి ఒక మహిళకు ఇవ్వడం బహుశా ఇదే మొదటిసారి అనుకోవాలి. చదువుకునే రోజుల్లోనే ఎబివిపి కార్యకర్తగా విద్యార్థి రాజకీయాల్లో ప్రవేశించిన రేఖాగుప్తా ఇపుడు ఢిల్లీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గురువారం ఉదయం ప్రమాణస్వీకారం చేశారు. పార్టీ విభాగంలో నమ్మకమైన క్రియాశీలక కర్యకర్తగా పనిచేయడంలో ఆమె ఇప్పుడు ఢిల్లీ సిఎం కాగలిగారు. ఢిల్లీ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా పనిచేశారు. ఎంతమంది సిఎం అభ్యర్థిత్వాన్ని ఆశించినా పార్టీ అగ్రనాయకత్వం



> ఇంటి నుంచి బయటకు వచ్చేటప్పుడు సిఎంను అవుతానని నాకు తెలియదు. 48 మంది ఎమ్మెల్యేల్లో ఒకరిగా భాజపా శాసనసభాపక్ష సమావేశానికి వెళ్లాను.కానీ పర్వేష్ వర్మ నా పేరు ప్రతిపాదించిన తర్వాతే తెలిసింది. 'తన మీద పార్టీ ఉంచిన నమ్మకమే తనకు కొత్త శక్తిని ఉత్తే జాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్లే నిబద్ధతతో పనిచేస్తా'

రేఖాగుప్తా వైపు మొగ్గు చూపడానికి ఒక ఆచరణాత్మక వ్యూహమే ఆమె పట్ల సానుకూల వైఖరికి అడుగులు వేశాయి. మహిళా కావడంతో పాటు వైశ్య(బనియా) సామాజికవర్గం కూడా కలిసొచ్చింది. ఆప్ అధినేత కేజ్రీవాల్‌ది కూడా బనియా సామాజికవర్గమే. మాజీ సిఎం ఈ రెండు అంశాలనూ బిజెపి అధిష్టానం దృష్టిలో ఉంచుకొంది. ఆమెకు విధేయత ఉంది. 50 ఏళ్ల రేఖ వివాదాలకు దూరంగా ఉంటారు. హరియాణా లోని జుల్నాలో 1974 జులై 19న జన్మించిన రేఖా గుప్తా.. ఢిల్లీ యూనివర్సిటీ పరిధిలోని దౌలత్‌రామ్ కళాశాలలో బికాం చదివారు. ఆ సమయంలోనే (1992) ఎబివిపి ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1995-96లో ఢిల్లీ వర్సిటీ విద్యార్థి సంఘం కార్యదర్శిగా పని చేశారు. 1996-97లో అధ్యక్షురాలుగా సేవలందించారు. మేరార్‌లోని చౌధరీ చరణ్ సింగ్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. ప్రస్తుతం న్యాయవాదిగా పనిచేస్తున్నారు. 1998లో మనీష్ గుప్తాను వివాహం చేసుకున్నారు. ఆయన 'కోటక్ లైఫ్ ఇన్సూరెన్స్'లో పనిచేస్తున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు. 2007-12లో ఉత్తర పీతంపుర మున్సిపల్ కౌన్సిలర్‌గా విజయం సాధించారు. అనంతరం దక్షి ణ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. మేయర్‌గా తన పదవీ కాలంలో లైబ్రరీలు, పార్కులు స్విమ్మింగ్ పూల్స్ అభివృద్ధిలో తనదైన ముద్ర చూపించారు. ఆర్థికంగావెనుకబడిన మహిళల కోసం 'సుమేధ యోజన' కార్యక్రమాలకు అంకుర్పణ చేసిన నేతగా ఢిల్లీ ప్రజలకు చిరుపరిచితులే. అదే ఆమెకు కలిసొచ్చింది. శాలీమార్ బాగ్ నుంచి ఆమె ఆప్ అభ్యర్థి వందన కుమారిపై 29,596 ఓట్ల మెజారిటీతో గెలిచారు. శాసనసభా పక్ష నేతగా 50 ఏళ్ల ఓబిసి నేత రేఖా గుప్తాను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. సుష్మా స్వరాజ్ షీలా దీక్షిత్, అతిశీల తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించనున్న నాలుగో మహిళా ఆమె నిలిచారు. 2023 ఎన్నికల్లో రాజస్థాన్‌లో బిజెపి గెలిచినా అక్కడ బలమైన నేతగా ఉన్న వసుంధర రాజేని పక్కనబెట్టి కొత్తగా ఎన్నికైన భజన్‌లాల్‌శర్మను సిఎం పీఠంపై కూర్చోబెట్టడంతో పార్టీలో మహిళా సిఎంలు లేరనే లోటు కనిపించింది. దాన్ని ఇప్పుడు ఢిల్లీ ద్వారా భర్తీ చేసింది. బిజెపి నుంచి 9 మంది మహిళలు పోటీ చేయగా నలుగురు గెలిచారు. రేఖా గుప్తాకు గతంలో ఎమ్మెల్యేగానో, ఎంపిగానో చేసిన అనుభవం లేదు.కానీ రాజకీయంగా సుదీర్ఘ అనుభవం ఉంది. ఆమెకు కుటుంబానికి 'సంఘ్' నేపథ్యముంది. ఆర్ఎస్ఎస్‌లో ఆమెకు సన్నిహితసంబంధాలు ఉన్నాయి. సంఘ మహిళా సంబంధిత కార్యక్రమాల్లో ఆమె పాల్గొనేవారు. ప్రస్తుతం పార్టీ మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలుగా, పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా ఉన్నారు. బిజెపి నుంచి సుష్మా స్వరాజ్, ఉమాభారతి, వసుంధర రాజే, ఆనందీబెన్ పటేల్ తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టనున్న 5వ మహిళగా,దేశంలో వివిధ పార్టీల నుంచి సీఎం పదవి చేపట్ట నున్న 18వ అతిథిగా రేఖ గుప్తా నిలిచారు. ■



## షార్ట్స్‌తో సూపర్‌హిట్ !

**ఇంతింతై వటుడంతై అన్నట్టుగా సోషల్ మీడియాలో** తక్కువ నిడివి వీడియోలు ట్రెండ్ సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా యూట్యూబ్లో షార్ట్స్ హవా, దీనికి క్రియేటర్ల సృజనాత్మకతా ఓ కారణం. పాప్ కల్చర్, వార్తలు, ఫ్యాషన్లు, బ్యూటీ, వ్యక్తిత్వ వికాసం, ఆహారం, నేర్చుకోవడం.. ఇలా ఎన్నో విభాగాల్లో యూట్యూబ్ షార్ట్స్ చూస్తున్నారు. లోకల్ ట్రెండ్స్ స్ఫూర్తితో వీడియోలు చేస్తూ వాటిని గ్లోబల్ కల్చర్ మార్చేస్తున్నారు క్రియేటర్లు షార్ట్స్ ఫార్మాట్ని నిమిషం నుంచి మూడు నిమిషాలకు పెంచుతూ యూట్యూబ్ మార్పు తెచ్చాక మరింత ప్రభావవంతంగా కంటెంటిని చూపిస్తున్నారు కొందరు. షార్ట్స్ ట్రెండ్తో విజయవంతమైనవాళ్లలో ప్రియాల్ కుక్రేజా ఒకరు. తన పేరుతోనే ఏప్రిల్ 2021 యూట్యూబ్ ఛానెల్ మొదలు పెట్టిందిమె. మొదట లాంగ్ ఫార్మాట్ వీడియోలు చేస్తే హిట్ కాలేదు షార్ట్స్ చేసి పెడితే మంచి స్పందన వచ్చింది. ఈమె వీడియోల్లో కొన్ని ట్రెండింగ్ సెక్షన్లో కనిపించేవి. అప్పట్నుంచీ వినోదం, హాస్య విభాగాల్లో షార్ట్స్ చేస్తుంది దిల్లీ అమ్మాయి. చాలా వీడియోలకు కోట్లలో వీక్షణలు వచ్చాయి. ఏడాదికే పది లక్షలు, రెండేళ్లకు కోటి మంది సబ్స్క్రైబర్లు ఉంటే నాలుగేళ్లలో ఆ సంఖ్య నాలుగు కోట్లకు



చేరింది. సామాన్యుల జీవితంలో ఎదురయ్యే సంఘటనలతో వీడియోలు తీస్తా చివర్లో హాస్యం తెప్పించే ట్విస్ట్ పెడతా. పాపులర్ పాటలు, బయట ప్రపంచంలో ఏం జరుగుతుందో తెలుసుకుంటూ షార్ట్స్ చేస్తా మీకంటూ ఒక ప్రత్యేకత ఉంటే ఒరిజినల్ కంటెంట్ సృష్టించండి. ట్రెండ్స్ ఫాలో అవుతూ, నిరంతరం వీడియోలు అప్లోడ్ చేస్తే విజయం సాధించవచ్చుఖీ అంటూ తన అనుభవాల్ని చెబుతుంది ప్రియాల్. ■

## ఎర్రెర్రని ఎండుమిర్చి చట్నీ

మేమోసారి రాజస్థాన్ వెళ్లినప్పుడు అక్కడివారి చిల్లీ అనియన్ చట్నీ నచ్చింది. ఎలా చేయాలో ఒక పెద్దావిడని అడిగి తెలుసుకున్నాను. ఇంటికి తిరిగొచ్చాక చేస్తే.. మా వాళ్లంతా బాగుపడింది. ఈ చట్నీకి కశ్మీరీ ఎండుమిర్చి 20, ఉల్లిపాయలు ఏడెనిమిది, చింతపండు నిమ్మకాయంత, ధనియాలు, సోంపు, జీలకర్ర టేబుల్‌స్పూన్ చొప్పున, కరివేపాకు రెండు రెబ్బలు, పొట్టు తీసిన వెల్లుల్లి రెబ్బలు ముప్పావు కప్పు, సన్నగా తరిగిన అల్లం ముక్కలు చెంచా, నూనె కప్పు, తాలింపు దినుసులు తీసుకోవాలి. ఎలా చేయాలంటే ముందుగా ఉల్లిపాయల పొట్టు తీసి ముక్కలు కోయాలి. ఎండుమిర్చి తొడిమెలు తీసి రెండు మూడు ముక్కలుగా కత్తిరించాలి. కప్పు వేడినీళ్లు పోసి పక్కనుంచాలి. చింతపండును కడిగి, వేడినీళ్లతో నానబెట్టాలి ధనియాలు, సోంపు, జీలకర్రలను సన్న పెద్ద మీద వేయించి చల్లారాక గ్రైండ్ చేయాలి. అదే జార్లో ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి, కరి వేపాకు, వానిన ఎండుమిర్చి, చింతపండు వేసి మెత్తగా గ్రైండ్ చేయాలి. కడాయిలో నూనె వేడయ్యాక ఆవాలు, మినప్పప్పు, వెల్లుల్లి, జీలకర్ర వేయాలి. అవి వేగాక కరివేపాకు, ఇంగువ, మిర్చి మిశ్రమం చేసి ఐదారు నిమిషాలు వేగనిచ్చి దించేస్తే సరిపో తుంది. ఎర్రెర్రగా నోరూరించే మిర్చి ఉల్లి చట్నీ తయారైపో తుంది. ■



## చిలుకలతో స్నేహం !

రాధిక సోనావనేశు చిలుకలు, పిచ్చుకలు, బుల్బుల పిట్ట, టైలర్ బర్డ్ వంటి పక్షులు కిలకిలరావాలతోనే తెల్లవారుతుంది. తన బాల్కనీలో ఈ స్నేహితుల సందడి లేకపోతే ఈమెకు రోజు గడవదు. పక్షులనెంతో ప్రేమించే ఈమె, వీటితో తనకు స్నేహం ఏర్పడింది కొవిడ్‌లోనే అంటుంది. ఖీఆ సమయంలో ఎవరికివారు ఇళ్లల్లో ఒంటరిగా గడిపేవారు. అప్పుడే వీటితో పరిచయం ఏర్పడింది. అయితే ఇదంతా అనుకున్నంత తేలికగా జరగలేదు. ఒరోజు రెండు మూడు చిలుకలు నా బాల్కనీలో వాలాయి వాటి కళ్లల్లో భయం కనిపించింది, దగ్గరకెళితే ఎగిరిపోయాయి. ఎలాగైనా వాటితో స్నేహం చేసింది. మరుసటి రోజు తెలవారుతుండగానే బాల్కనీలోకి వెళ్లి, వాటికిష్టమైన గింజలు వేశా. అలా రెండు మూడు రోజుల తర్వాత ధైర్యంగా మా బాల్కనీలో గింజలను తిన డానికి రావడం మొదలైంది. మెల్లగా నాకు స్నేహి తులయ్యాయి. రెండు మూడు నెలలకే 30కి పైగా చిలుకల తోపాటు రకరకాల పిట్టలు నా ముందు వాలేవి. కబుర్లు చెబుతూ నా చేత్తోనే ప్రేమగా వాటికి ఆహా రాన్ని అందిస్తుంటే సమయ మెలా గడిచిందో తెలిసేది కాదు. అప్పటి నుంచి మా మధ్య ఏర్పడిన స్నేహ బంధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. పక్షుల పెంపకం పర్యావరణానికి మంచిది. అలాగే మనకీ ఒత్తిడి చూరమవుతుంది. అలాగని వాటిని పంజరాల్లో బందీగా ఉంచకూడదు. స్వేచ్ఛగా ఎగరనిస్తూ ఖీప్రేమగా పెంచాలిఖీ అని చెప్పే రాధికది మహారాష్ట్రలోని ఔరంగాబాద్. ఎంబీఏ చేసి పుణెలో ఓ ప్రైవేటు బ్యాంకులో విధులు ఉంటే ఈ పక్షి ప్రేమికురాలిని అభినందిం చడమే కాదు, వీలైతే అనుసరిద్దాం! ■




## వీటికి దూరంగా ..



మధుమేహం ఉన్నవారితో పాటు, అధిక బరువు తగ్గాలనుకునే కొంతమంది చక్కెరకు బదులుగా కృత్రిమ తీపి పదార్థాలను తీసుకుంటుంటారు. అయితే ఇది ఆరోగ్యానికి అంత మంచిది కాదంటున్నారు నిపుణులు ఈ క్రమంలో కృత్రిమ తీపి పదార్థాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ఆహార పదార్థాల్లాగే కృత్రిమ తీపి పదార్థాలు కూడా అందరికీ పడకపోవచ్చు. కొంతమందిలో వీటిని తీసుకోవడం ద్వారా కడుపుబ్బరం, జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి వీలైనంతవరకు వీటికి దూరంగా ఉండడమే మంచిదంటున్నారు.



**క్యాలరీల విషయంలో......** కృత్రిమ తీపి పదార్థాల్లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. కొన్ని పదార్థాల్లో అయితే అసలు క్యాలరీలే ఉండవు. అందుకే కొంతమంది తమ ఫిటెనెస్ కాపాడుకోవడానికి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారు కూడా కృత్రిమ తీపి పదార్థాలను తమ ఆహారంలో భాగం చేసుకుంటారు.. అయితే ఆరోగ్యకరమైన బరువు ఉండాలంటే శరీరానికి అవసరమైన నిర్ణీత క్యాలరీల విషయంలో రాజీ పడకూడదంటున్నారు నిపుణులు.

**సహజసిద్ధమైనవే.!.....** కృత్రిమ తీపి పదార్థాలు సహజ సిద్ధంగా లభించే పదార్థాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు. కాబ తక్కువ క్యాలరీలు ఉన్న తీపి పదార్థాల కోసం సహజంగా లభించే పదార్థాలను ఉపయోగించడం మంచిదంటున్నారు నిపుణులు.

వీటిని తీసుకోవడం వల్ల కేవలం రుచి మాత్రమే కాకుండా ఆ ప్రయోజనాలను కూడా పొందే అవకాశం ఉంటుంది.



**నిపుణులను సంప్రదించాలి...**

అలాగే మధుమేహ కృత్రిమ తీపి పదార్థాలను వాడే విషయంలో సంబంధిత వైద్యులను సంప్రదించడం మంచిది.

నీటి మోతాదు తగ్గకుండా...మనం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ తగినన్ని నీళ్లు తీసుకోవడం తప్పనిసరి. అయితే కొంతమంది కృత్రిమ తీపి పదార్థాలు ఉన్న పానీయాలు తీసుకున్నప్పుడు నీళ్లు తాగరు. కానీ, ఇలాంటప్పుడు కూడా నీళ్లు తాగాలంటున్నారు నిపుణులు. నీళ్లు శరీరంలోని మలినాలను తొలగించి డీహైడ్రేషన్‌కు గురి కాకుండా కాపాడతాయి. అయితే ఇంతకు చెప్పుకొన్నట్లు కృత్రిమ తీపి పదార్థాలు ఉండే పానీయాలు, పదార్థాలకు ముందుగా దూరంగా ఉండడము మంచిదంటున్నారు నిపుణులు.


## ఆనందంగా జీవించాలి..

ధర్మరాజు మాయాజూదంలో ఓడిపోయాడు. నియమం మేరకు తమ్ములతో కలసి అరణ్యవాసం, అజ్ఞాతవాసం పూర్తిచేశాడు. తదుపరి జరగాల్సి న కార్యక్రమాలన్నీ పూర్తయ్యాయి. వాళ్లంతా తాము పడిన కష్టాల గురించి మాట్లాడుకుంటున్న సందర్భంలో మనం ఎన్ని ఇబ్బందులు పడినా చివరికి ధర్మమే జయించింది అని ధర్మరాజు చెప్పగా.. కష్టాన్ని వెన్నంటి ఆనందం ఉంటుంది. మోహం వల్ల సంతోషం కలిగే మాట నిజమే కానీ అది శాశ్వతం కాదు, కలిగినంత త్వరగానే మాయమోతుందన్న పెద్దల మాటను గుర్తుచేసు కున్నారు సోదరులు. కీచకుడు ద్రౌపది అందం చూసి మోహించాడు. ఆమెని సొంతం చేసుకోవాలన్న దుర్బుద్ధితో వెంటాడుతూ వేధించ సాగాడు. అది గమనించిన భీమసేనుడు యుద్ధానికి దిగాడు. కీచకుడు హతమయ్యాడు. మోహావేశంతో కూడిన పరవశం అతడితోనే అంత మయింది సీతమ్మను చెరపట్టిన రావణుడు తాను గొప్ప ఘనకార్యం చేశానని అహం కారంతో విర్రవీగాడు. నిత్యం అశోకవనానికి వెళ్లి, శ్రీరాముణ్ణి నిందిస్తూ అనందించేవాడు. కానీ రాముడు వానరసేనతో లంకకు వెళ్లాడు. రావణాసురుణ్ణి సంహరించాడు. అక్కడితో లంకేశ్వరుడి అహంకారంతో కూడిన ఆనందం ముగిసింది. అల్ప సంతోషం కంటే నిత్యం ఉండే ఆనందసిద్ధి కోసం మనం ప్రయత్నించాలి.. పరమశివుణ్ణి పతిగా పొందటం కోసం పార్వతీదేవి కఠోర తపస్సు చేసింది. బలిష్టమైన పురుషులకు మాత్రమే సాధ్యమయ్యే మహా తపస్సు స్త్రీమూర్తి అయిన పార్వతి చేసిందంటూ సత్పరుషులు ఎంతగానో ప్రశంసించారు. అద్వైత ఆనందాన్ని పొందటం కోసమే ఆమె తపస్సు చేసిందని కాళిదాసు కుమారసంభవంలో వివరించాడు. దర్మం ఉత్కృష్టమైంది అన్నది పురాణవచనం. ■



ఆధ్యాత్మికం

## ఈ రిబ్బన్ కథ?




1806లో ఎయిడ్‌పై అవగాహన కోసం రెడ్ రిబ్బన్‌కు ప్రాణం పోశారు. తరువాత క్యాన్సర్పై అవగాహన కలిగించడంలోనూ రిబ్బన్ని ఉపయోగిస్తున్నారు. నేషనల్ క్యాన్సర్ ఇన్ కోర్సు ప్రకారం ఒక్కో క్యాన్సర్‌కి ఒక్కో రిబ్బన్ని కేటాయించారు.

- ! రొమ్ము క్యాన్సర్ గులాబీ
- లుకేమియా వారింజ
- ! చర్మ క్యాన్సర్ నలుపు
- ఊపిరితిత్తుల క్యాన్సర్ తెలుపు
- బోన్ క్యాన్సర్ పసపు!!
- అండశయ క్యాన్సర్ టీల్ బ్లూ!! థైరాయిడ్ క్యాన్సర్ నీలం, గులాబీ, టీల
- ఎండోమెట్రి యల్ క్యాన్సర్ పీచ్
- సర్వైకల్ క్యాన్సర్ టీల్ అండ్ వైట్ రిబ్బన్
- యోని (లియోమియోసార్కోమా) క్యాన్సర్ వంకాయ వర్ణం
- అన్ని రకాల క్యాన్సర్లకీ లావెండర్ (ఊదా)

■

## కురుల ఆరోగ్యానికి మెంతి

ఇతర ఆకు కూరల తో తాజా మెంతికూర కొంచెం తక్కువ వినియోగిస్తాం కదూ! నిజానికి ఇది చాలా శ్రేష్టమైంది. ఇందులో ఎ,సి,ఇ విటమిన్లు, కెరోటిన్, క్యాల్షియం, ఐరన్, సోడియం, కాపర్, మెగ్నీషియం, జింక్, పొటాషియం, సెలయం, మాంగనీస్, ప్రొటీన్లు విస్తారంగా ఉన్నాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది.



ఇన్సులిన్ స్థాయి సమంగా ఉంటుంది". మధుమేహం అదుపులో ఉంటుంది. ఉబ్బసం, కడుపుబ్బరం తగ్గుతాయి. యాంటీఆక్సిడెంట్లు విస్తారంగా ఉన్నందున వ్యాధి నిరోధకంగా పనిచేస్తుంది. ఇందులోని విటమిన్ దంతాలు, ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుతుంది. బాలింతలకు పాలు పడతాయి.. ఫోలిక్ యాసిడ్ గర్భిణీలకు మేలు చేస్తుంది. ■

# చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో మణిశర్మ రక్తదానం

తెలుగు చిత్ర పరిశ్రమలో ఎవరెస్ట్ శిఖరం మెగాస్టార్ చిరంజీవి. వెండితెరపై నటనతో పాటు డాన్సులతోనూ అలరించే ఆయన చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌ను స్థాపించి తన అభిమానుల సహకారంతో ఎనలేని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. చిరంజీవి మానస పుత్రిక అయిన చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో అభిమానులు, సినీ సెలబ్రిటీలు ఎందరో రక్తదానం చేస్తుంటారు. తాజాగా ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ రక్తదానం చేసి చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఇలా మణిశర్మ రక్తదానం చేయటం ఇది రెండోసారి కావటం విశేషం.



'రక్తదానం'తో లక్షలాది ఆపన్నుల ప్రాణాలు నిలపాలన్న చిరంజీవి ఆశయాన్ని తమ సంకల్పాన్ని భావించి రక్తదానం చేసిన అభిమానులెందరో.. వారిలో తన స్వరాలతో ప్రేక్షకుల్ని మైమరపించే స్వరబ్రహ్మ 'మణిశర్మ' ఒకరు. చిరంజీవి పిలుపును కర్తవ్యంగా భావించి నేడు ఈ మహత్కార్యంలో భాగమై రక్తదానం చేసిన మణిశర్మ మరెందరికో స్ఫూర్తిగా నిలిచారు. పాటలకు స్వరాలు కూర్చడమే కాదు.. మానవత్వానికి చిరునామాగా నిలవడమూ తెలుసునని నిరూపించారు మణిశర్మ. ఈ సందర్భంగా మెలోడీ బ్రహ్మ మణిశర్మ మాట్లాడుతూ "ఎప్పటి నుంచో రక్త దానం చేయాలని అనుకుంటున్నాను. నేను నా సంగీతాన్ని చిరంజీవి సినిమాలకు అందించటం ద్వారా అభిమానాన్ని చాటుకున్నాను. ఇప్పుడు రక్తదానంచేయటం అనేది సంతోషంగా ఉంది. నా వంతు కర్తవ్యంగా భావిస్తున్నాను. లక్షలాది మంది ఇందులో భాగమైయ్యారు. అందులో నేను ఒక బొట్టులాగా ఇప్పుడు చేరాను. ఇలాంటి మంచి కార్యక్రమంలో అందరూ భాగం కావాలి" అన్నారు.

# మహా కుంభమేళాలో 'ఓదెల 2' టీజర్ లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2, ఇది 2021లో హిట్ అయిన ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్. అశోక్ తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై నిర్మాత డి మధు నిర్మిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. నాగ సాధు పాత్రలో తమన్నా పెరోషియస్, స్టన్నింగ్ పోస్టర్స్ క్యురియాసిటీని పెంచాయి. ఓదెల2 మేకర్స్ ఎక్సయిటింగ్ అప్డేట్‌తో వచ్చారు. ఈ సినిమా టీజర్ ఫిబ్రవరి 22న కాశీ మహా కుంభమేళాలో లాంచ్ చేయనున్నారు. కాశీ మహా కుంభమేళాలో లాంచ్ కానున్న మొట్టమొదటి టీజర్ ఓదెల 2 కావడం విశేషం. ఈ సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టీజర్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో కుంభమేళా బ్యాక్ డ్రాప్‌లో నాగసాధుగా కనిపించిన తమన్నా లుక్ డివైన్ వైబ్‌తో పవర్ ఫుల్‌గా వుంది. ఈ చిత్రం కోసం ప్రేక్షకులను అలరించే బ్రెత్ టేకింగ్ స్టంట్స్‌ని పెర్ఫామ్ చేయడానికి తమన్నా భాటియా ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఓదెల2 భారీ బడ్జెట్, హై క్యాలిటీ ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందిస్తున్నారు. ఈ సినిమా ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇవ్వబోతోంది. ఎంగేజింగ్ కథనాలతో థ్రిల్లింగ్ యాక్షన్‌ను బ్లెండ్ చేయడంలో పాపులరైన సంపత్ నంది ఈ చిత్రాన్ని సూపర్ విజన్ చేస్తున్నారు. ఓదెల 2కి కాంతార ఫేం అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రముఖ డీవోపీ సౌందర్‌రాజన్ ఎస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తారు. ఆర్ట్ డైరెక్షన్ రాజీవ్ నాయర్. డైనమిక్ టెక్నికల్ టీమ్‌తో ఓదెల 2 ఒక మరపురాని సినీ ప్రయాణంగా రూపొందుతోంది. తారాగణం: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహా, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి, సాంకేతిక సిబ్బంది: నిర్మాత: డి మధు, క్రియేటెడ్ బై: సంపత్ నంది. బ్యానర్లు: మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ దర్శకత్వం: అశోక్ తేజ, డీవోపీ: సౌందర్ రాజన్ ఎస్., సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, ఆర్ట్ డైరెక్టర్: రాజీవ్ నాయర్ పీఆర్వో: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# 'శివంగి' స్టన్నింగ్ ఫస్ట్ లుక్



ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్ ప్రధాన పాత్రలలో దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వంలో ఫస్ట్ కాపీ మూవీస్ బ్యానర్‌పై నరేష్ బాబు పి. నిర్మించిన పవర్ ఫుల్ విమెన్ సెంట్రిక్ ఫిల్మ్ శివంగి. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ని బ్లాక్ బస్టర్ డెరైక్టర్ అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. ఈ సినిమా ఎంత పవర్ ఫుల్, సెన్సేషనల్ కథతో వుండబోతోందో ఫస్ట్ లుక్ చూస్తే అర్థమోతోంది. నల్లలుంగీ, చొక్కాతో కాళ్ళపై కళ్ళు వేసుకొని సోఫాలో డైనమిక్‌గా కూర్చున్న ఆనంది లుక్ స్టన్నింగ్ వుంది. విమెన్ సెంట్రిక్ సినిమాలలో శివంగి గ్రౌండ్ బ్రేకింగ్ కథ స్క్రీన్ ప్లేతో వుండబోతోంది. ఫస్ట్ లుక్ సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి ఎ.హెచ్ కాషిఫ్–ఎబినేజర్ పాల్ మ్యూజిక్ అందిస్తున్నారు. భరణి కె ధరన్ డివోపీ గా వర్క్ చేస్తున్నారు. రఘు కులకర్ణి ఆర్ట్ డైరెక్టర్. ఈసినిమా పోస్ట్‌ప్రొడక్షన్ చివరి దశకు చేరుకుంది. మార్చి 7న ఈ సినిమాని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ తెలియజేశారు. నటీనటులు: ఆనంది, వరలక్ష్మి శరత్‌కుమార్,జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్, దర్శకత్వం: దేవరాజ్ భరణి ధరన్, నిర్మాత: నరేష్ బాబు పి, సంగీతం:ఎ.హెచ్ కాషిఫ్ – ఎబినేజర్ పాల్, డీవోపీ: భరణి కె.ధరన్.

# 'స్వప్నాల నావ'..'సిరివెన్నెల'కి గొప్ప ట్రిబ్యూట్

మనసంతా నువ్వే, నేనున్నాను వంటి బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన దర్శకులు డా.వి.ఎన్.ఆదిత్య లేటెస్ట్‌గా స్వప్నాల నావ అనే యూట్యూబ్ మ్యూజిక్ వీడియో రూపొందించారు. డల్లాస్‌కి చెందిన ప్రవాసాంధ్రుడు, ప్రముఖ సాఫ్ట్ వేర్ ఇంజినీర్ అయినటువంటి శ్రీ గోపీకృష్ణ కొటారు శ్రీ క్రియేటివ్ మ్యూజిక్ అండ్ ఎంటర్టైన్మెంట్ అనే నిర్మాణ సంస్థను స్థాపించి తొలి ప్రయత్నంగా స్వప్నాల నావ మ్యూజిక్ వీడియోని నిర్మించారు. నిర్మాత గోపికృష్ణ కుమార్తె శ్రీజ కొటారు ఈ పాటను ఆలపించడమే కాకుండా నటించడం కూడా విశేషం. ఇక ఈ స్వప్నాల నావ థీమ్ విషయానికి వస్తే, చదువులో ఒకసారి ఫెయిలయిన విద్యార్థినీ విద్యార్థులను మోటివేట్ చేసే పాట ఇది.. దివంగత స్టార్ లిరిసిస్ట్ అయినటువంటి శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి దివ్య స్మృతికి అంకితంగా దీనిని మలిచారు. ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు పార్థసారథి నేమాని సంగీత దర్శకత్వంలో యశ్వంత్ ఆలూరు ఈ పాటకి సాహిత్యం సమకూర్చారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి అంటే దర్శకులు డా. వీ.ఎన్.ఆదిత్యకి, నిర్మాత గోపీకి, సంగీత దర్శకుడు పార్థసారథి నేమానికి, గీతరచయిత యశ్వంత్ ఆలూరుకి ఎంతో అభిమానం. వీ.ఎన్.ఆదిత్య సూపర్ హిట్ సినిమా మనసంతా నువ్వేలో కూడా సిరివెన్నెల సింగిల్ కార్డ్ పాటలు రాయడమేకాకుండా, ఈనాటికీ గుర్తుండిపోయే ఓ మంచి పాత్రని కూడా చేశారు. ఇప్పుడు స్వప్నాల నావతో సిరివెన్నెల గొప్పతనాన్ని, ఆయనపై ఉన్న అభిమానాన్ని గొప్పగా చాటి చెప్పారు ఈ టీమ్.



అందుకే ప్రేక్షకుల నుండి స్వప్నాల నావకి విశేషాదరణ లభిస్తోంది. తాజాగా శ్రీ క్రియేటివ్స్ యూ.ఎస్.ఏ.యూట్యూబ్ ఛానల్‌లో రిలీజైన ఈపాటకు 1 మిలియన్ వీక్షణలు (పది లక్షల వ్యూస్) నమోదయ్యాయి. దీంతోమేకర్స్ సంతోషం వ్యక్తంచేస్తూ వీక్షకులకి, మీడియా వారికి, కృతజ్ఞతలు తెలిపారు. ఇక స్వప్నాల నావని వీక్షించిన వాళ్లలో చాలా మంది ప్రేక్షకులు టాలీవుడ్ గర్వించదగ్గ దిగ్గజ రైటర్ కమ్ లిరిసిస్ట్ అయినటువంటి సిరివెన్నెలసీతారామశాస్త్రికి డా.వీ.ఎన్.ఆదిత్య గొప్పట్రిబ్యూట్ ఇచ్చారు అంటూ ఆయన్ని అభినందిస్తున్నారు. ఓ.ఎమ్.జీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ప్రముఖ సినీ నిర్మాత శ్రీమతి మీనాక్షి అనిపిండి దీనికి సమర్పకురాలుగా వ్యవహరించారు. మాస్టర్ ట్రైలన్ అనే చైనా పిల్లవాడు కూడా నటించిన స్వప్నాల నావకు క్రూ: ఛాయా గ్రహణం: బుజ్జి.కె. సహకారం: యూనస్, సహ దర్శకత్వం: ఇర్షాద్, శ్రీహరిదత్త, రాహుల్ తేజ, ఎడిటింగ్: వికాస్, శేషు, స్టైలింగ్: శ్రుతి, నైలో.


కాజల్ అగర్వాల్ నయా లుక్

# 'శబ్దం' థ్రిల్లింగ్ స్పైన్-చిల్లింగ్ ట్రైలర్

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ 'శబ్దం' ట్రైలర్‌ని రిలీజ్ చేశారు. 'వెయ్యి గబ్బిలాలు చెవిలో అరుస్తున్నట్లు వుంటుంది డాక్టర్' అనే వాయిస్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం థ్రిల్లింగ్ స్పైన్‌చిల్లింగ్ ఎలిమెంట్స్‌తో కట్టిపడేసింది.

ట్రైలర్ ఆడియో హాలోజినేషన్ కాన్సెప్ట్‌తో ఆడియన్స్‌కి సరికొత్త అనుభూతిని ఇచ్చింది. మేకర్స్ సూపర్ నేచురల్ థ్రిల్లర్‌ని చాలా డిఫరెంట్ ప్రజెంట్ చేశారు. ట్రైలర్ సీట్ ఎడ్జ్ ఎక్స్ పీరియన్స్‌ని ఇచ్చింది. ఆది పినిశెట్టి పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ క్యారెక్టర్‌లో తన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో ఆకట్టుకున్నారు. లక్ష్మీమీనన్ క్యారెక్టర్ చాలా ఇంట్ర స్టింగ్‌గా వుంది. అరుణ్ బత్మ నాభన్ అందించిన విజువల్స్ సినిమాలో లీనమయ్యేలా చేశాయి. ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సస్పెన్స్‌ని మరింతగా పెంచుతుంది. జాతీయ అవార్డు గ్రహీత సాబు జోసెఫ్ ఎడిటింగ్ షార్ప్‌గా వుంది. మనోజ్ కుమార్ ఆర్ట్ డైరెక్టర్. 'శబ్దం' ఫిబ్రవరి 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. టెర్రిఫిక్ ప్రిమైజ్, అద్భుతమైన పెర్ఫార్మెన్స్, హంటింగ్ ట్రైలర్‌తో సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. నటీనటులు: ఆది పినిశెట్టి, సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్, రెడిన్ కింగ్స్లే, ఎం.ఎస్.భాస్కర్, రాజీవ్ మీనన్.



# 'జాట్' డబ్బింగ్ ప్రారంభం

బాలీవుడ్ లెజెండ్ సన్నీ డియోల్, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని మోస్ట్ ఎవైటెడ్ మూవీ "జాట్" విడుదలకు సిద్ధమవుతోంది. ప్రతిష్టాత్మక మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై డైనమిక్ ప్రొడ్యూసర్స్ నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 10, 2025న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమా డబ్బింగ్‌ని ప్రారంభించారు మేకర్స్. ఇప్పటికే జాట్ టీజర్ అందరినీ ఆకట్టుకొని సినిమా మోస్ట్ బ్లాస్ట్ యాక్షన్ డ్రామాగా వుండబోతోందని హామీ ఇచ్చింది. ఈ చిత్రంలో రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కాసాండ్రా కీలక పాత్రలు పోషిస్తున్నారు. "జాట్" చిత్రానికి సంగీతం థమన్ ఎస్, రిషి పంజాబీ సినిమాటోగ్రఫీ, నవీన్ నూలి ఎడిటింగ్, అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్‌ను నిర్వహిస్తున్నారు. అనల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్ కొరియోగ్రఫీ చేసిన యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని హామీ ఇస్తున్నాయి. ఆడియన్స్ అడ్రినలిన్ రష్‌తో కూడిన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే జాట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తారాగణం: సన్నీ డియోల్, రణదీప్ హుడా, వినీత్ కుమార్ సింగ్, సయామి ఖేర్, రెజీనా కసాండ్రా, సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, టిజి విశ్వ ప్రసాద్, బ్యానర్లు: మైత్రి మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సంగీతం: థమన్ ఎస్, డిఒపి: రిషి పంజాబీ, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్లా, సిఇఒ: చెర్రీ, ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు: బాబా సాయి కుమార్ మామిడిపల్లి, జయ ప్రకాష్ రావు (జేపీ), యాక్షన్ కొరియోగ్రాఫర్: పీటర్ హెయిన్, అన్ల్ అరసు, రామ్ లక్ష్మణ్, వెంకట్, డైలాగ్స్: సౌరభ్ గుప్తా, రైటింగ్ టీం: ఎం వివేక్ ఆనంద్, నిమ్మగడ్డ శ్రీకాంత్, శ్రీనివాస్ గవిరెడ్డి, మయూఖ్ ఆదిత్య కృష్ణ కాస్ట్యూమ్ డిజైనర్లు: భాస్కీ (హీరో), రాజేష్ కమర్సు, పబ్లిసిటీ డిజైనర్: గోపి ప్రసన్న, విఎఫ్ఎక్స్: దక్కన్ డ్రీమ్స్, పిఆర్ఒ: వంశీశేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో.



# ఇకపై మీకు నచ్చే సినిమాలే చేస్తా: విశ్వక్ సేన్

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఇటీవలే లైలా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించ లేకపోయింది. ఈ మూవీలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో అభిమానులను అలరించాయి. అయితే ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వివాదానికి దారి తీయడంతో కనెక్షన్లపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల విషయంలో తీవ్రంగా నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ తాజాగా ఓ లేఖ విడుదల చేశారు. అభిమానులు ఆశించిన స్థాయిలో సినిమాలు చేయలేక పోయానని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. విశ్వక్ సేన్ తన లేఖలో రాస్తూ, 'అందరికీ నమస్కారం..ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకునే స్థాయికి చేరుకోలేక పోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శలను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణానికి మద్దతునిచ్చిన నా అభిమానులకు, నాకు ఆశీర్వాదంగా నిలిచిన వారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే, కానీ ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నా. ఇకపై నా ప్రతి సినిమా క్లాస్, మాస్ ఏదైనా సరే అసభ్యత ఉండదు. నేను ఒక చెడు సినిమా తీస్తే, నన్ను విమర్శించే హక్కు మీరు ఉంది. ఎందుకంటే నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరే' అని రాసుకొచ్చారు. అంతేకాకుండా నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇకపై కేవలం సినిమా మాత్రమే కాదు, నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నా. అంతేకాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన నిర్మాతలు, పంపిణీదారులందరికీ నాకృతజ్ఞతలు తెలియచేస్తున్నా. అలాగే నా కథానాయకులు, దర్శకులు, రచయితలు నాకు వెన్నెముకగా నిలిచి, నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు. త్వరలోనే మరో బలమైన కథతో ముందుకు వస్తా. నా మంచి, చెడు కాలాల్లో నన్ను నమ్మిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు. మీ మద్దతు నాకు ఎంతో ప్రాముఖ్యం అని ఆ లేఖలో రాశారు.



# 'ఎన్‌టిఆర్ నీల్' షూటింగ్ షురూ

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కె.జి.యఫ్ సిరీస్, సలార్ వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్స్ సాధించిన సెన్సేషనల్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ ఇప్పుడు ఎన్టీఆర్ వంటి మాస్ హీరోతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ నీల్ పేరుతో గత ఏడాదిలో పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఇద్దరు మాస్ ఇమేజ్ ఉన్న స్టార్స్ కాంబోలో రాబోతున్న ఈ మూవీ కోసం అందరూ ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ గురువారం నుంచి రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రారంభమైంది. అందరూ ఆశ్చర్య పోయేలా 3వేల మంది జూనియర్ ఆర్టిస్టులతో భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరణతో షూటింగ్ మొదలైంది. ఎన్టీఆర్ వచ్చే షెడ్యూల్ నుంచి షూటింగ్‌లో పాల్గొనబోతున్నారు. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబో ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందోనని అందరి కళ్లు ఇప్పుడు ఈ సినిమాపైనే ఉన్నాయి. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ భారీ పాన్ ఇండియా చిత్రం జనవరి 9, 2026లో ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది. ముందుగానే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయటంతో అభిమానులతో పాటు సినీ ప్రేక్షకులు సైతం సినిమా షూటింగ్ ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని ఎదురు చూడసాగారు. ఆ సమయం రానే వచ్చేసింది. రానున్న సంక్రాంతి థియేటర్స్‌కు ఈ చిత్రం సరికొత్త పండుగను తీసుకొస్తుందనటంలో సందేహం లేదు. డైరెక్టర్ ప్రశాంత్ నీల్ అంటే బ్లాక్ బస్టర్ చిత్రాలకు కేరాఫ్.. ఆయన ఇప్పుడు ఎన్టీఆర్‌తో తెరకెక్కిస్తోన్న చిత్రాన్ని సరికొత్త మాస్ విజన్‌తో ఆవిష్కరించనున్నారు. ఇప్పటి వరకు తారక్‌ను చూడనటువంటి మాస్ అవతార్‌లో ప్రెజంట్ చేయనున్నారు. దీంతో వీరిద్దరి క్రేజీ కాంబినేషన్ సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందనటంలో సందేహం లేదు. ప్రెస్టీజియస్ బ్యానర్స్ మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మాణంలో అన్‌కాంప్రమైజ్డ్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆడియెన్స్‌కు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కళ్యాణ్ రామ్, నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భువన్ గౌడ సినిమాటోగ్రఫీ అందిస్తోన్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. చలపతి ప్రొడక్షన్ డిజైనర్‌గా పని చేస్తున్నారు. ఈ ప్రెస్టీజియస్ మూవీలో ఇంకా టాప్ యాక్టర్స్, టెక్నీషియన్స్ అందరూ భాగమవుతున్నారు. నటీనటులు: మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్, సాంకేతిక వర్గం: నిర్మాణ సంస్థలు మైత్రీ మూవీ: మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, రచన, దర్శకత్వం: ప్రశాంత్ నీల్, నిర్మాతలు: కళ్యాణ్ రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవి శంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు, ప్రొడక్షన్ డిజైన్: చలపతి, సినిమాటోగ్రఫీ: భువన్ గౌడ, సంగీతం: రవి బస్రూర్.



# ముగిసిన పెద్దగట్టు జాతర



### సూర్యాపేటకు చేరిన మకర తోరణం
### స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన పూజారులు
### చివరిరోజు కూడా దైవదర్శనం చేసుకున్న భక్తులు
### హుండీలోని కానుకల లెక్కింపు



**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట):** సూర్యాపేట జిల్లా దురాజ్పల్లిలో జరిగిన పెద్దగట్టు జాతర గురువారం ముగిసింది. ఈనెల 16న జాతర గంపల ప్రదక్షణతో ప్రారంభించారు. రోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 5వ రోజు స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. లక్షలాదిమంది భక్తులు పెద్దగట్టుకు వచ్చి లింగమంతుల స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతర ముగింపు సందర్భంగా సూర్యాపేట యాదవ బజార్ నుండి పెద్దగట్టుకు తెచ్చిన మకర తోరణాన్ని తిరిగి స్వస్థలానికి చేర్చారు. దీంతో జాతర ముగిసిందని యాదవ పూజారులు పేర్కొన్నారు. నాలుగో రోజు నెలవారం సందర్భంగా చౌడమ్మ లింగమంతుల విగ్రహాలు ఉన్న దేవర పెట్టెను తీసుకొని మెంత బోయిన గొర్ల వంశీయులు సూర్యాపేట మండలం కేసారం వెళ్లారు. చివర రోజు మకర తోరణాన్ని సూర్యాపేటకు చెందిన వల్లపు కోడి వంశస్థులు స్వామివారికి ధరింపజేసిన మకర తోరణాన్ని తిరిగి స్వస్థలానికి తరలించి జాతర ముగిసినట్లుగా పేర్కొన్నారు. హుండీలో వేసిన కానుకలను గురువారం ఉదయం నుండి లెక్కిస్తున్నారు. ఉండే ఆదాయం ఎంత వచ్చిందో తెలియాలంటే కొంత సమయం పట్టనుంది. లెక్కింపు కొనసాగుతుంది. అధికార యంత్రాంగం, పోలీసు సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించి జాతరను విజయవంతం చేశారు. ఎక్కడ కూడా జాతీయ రహదారి 65 ట్రాఫిక్ జామ్ కాకుండా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. పెద్దగా దొంగతనాలు జరిగిన దాఖలాలు లేవు. పలువురు తప్పిపోగా వెంటనే గుర్తించి సంబంధించిన వారికి అప్పగించారు. జాతీయ రహదారిపై వాహనాలను మళ్లించే విషయంలో కూడా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంది. మేరకు ఐజి సత్యనారాయణ ఎస్పీ, పోలీస్ సిబ్బందిని అభినందించారు. పెద్దగట్టును సందర్శించిన ఐజి పోలీసులు నిర్వహిస్తున్న విధులను ప్రత్యేకంగా పరిశీలించి అభినందించిన సంగతి తెలిసిందే. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఎప్పటికప్పుడు జాతరను పర్యవేక్షిస్తూ అధికారులకు సూచనలు సలహాలు ఇస్తూ విజయవంతంగా జాతర ముగిసేలా చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ సిబ్బంది షిఫ్టులవారీగా పారిశుద్ధ్య నివారణ చర్యలు చేపట్టి భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూశారు. సౌకర్యాలు కల్పించడంలో కూడా సూర్యాపేట మున్సిపల్ అధికారులు, యంత్రాంగం సఫలీకృతమయ్యారు. ఐదు రోజులపాటు జాతర నిర్వహించగా ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. దీన్నిబట్టే అధికార యంత్రాంగం ఎంత పకడ్బందీగా విధులను నిర్వహించి జాతరను విజయవంతం చేసిందో అర్థమవుతుంది. గురువారం టిపిసిసిఎస్ సభ్యురాలు పాల్వాయి రజని కుమారి జాతరను సందర్శించి స్వామి వారిని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చివరి రోజు జాతరకొచ్చిన భక్తులంతా ఇంటి ముఖం పట్టారు.

## కమ్యూనిస్టులపై కెసిఆర్ వ్యాఖ్యలకు వామపక్షాల మండిపాటు

### నోరు అదుపులో పెట్టుకోవాలని సిపిఎం వార్నింగ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కమ్యూనిస్టులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వ్యాఖ్యలపై సీపీఐ, సీపీఎం పార్టీలు మండిపడ్డాయి. కమ్యూనిస్టుల గురించి మాట్లాడేటప్పుడు కేసీఆర్ నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ హెచ్చరించారు. కేసీఆర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఐ(ఎం), కమ్యూనిస్టులు నిరంతరం స్పందించి ఉద్యమాలు నిర్మిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ అన్నారు. కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కి తొత్తులుగా మారారని కేసీఆర్ వ్యాఖ్యానించడాన్ని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. కమ్యూనిస్టుల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకోవాలని కేసీఆర్‌ను హెచ్చరించారు. రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా, శ్రామిక వర్గం, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లేకుండా సంపదను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని విమర్శించారు. దానిపై కేసీఆర్ ఎందుకు మాట్లాడ్డం లేదని.. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎందుకు పోరాటాలు చేయడం లేదని ప్రశ్నించారు. అలా వ్యవహరించడం లేదంటే బీజేపీకి బీఆర్ఎస్ తొత్తుగా వ్యవహరిస్తున్నట్టేనా? అని ప్రశ్నించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా బీజేపీకి ఓట్లు వేయించి ఆ పార్టీ ఎంపీ సీట్లు గెలవడానికి.. రాష్ట్రంలో బలపడటానికి కేసీఆర్ వైఖరి తీసుకున్నారని జాన్ వెస్లీ విమర్శించారు. బీఆర్ఎస్ అనుసరించిన ఈ వైఖరి వల్ల బీజేపీకి ఆ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తున్నట్లే కదా? అని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా బీజేపీ వ్యవహరిస్తున్నా కేసీఆర్ ప్రశ్నించకుండా.. కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి కేసీఆర్ భయపడుతున్నారా? అందుకే కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించడం లేదా? ఈ విషయంపై బీఆర్ఎస్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ రాష్ట్రాల హక్కులను హరిస్తుంటే, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తుంటే రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, ఆపార్టీ అధినేత కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.

**కెసిఆర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి: కూనంనేని**

కమ్యూనిస్టులు కాంగ్రెస్‌కు తొత్తులని కెసిఆర్ వ్యాఖ్యలు చేసినట్లు వస్తున్న వార్తలను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తీవ్రంగా ఖండించారు. పత్రికల్లో వచ్చిన వార్తలు నిజమైతే వెంటనే కెసిఆర్ వాటిని వెనక్కు తీసుకోవాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు త్యాగధనులని, కమ్యూనిస్టులు లేకుంటే పేద వాడి గురించి పోరాడే వారు లేరన్నారు. కమ్యూనిస్టులు, మావోయిస్టుల విధానమే మా విధానమని అనేక సార్లు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కమ్యూనిస్టులు పోరాటం చేయడం లేదని, బిఆర్ఎస్ పోరాటం చేస్తున్నట్లు కేసీఆర్ వ్యాఖ్యలు చేయడం తప్పుడు సంకేతాలకు దారితీస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి పదవి లేకుండా కేసీఆర్ ఉండలేరా అని ప్రశ్నించారు. ప్రతిపక్ష నాయకుడుగా ఆయన ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. ఎక్కడో వుండి మాట్లాడకుండా.. ప్రతి పక్ష నాయకుడుగా అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని హితవు పలికారు.

## ఇంద్రజిత్ గుప్తాకు ఘనంగా నివాళులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు పొం దిన కమ్యూనిస్టుగా కేంద్ర హోంశాఖ మాజీ మంత్రి ఇంద్రజిత్ గుప్తా నిలిచారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొనియాడారు. పార్టీ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి ఇంద్రజిత్ గుప్తా 24వ వర్ధంతి సందర్భంగా గురువారం రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కూనంనేని సాంబశివరావు ఇంద్రజిత్ గుప్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఎఐటియుసి జాతీయ ప్రధానకార్యదర్శిగా వివిధ రంగాల్లో పార్టీకి సేవలందించారని.. కేంద్ర హోంమంత్రిగా కూడా పనిచేశారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో హోల్‌టైమర్‌గా చేరి.. పార్టీ కోసం చిత్తశుద్ధితో పని చేశారని గుర్తు చేశారు. ఉన్నతమైన విద్యాకుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి పార్టీలో ఉండలేరని, పార్టీ సభ్యత్వం ఇవ్వడంలో ఎన్ని పరీక్షలు పెట్టినా వాటిని అధిగమించి పార్టీలో నిలదొక్కుకొని ఉన్నారని కొనియాడారు.

## మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు ఫ్యామిలీ పెన్షన్ వర్తింపచేయాలి

### ట్రెజరీ అండ్ అకౌంట్ అధికారికి సిపిఎస్ యూనియన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులకు ఫ్యామిలీ పెన్షన్ వర్తింపచేయాలి సీపీఎస్ యూని యన్ డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లోని డైరెక్టరీస్ ఆఫ్ ట్రెజరీస్ అండ్ అకౌంట్ కార్యాలయంలో స్టేట్ సీపీఎస్ నోడల్ ఆఫీసర్, డీటీఏ డైరెక్టర్ రామచంద్రమూర్తికి తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్స్‌కి స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ కలిసి వినతి పత్రం సమర్పించారు. 2017లో జీవో నంబర్ 32 ద్వారా సీపీఎస్ విధానంలోనికి వచ్చినప్పటి నుండి ఫ్యామిలీ సౌకర్యాన్ని, ఇన్వాల్యుడేషన్ పెన్షన్ అమలు చేయలేద న్నారు. మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న 38 మంది ఉపాధ్యాయులు ఆకస్మిక మరణంతో .. ఆ కుటుంబాలు తీవ్రఅవస్థలు పడుతున్నాయని తెలి పారు. సమాజంలో బడుగు బలహీన వర్గాలకు గుణాత్మక విద్యను అందిం చడంలో మోడల్ స్కూల్స్‌తోపాటు గురుకులాలు ఎల్లప్పుడూ ముందుం టాయన్నారు. అవి రాష్ట్ర పురోభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని వారి సేవలను దృష్టిలో ఉంచుకొని.. మోడల్ స్కూల్, గురుకుల ఉపాధ్యాయులు ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ అమలు చేయాలని అభ్యర్థించారు.

## అశ్వాపురంలో ఏసిబి దాడులు

### రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన వ్యవసాయ అధికారి



**అశ్వాపురం, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:** అశ్వాపురం మండలకేంద్రం లో గురు వారం ఏసీబీ దాడులు నిర్వహించారు. ఈ దాడులలో వ్యవసాయ శాఖ అధికారి సాయి శాంతన్ కుమార్ ఒక రైతు వద్ద నుండి ముప్పై వేలు లంచం తీసుకుం టుండంగా రైడ్ చేసి పట్టుకున్నట్లు ఏసీబీ డిఎస్పి వై. రమేష్ మీడియా కు తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ వివరాలు తెలుపుతూ గత వారం రోజుల క్రితం మండలానికి చెందిన ఒక రైతు ఏసీబీ కి ఫోన్ చేసి నా పత్తి అమ్ముటకు టిఆర్ ఇవ్వడానికి వ్యవసాయ అధికారి ముప్పై వేలు లంచం అడుగుతున్నారని ఫిర్యాదు చేశారని ఆ మేరకు వలపన్ని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు. ఫిర్యాదు దారుని వివరాలు మీడియావారు అడుగగా రైతుపేరు వెల్లడించలేమన్నారుఏఓ ని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచాలు అడిగితే బాధితులు టోల్ ఫ్రీ నెంబర్ 1064 తెలపాలని సూచించారు. ఈ రైడింగ్ లో డిఎస్పీ తో పాటు ఇన్స్పెక్టర్ లు శేఖర్, సట్ల రాజు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకులకు పిహెచ్‌డికి మరొక అవకాశం ఇవ్వాలి

### ఒయు విసికి టిజిసిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లెక్చరర్లకు పీహెచ్‌డీ సమర్పణకు మరొక అవకాశం కల్పించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం (టీజీసీటీఏ) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్‌కు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇ బ్రిజేష్ గురువారం వినతిపత్రం సమర్పించారు. సంఘం అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్, చైర్‌పర్సన్ డాక్టర్ సౌందర్య జోసెఫ్ వీసీని కలిశారు. పలు సమస్యలను వీసీ దృష్టికి తీసుకొచ్చినట్టు తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుల పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథ సమర్పణకు మరొక అవకాశం కల్పించాలన్నారు. డిగ్రీ లెక్చరర్లకు ఉన్నటు వంటి పరిశోధన అభిరుచి మేరకు, వారి వృత్తి ప్రగతి కోసం విశ్వవిద్యా లయం ఇచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సెలవు దినాల్లో, కళాశాల పని వేళలు మినహా ఖాళీ సమయాల్లో తమ పరిశోధనను కొనసాగిస్తున్నారన్నారు. ప్రస్తుతం కొన సాగుతున్న సిబిసిఎస్ సెమిస్టర్ పద్ధతి వలన విద్యాసంవత్సరంలో పూర్తి సమయం కళాశాలకే అంకితం కావడం తమ పరిశోధనా ప్రగతికి ఒక అడ్డంకిగా మారిందన్నారు. జాతీయ స్థాయిలో విద్యాసంస్థలను నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) మూల్యాంకనంచేసి కళాశాలలకు గ్రేడులు అందిస్తుందన్నారు. అత్యంత ఉన్నత డిగ్రీ అయిన పీహెచ్‌డీ వలన బహుళ ప్రయోజనాలు ఉన్నందున.. యూనివర్సిటీ అధికారులు తమ పరిశోధనలను గుర్తించి తమ పని వేళలను అవరోధాలను దృష్టిలో ఉంచుకొని పీహెచ్‌డీ సిద్ధాంత గ్రంథ సమర్పణకు మరొకసారి అవకాశం కల్పించాలని కోరారు.

## జీవవైవిధ్య సదస్సులో అందరూ భాగస్వామ్యం కావాలి

### బయోడైవర్సిటీ సదస్సులో మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** దెబ్బ తింటోన్న జీవవైవిధ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా కన్హ శాంతి వనంలో తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేసిన నేషనల్ బయోడైవర్సిటీ కాన్ఫ రెన్స్ 2025 పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...మన పర్యావరణం, నీరు, భూ పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని సూచిం చారు.. జీవవైవిధ్య పరిరక్షణ దిశగా సంరక్షణ, పరిశోధన, అధ్యయన రంగాలకు ఉపయుక్తంగా ఈ జీవవైవిధ్య సదస్సు ఉపయోగపడుందని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువ సైంటిస్టులకు జీవ వైవిధ్యం కోసం పని చేయాలన్నారు. తెలంగాణ ఎన్నో విధాలైన సహజమై ప్రాంతాలకు నెలవు, అడవులు, పచ్చిక బయళ్ళు, తడి నేలలు, వృక్షాలు, జంతువులు మన ప్రాంతంలో ఉన్నాయని జీవవైవిధ్యం పర్యావరణ సమతుల్యతను సంరక్షించడం మన బాధ్యత అని అందుకోసం సమిష్టి కృషి జరగాలని ఆకాంక్షించారు.

పపంచవ్యాప్తంగా మానవ తప్పిదం వల్ల మొక్కలు, జంతువులు అంతరించిపోయే దశలో ఉన్నాయన్న ఆమె వాటి సంరక్షణ కోసం మానవులుగా మనమే కృషి చేయాలన్నారు. ఒక జాతి అంతరిస్తే దానిలోని జన్యుసంపద అంతరించినట్లే అన్న మంత్రి జీవ వైవిధ్యపు నిజ మైన విలువంతా జన్యువుల్లో నిక్షిప్తమై ఉంటుం దన్నారు. మన దేశంలో రాష్ట్ర ప్రభుత్వాలు, చాలా సంస్థలు జీవవైవిధ్య సంరక్షణ లోనూ దాన్ని ప్రతిభావవంతంగా వినియోగించడం లోనూ నిమగ్నమై ఉన్నాయన్నారు.

**మన మన్యంకొండ వీడియో ఆవిష్కరణ**

మహబూబ్ నగర్ జిల్లాలో కొలువై ఉన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి జాతర విశిష్టత, ప్రాశస్త్యత గురించి ప్రత్యేకంగా రూపకల్పన చేసిన వీడియోను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గురువారం సచివాలయంలోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సమాజం ఉత్తమ విలువలతో ముందుకు సాగాలంటే, ధార్మిక చింతన కలిగించే ఇటువంటి చిత్రాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందని ఆమె ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా దేవాదాయ శాఖ మన తెలంగాణ ఆలయాల అభివృద్ధికి ఎన్నో చర్యలు చేపట్టిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అందుకు ఆలయాల సందర్శనకు పెరుగుతున్న జన సందోహమే నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఎన్నెన్నో అద్భుతమైన ఆలయాలు ఉన్నాయని, వాటి వైభవోపేతమైన చరిత్రను, స్థల పురాణాన్ని, ప్రజల విశ్వాసాలను అందరికీ చేరేలాగా ప్రచారం జరగాలని అందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. అనంతరం దర్శకుడు అల్లాణి శ్రీధర్ మాట్లాడుతూ.. ఎంతో బిజీగా ఉన్నా ఈ వీడియో ఆవిష్కరణకి సమయం ఇచ్చి ప్రోత్సహించినందుకు ఆయన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. దేవాలయాలపై ఎంతో శ్రమకోర్చి వీడియో తీసిని శ్రీధర్ ను మంత్రి సురేఖ ప్రత్యేకంగా అభినందించి ఆయనను శాలువాతో సత్కరించారు.

## తెలంగాణలో హత్యారాజకీయాలకు తావు లేదు

### అవినీతిపై పోరాడే వారికి రక్షణ కల్పిస్తాం

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తెలంగాణలో హత్య రాజకీయాలకు తావు లేదని, అవినీతి మీద పోరాడే వారికి రక్షణ కల్పిస్తాం అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాజలింగమూర్తి హత్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిఆర్ఎస్ పదేండ్లలో హత్యా రాజకీయాన్ని పెంచి పోషించిందని, బిఆర్ఎస్ దోపిడీని ప్రశ్నించిన రాజలింగాన్ని హత్య చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్‌తో పాటు ఐదుగురుపై సామాజిక కార్యకర్త రాజలింగం కోర్టులో కేసు వేశాడన్నారు. ఈ నేపథ్యంలో గండ్ర వెంకట రమణారెడ్డి హత్య చే యించాడన్నారు. కాళేశ్వ రంలో కెసిఆర్‌కు దోషిగా శిక్ష పడుతుందని కెసిఆర్, కెటిఆర్‌లు హత్య చేయించారని రాజ లింగమూర్తి కూతురు, భార్య చెప్తుందన్నారు. అడ్వకేట్ వామనరావు భార్యభర్తల హత్యకు ఎవరు కారణమో అందరికి తెలుసునన్నారు. వరంగల్‌లో ఎంపిడిఓను హత్య బిఆర్ఎస్ వాళ్ళు చేశారని అప్పటి సిపి రంగనాథ్ చెప్పారన్నారు. కొడంగల్‌లో సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌పై కూడా సురేష్ అనే రౌడీ షీటర్ దాడి చేశారన్నారు. తెలంగాణలో అభివృద్ధి జరగొద్దు అనేది బిఆర్ఎస్ లక్ష్యం అన్నారు. కెసిఆర్ కాంగ్రెస్ గ్రాఫ్ తగ్గిందని అంటుండని, హత్య రాజకీయాలు చేయడమేనా మీ గ్రాఫ్ కెసిఆర్? కెసిఆర్ కిరాయి హత్యలు చేయించడమే తప్ప కెసిఆర్‌తో ఏమి కాదు అన్నారు. 15నెలల నుండి ఫాంహౌస్ నుండి ఎప్పుడైనా బయటకి వచ్చిండా? అన్నారు. రాజలింగమూర్తి హత్యను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నామన్నారు. హత్యలో కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావు, గండ్ర వెంకటరమణ రెడ్డి పాత్ర ఉందన్నారు. సిబిసిఐడి విచారణ చేసి 24 గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి వెంటనే శిక్ష వేయాలన్నారు. హత్యను సిఎం రేవంత్‌రెడ్డి కూడా సీరియస్‌గా తీసుకుంటాడని అన్నారు. లగచర్లలో కూడా కలెక్టర్‌ను చంపాలని చూసిండని, తెలంగాణను దోచుకొని తిని ఎదురు తిరిగిన వాళ్ళను చంపేస్తారా? పాపం తగిలి పోతారన్నారు.

## విద్యార్థి పోరాటాలు మార్గదర్శకం కావాలి

### 50 యేళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమం ప్రస్థానం సదస్సులో ప్రొ.హరగోపాల్




కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ. హరగోపాల్, ప్రొ. జగన్ సింగ్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** ఒక అధ్యాపకుడిగా కొనసాగుతూనే రాడికల్స్ విద్యార్థుల నుంచి ఎంతో నేర్చుకున్నానని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ప్రస్తుత సంక్షోభ కాలంలో మనుషులు మిగలడమే ఒక సవాలుగా మారిందని ప్రొఫెసర్ హరగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో పూర్వ విప్లవ విద్యార్థులు 50 ఏళ్ల విప్లవ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం పై రెండు రోజుల సదస్సు ప్రారంభమైంది. మొదటి రోజు సభలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ రాడికల్స్ విద్యార్థులు తన విద్యా ర్థులని చెప్పేందుకు చాలా గర్వంగా ఉందన్నారు. అధ్యాపక జీవితంలో మధురమైన క్షణాలు ఉన్నాయంటే అవి విద్యార్థులు చేసిన పోరా టాలన్నారు. వాళ్ళంతా వివిధ అంశాలపట్ల కూడా అపరిమిత జ్ఞానాన్ని కలిగిగి ఉండేవారన్నారు. త్యాగాలు చేసేవాళ్ళు భవిష్యత్తు తరంకోసమే చేస్తారన్నారు. భగత్‌సింగ్ జ్ఞాపకాలను పదిలం చేస్తూ ఆయన మేనల్లుడు ప్రొఫెసర్ జగన్మో హన్‌సింగ్ గ్రంథా లయా న్ని ఏర్పాటు చేశార న్నారు. ప్రస్తుతమున్న పరిస్థితుల్లో 70, 80ల కాలం నాటి విద్యార్థి పోరాటాలు సమాజానికి మార్గదర్శకం కావాలని అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ జగన్ సింగ్ మాట్లాడుతూ నేడు దేశంలోని బి జె పి పాలనలో ప్రజలకు మేలు జరగడం లేదని, ఫలితంగా దోపిడీ హింస దౌర్జన్యాలు పెరుగుతున్నాయన్నారు. ఇవి నిర్మూలించాలంటే సమాజంలో విప్లవం రావాల్సిన అవసరంతో పాటు ఐక్య ఉద్యమాలు అవసరమ న్నారు. 1920లో దేశంలో ఎటువంటి ఆర్థిక సంక్షోభం ఉండేదో ఇప్పుడు కూడా అదే పరిస్థితి నెలకొందని, నాడు భగత్ సింగ్ విప్లవోద్య మాలను నిర్మించి దేశాన్ని సమర్థం చేశారని, అలాగే రాడికల్ స్టూడెంట్స్ కూడా ఉద్యమాలు నిర్మించి ప్రజలను జాగృతం చేశారన్నారు. నాటి విద్యార్థి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేడు వాటిని ముందుకు తీసుకుపోవాలని సూరపనేని జనార్ధన్ సోదరుడు మోహన్ రావు అన్నారు. ఆర్ఎస్‌యు విద్యార్థులు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికే నేను మార్క్సిజాన్ని చదువుకున్నానని ప్రొఫెసర్ కాత్యాయని విద్మహే అన్నారు. 80వ దశకంలో తరగతి గదిలో విద్యార్థులకు ప్రొఫెసర్లకు మధ్య చర్చ జరిగేదని, ఇప్పుడు అలాంటి వాతావరణం లేదని అన్నారు. నాటి విద్యార్థులు విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించేందుకు నిరంతరం కృషి చేసేవారన్నారు. నేడు ఆ పరిస్థితి ఎక్కడ కనిపించడం లేదన్నారు. విలువలు మృగ్యమైన ప్రస్తుత సమాజంలో మానవీయ విలువలను నిలబెట్టడం ఎలా అనేది మన ముందున్న ప్రశ్న అని అన్నారు. అంతకు ముందు అమరవీరుల జెండాను పులి అంజయ్య మాతృమూర్తి సోమ నరసమ్మ, స్వాప్ని ఆజాద్ (చెరుకూరి రాజ్‌కుమార్) సహచరి పద్మ ఆవిష్క రించారు. సుందరయ్య విజ్ఞానకేంద్రం ఎదుట విద్యార్థి అమరులకు పూర్వ విద్యార్థులు, పలువురు ప్రజా సంఘాల నాయకులు నివాళులు అర్పిం చారు. విద్యార్థి అమరవీరుల ఆశయాలను కొన సాగిస్తాం, విప్లవ విద్యార్థి అమరులకు జోహార్లు, జోహార్ అంటూ విప్లవగేయాలు, నినాదాలతో సుందరయ్య విజ్ఞానకేంద్రం మారుమ్రోగింది.

## చేనేత కార్మికులకు కనీస వేతనాలు పెంచాలి

### మంత్రి తుమ్మలకు కార్మిక సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని చేనేత కార్మికులకి కనీస వేతనాలను పెంచాలని చేనేత కార్మికం సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు చేనేత కార్మికం సంఘం నేతలు గురువారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి విజ్ఞప్తి చేశారు. చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చేనేత సమస్యల పరిష్కారం కోసం చేనేత కార్మిక సంఘం పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో కమిషనర్ శైలజా రామయ్యర్, టెస్కో ఎండీ అశోక్ పాల్గొనగా.. చేనేత కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు చెరుపల్లి సీతారాములు, అధ్యక్షులు వనం శాంతి కుమార్, ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా చేనేత కార్మికులకు కనీస వేతనాలు పెంచాలని అధికారులను మంత్రి ఆదేశిం చారని సంఘం నాయకులు తెలిపారు. త్రిఫ్ట్ పథకంలో కార్మికుల వేతనాలపై 8 శాతం జమ చేయాలని కోరగా తప్పనిసరి అయితే చేస్తామ న్నారని.. చేనేత కార్మికుల ఇతర ఋణాలు మార్చిలో రద్దు చేస్తామన్నారని తెలిపారు. చేనేత సహకార సంఘాలలో మగ్గం నేస్తున్న కార్మికులను సభ్యులుగా చేర్చుకోవాలన్నారు. మంచిగా నడిచే సహకార సంఘాలు 190 వరకు ఉండొచ్చని.. వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి చెప్పారని అన్నారు. అలాగే 51 జీవో ఎంక్వైరీలో ఉన్న సంఘాలను ఏండ్ల కొద్దీ కాకుండా త్వరగా తెల్చాలని కోరామన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల ఉపాధి సంక్షేమం కోసం హ్యాండ్లూమ్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి.. దానికి బడ్జెట్ కేటాయించాలని కోరగా పరిశీలించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారని సంఘం నాయకులు తెలిపారు.




ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి జెవి.చలపతిరావు

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేయాలి : సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ

**హైదరాబాద్ (ధర్నాచౌక్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలుచేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి జే.వి.చలపతిరావు డిమాండ్ చేశారు. గురు వారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు నుండి ఇందిరాపార్కు వరకు రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను, ఏడవ గ్యారంటీ ప్రజాపాలనను అమలుచేయాలని కోరుతూ కవాతు నిర్వహించారు. అనంతరం ధర్నాచౌక్‌లో నిర్వహించిన మహాధర్నాను జేవీ చలపతిరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలుచేసి, ప్రజాస్వామిక హక్కులను, స్వేచ్ఛను కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్రకమిటీ సభ్యులు సాధినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 15నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలుచేయటంలో రేవంత్ సర్కార్ విఫలమయిందని ఆరోపించారు. కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు ఆవునూరి మధు, కే.గోవర్ధన్, ఏఐకేఎంఎస్ నాయకులు వి.కోటేశ్వరరావు, పీఓడబ్ల్యూ నాయకులు ఝాన్సీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అనారోగ్యం.. ఆస్పత్రిలో చేరిక

**హైదరాబాద్ (పంజగుట్ట), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేమాగంటి గోపీనాథ్ ఆరోగ్యం బాగాలేకపోవడంతో కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలించారని సమాచారం. మాగంటి గోపీనాథ్ గతకొద్ది రోజులుగా కిడ్నీ సంబంధిత సమస్యతో బాధపడుతున్నారని ఆయన వర్గీయులు అంటు న్నారు. దీంతో గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స తీసుకుం టున్నారని తెలిసింది. అయితే, గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషయంలో ఎలాంటి సమాచారం లేదు.. గత నాలుగు రోజుల నుంచి ఆయన ఆసుపత్రిలోనే ఉన్నా రని సమాచారం.. దీనిపై ఆయన కుటుంబ సభ్యుల నుండి కానీ పార్టీ వర్గాల నుంచి కానీ ఎలాంటి సమాచారం అందుబాటులోకి రాలేదు.

## ఐ-లీగ్ జాతీయ ఫుట్‌బాల్ టోర్నీలో..

# హైదరాబాద్ శ్రీనిధి డెక్కన్ విజయం

### 2-1 తేడాతో రాజస్థాన్ యునైటెడ్ ఓటమి



**ఢిల్లీ:** ఐ-లీగ్ జాతీయ ఫుట్బాల్ టోర్నమెంట్‌లో హైదరాబాద్‌కు చెందిన శ్రీనిధి డెక్కన్ ఫుట్బాల్ క్లబ్ (ఎఫ్సీ) జట్టు ఐదో విజయం నమోదు చేసింది. జైపూర్‌లో జరిగిన మ్యాచ్‌లో శ్రీనిధి డెక్కన్ ఎఫ్సీ 2-1 గోల్స్ తేడాతో రాజస్తాన్ యునైటెడ్ ఎఫ్సీ జట్టును ఓడించింది. 10 మ్యాచ్‌ల తర్వాత రాజస్తాన్ జట్టుకు ఇది తొలి ఓటమి కావడం గమనార్హం. శ్రీనిధి జట్టు తరఫున ఏంజెల్ ఒరెలియన్ (43వ నిమిషంలో), డేవిడ్ కాస్టనెడా మునోజ్ (73వ నిమిషంలో) ఒక్కో గోల్ చేశారు. రాజస్తాన్ యునైటెడ్ జట్టుకు మైకోల్ కబ్రెరా (75వ నిమిషంలో) ఏకైక గోల్ అందించాడు. ఈనెల 25న జరిగే తదుపరి మ్యాచ్‌లో డెంపో స్పోర్ట్స్ క్లబ్‌తో హైదరాబాద్ శ్రీనిధి డెక్కన్ ఎఫ్సీ జట్టు తలపడుతుంది. 12 జట్లు పోటీపడుతున్న ఈ ఐ-లీగ్‌లో 15 మ్యాచ్ పూర్తి చేసుకున్న శ్రీనిధి జట్టు 19 పాయింట్లతో ఎనిమిదోస్థానంలో ఉంది.

## జాతీయ పారా అథ్లెట్‌లో..

# తెలంగాణ అమ్మాయికి స్వర్ణం



**న్యూఢిల్లీ:** జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణకు స్వర్ణ పతకం లభించింది. చెన్నైలో జరుగుతున్న ఈ టోర్నీలో తెలంగాణ అమ్మాయి, అంతర్జాతీయ పారాథ్లెట్ జివాంజి దీప్తి 400 మీటర్ల విభాగంలో విజేతగా నిలిచింది.

దీప్తి అందరికంటే వేగంగా, అందరి కంటే ముందుగా 57.82 సెకన్లలో గమ్యానికి చేరి పసిడి పతకాన్ని సొంతం చేసుకుంది. హర్యానాకు చెందిన పూజా 1:08.21 సెకెన్లలో గమ్యాన్ని చేరుకుని రజతం సొంతం చేసుకోగా, హర్యానాకే చెందిన భువి అగర్వాల్ కాంస్యం దక్కించుకుంది.





## మహిళల ప్రీమియర్ లీగ్‌లో..

# ఢిల్లీ క్యాపిటల్స్ రెండో విక్టరీ

### 7 వికెట్ల తేడాతో యుపి వారియర్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) టీ20 టోర్నీలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు రెండో విజయం నమోదు చేసుకుంది. వడోదర వేదికగా జరిగిన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ 7 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్‌పై నెగ్గింది. అనాబెల్ సదర్లాండ్ ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చడం వల్ల ఈ విజయం సాధ్యమైంది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు చేసింది. ఢిల్లీ ప్లేయర్లలో ఓపెనర్ కిరణ్ నవగిరె (27 బంతుల్లో 51; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు) శుభారంభం అందివ్వగా, శ్వేత సెహ్రావత్ (37; 4 ఫోర్లు, 1 సిక్స్) హెన్రీ (15 బంతుల్లో 33 నాటౌట్; 3 ఫోర్లు, 3 సిక్సులు) రాణించారు. ఢిల్లీ బౌలర్లలో అనాబెల్ 2 వికెట్లు తీసింది. అనంతరం లక్ష్యఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 19.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 167 పరుగులు చేసింది. మెగ్ లానింగ్ (49 బంతుల్లో 69; 12 ఫోర్లు) కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడగా, ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అనాబెల్ (41 నాటౌట్; 4 ఫోర్లు), మరిజాన్ కాప్ (29 నాటౌట్; 4 ఫోర్లు), షఫాలీ వర్మ (26; 3 ఫోర్లు, 1 సిక్స్) కీలక పరుగులు చేశారు. యూపీ వారియర్స్ బౌలర్లలో సోఫియా, దీప్తి శర్మ, గ్రేస్ హ్యారిస్ తలా ఒక వికెట్ తీశారు.

## ఖతర్ ఓపెన్ టెన్నిస్ టోర్నీలో..

# బోపన్న జోడీ శుభారంభం



**న్యూఢిల్లీ:** ఖతర్ ఓపెన్ ఏటీపీ-500 టెన్నిస్ టోర్నీ పురుషుల డబుల్స్ విభాగంలో రోహన్ బోపన్న (భారత్)-నునో బోర్జెస్ (పోర్చుగల్) జోడీ సంచలన విజయంతో శుభారంభం చేసింది. దోహాలో జరిగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో బోపన్న-బోర్జెస్ ద్వయం 7-6 (7/2), 7-6 (7/4)తో రెండో సీడ్ సిమోన్ బొలెలీ-ఆండ్రియా వావాసోరి (ఇటలీ) జంటను బోల్తా కొట్టించింది. 89 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో బోపన్న ద్వయం ఏడు ఏస్లు సంధించింది. మ్యాచ్ మొత్తంలో రెండు జంటలు తమ సర్వీస్‌లను నిలబెట్టుకోవడంతో టైబ్రేక్‌లు అనివార్యమయ్యాయి. టైబ్రేక్స్‌లో బోపన్న-బోర్జెస్ పైచేయి సాధించి విజయాన్ని అందుకోవడంతో పాటు, క్వార్టర్ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకున్నారు.

ఆట

# ఛాంపియన్స్ ట్రోఫీలో డేంజరస్ టీమ్

## టీమిండియాకు టెర్రర్

### మూడో మ్యాచ్‌కు ఇబ్బందులు





**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టుకు ఇబ్బందులు మూడో మ్యాచ్ నుంచి ఎదురుకానున్నాయి. టోర్నీ మూడో మ్యాచ్‌లో న్యూజిలాండ్ జట్టుతో తలపడేందుకు టీమిండియా సిద్ధమైంది. ఐసీసీ ఈవెంట్లలో భారత జట్టుకు కివీస్ పెద్ద తలనొప్పిలా మారింది. ఎల్లప్పుడూ టీమిండియాపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉంది. ఈసారి భారత్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ నెల 23 ఆదివారం దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రెండు జట్లు తలపడనున్నాయి. గత ఎడిషన్‌లో, భారత జట్టు తమ గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచి ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరుకుంది. కానీ, చివరికి పాకిస్తాన్ చేతిలో ఓడిపోయింది. మరోవైపు, న్యూజిలాండ్ తమ గ్రూప్‌లో చివరి స్థానంలో నిలిచింది. మూడు మ్యాచ్‌ల్లో ఒక్కటి కూడా గెలవలేకపోయింది. అయితే, రాబోయే ఎడిషన్‌లో టోర్నమెంట్ గెలవడానికి భారత్, న్యూజిలాండ్ రెండూ ఫేవరెట్‌లలో ఉన్నాయి. 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి భారతదేశం సిద్ధమవుతుండగా, న్యూజిలాండ్‌ను చూసి టీం ఇండియా కాస్తంత భయపడుతోంది. ఐసీసీ ఏ ఈవెంట్‌లోనైనా నాకౌట్ మ్యాచ్‌లలో న్యూజిలాండ్ ఎల్లప్పుడూ భారతదేశాన్ని ఇబ్బంది పెడుతుంది. 2000 సంవత్సరంలో, కివీస్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్‌ను ఓడించింది. సెమీఫైనల్స్ లో 2019 ప్రపంచ కప్ నుంచి భారత జట్టును ఓడించింది. ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ 78 పరుగుల భారీ తేడాతో పాకిస్థాన్‌ను ఓడించింది. తదుపరి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాపై 305 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి 6 వికెట్ల తేడాతో సులభంగా ఓడించింది. చివరికి పాకిస్తాన్‌పై ఫైనల్ మ్యాచ్‌ను కూడా గెలుచుకుంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ముందే న్యూజిలాండ్ బ్యాటింగ్ లైనప్ ఫామ్‌ను కనుగొంది. ట్రైసిరీస్‌లో, అనేక మంది కివీస్ బ్యాట్స్‌మెన్స్ ఫామ్‌ను కనుగొన్నారు. ఐసీసీ ఈవెంట్‌లోకి వెళ్లే ముందు పూర్తి విశ్వాసంతో బరిలోకి దిగనుంది. ఈ టోర్నమెంట్‌లో కేన్ విలియమ్సన్ మూడు ఇన్నింగ్స్‌లలో 112.50 సగటుతో 225 పరుగులు చేసి అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా నిలిచాడు. గ్లెన్ ఫిలిప్స్ (మూడు మ్యాచ్‌ల్లో 154 పరుగులు), డారిల్ మిచెల్ (మూడు మ్యాచ్‌ల్లో 148 పరుగులు), డెవాన్ కాన్వే (రెండు మ్యాచ్‌ల్లో 145 పరుగులు) వంటి బ్యాట్స్‌మెన్ కూడా పరుగుల స్కోరు చేసిన వారిలో ఉన్నారు.





## హాకీ ప్రొ లీగ్‌లో..

# భారత్ పురుషుల జట్టు సంచలనం

### వరల్డ్ ఛాంపియన్ జర్మనీపై 1-0తో గెలుపు

### స్పెయిన్ చేతిలో భారత్ మహిళల టీం ఓటమి


**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ హాకీ సమాఖ్య (ఎఫ్ఐహెచ్) ప్రొ లీగ్‌లో భారత పురుషుల జట్టు సంచలనం సృష్టించింది. ప్రపంచ చాంపియన్ జర్మనీ జట్టుతో భువనేశ్వర్‌లో జరిగిన రెండో రౌండ్ రెండో మ్యాచ్‌లో టీమిండియా 1-0 గోల్ తేడాతో విజయం సాధించింది. ఆట నాలుగో నిమిషంలో గుర్జంత్ సింగ్ చేసిన గోల్‌తో భారత్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత చివరి వరకు ఈ ఆధిక్యాన్ని కాపాడుకుంటూ వచ్చిన భారత్ చివరకు విజయాన్ని ఖరారు చేసుకుంది.

అంతకు ముందు జర్మనీతో జరిగిన రెండో రౌండ్ తొలి మ్యాచ్‌లో భారత్ 1-4 గోల్స్ తేడాతో పరాజయం పాలైంది. మరోవైపు భారత మహిళల జట్టుకు మరో ఓటమి ఎదురైంది. స్పెయిన్ జట్టుతో జరిగిన రెండో రౌండ్ రెండో లీగ్ మ్యాచ్‌లో భారత జట్టు 0-1తో ఓడిపోయింది.

స్పెయిన్ తరఫున సెగూ మార్టా (49వ నిమిషంలో) ఏకైక గోల్ సాధించింది.

# పిఎన్‌బి వడ్డీరేట్ల తగ్గింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దాదాపు ఐదేళ్ల తర్వాత రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును తగ్గించింది. దానికి అనుగుణంగా ఇప్పుడు బ్యాంకులు కూడా రుణ రేట్లను సవరిస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్లను తగ్గించగా, ఇప్పుడు మరో ప్రభుత్వ రంగ పిఎన్‌జి కూడా అదే నిర్ణయం తీసుకుంది. రిటైల్ రుణాలపై 25 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నట్లు పంజాబ్ నేషనల్ బ్యాంకు గురువారం ప్రకటించింది. కొత్త వడ్డీ రేట్లు ఫిబ్రవరి 10 నుంచి అమల్లోకి తీసుకొచ్చినట్లు బ్యాంకు తాజా ప్రకటనలో వెల్లడించింది. గృహరుణాలతో పాటు, కారు ఎడ్యుకేషన్, పర్సనల్ లోన్లపై ఈ తగ్గింపు వర్తించనుంది. తాజా సరవణతో పిఎన్‌బిలో గృహరుణాల ప్రారంభ రేటు 8.15 శాతానికి దిగొచ్చింది. దీంతో రూ.లక్ష రుణానికి ఇఎంఐ రూ.744గా ఉంటుందని బ్యాంకు తెలిపింది. ఇక ఆటోమొబైల్ రుణాలపై వడ్డీ రేటు 8.50 శాతం నుంచి ప్రారంభం కానుంది. విద్యా రుణాలపై కనిష్ట వడ్డీని 7.85 శాతానికి తగ్గించినట్లు పిఎన్‌బి తెలిపింది. అటు వ్యక్తిగత రుణాలపై సవరించిన వడ్డీరేటు 11.25 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 7న రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేపో రేటును 6.50శాతం నుంచి 25 బేసిస్ పాయింట్లు తగ్గింపు 6.25 శాతానికి తగ్గించిన విషయం విదితమే. దీంతో పలు బ్యాంకులు కూడా తమ రుణాలపై వడ్డీ రేట్లను సవరిస్తున్నాయి. గత వారం ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ ఆధారిత లెండింగ్ రేట్, రెపో లింక్డ్ లెండింగ్ రేట్లను ఎస్‌బిఐ 25బేసిస్ పాయింట్ల మేర తగ్గించింది.




# చదువు మానేయాలన్న నిర్ణయం బాధించింది: బిల్ గేట్స్



వాణిజ్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాప కుడు బిల్ గేట్స్ (బిల్ గేట్స్) తన కాలేజీ జీవితం గురించి పలు ఆసక్తికర విష యాలు. హార్డు యూనివర్సిటీలో చదువు మానేయాలనే నిర్ణయం తీసుకున్న ప్పుడు చాలా బాధపడినట్లు చెప్పా రు. సోర్స్ కోడ్ మై బిగినింగ్స్ పేరుతో తాను తీసుకొచ్చిన పుస్తకంలో ఆసక్తికర విషయా లన్నీ తాజాగా పాల్గొన్న ఓ కార్యక్రమంలో పంచుకున్నారు. కళాశాల రోజులు చాలా ఆహ్లాదకరంగా గడిచాయని, ఆనాటి రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. హార్వర్డ్‌లో బాగా ఎంజాయ్ చేశాను. మనస్తత్వ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, చరిత్రకు సంబంధించిన తరగతులను ఆస్వాదించేవాడిని. తెలివైన వాళ్లతో సమయం గడపడం నాకు నచ్చేది. ఆసక్తికరమైన విషయాలపై రాత్రిళ్లూ చర్చించేవాళ్లం అని గేట్స్ అన్నారు. 1975లో సాఫ్ట్‌వేర్ కంపెనీ తొలి సీఈవోగా బాధ్యతలు చేపట్టేందుకు హార్వర్డ్ యూని వర్సిటీలో చదువు మానేయాల్సి వచ్చిందని బిల్ గేట్స్ ఏర్పాటు చేసింది. ఆ నిర్ణయం తీసుకోవడం చాలా బాధను కలిగించింది. డిగ్రీ పూర్తిచేసేందుకు హార్వర్డ్‌కు తిరిగి వెళ్లాలనిపించింది. అయితే వచ్చిన అందిపుచ్చు కొనేందుకు తాను, తన స్నేహితుడు అయిన పాల్అలెన్ను, కళాశాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని గేట్స్ చెప్పారు. ఆసమయంలో గేట్స్, అలెన్ ఇద్దరూ కంప్యూటర్ల కోసం ఒక సాఫ్ట్‌వేర్‌ను సృష్టించగలిగితే కొత్త పరిశ్రమలో ముందంజలో ఉండగలమని భావించారు. అలా రెండేళ్లు మైక్రోసాఫ్ట్‌ను నడుపుతూనే తన చదువును బ్యాలెన్స్ కోసం ప్రయత్నించారు. తన చదువు పూర్తి చేయడానికి మరో స్నేహితుడు. మైక్రోసాఫ్ట్ ప్రోగ్రామర్ అయిన రిక్ వీలాండ్ సాయం తీసుకోవాలనుకున్నారు. కానీ అది కుదరలేదు. ఇక చివరకు చదువు మానే యాల్సి వచ్చిందని చెప్పారు. ఇదిలా ఉంటే, సోర్స్ కోడ్ పుస్తకాన్ని మూడు భాగాలుగా తీసుకొస్తున్నారు. వాల్యూమ్ 1లో తన చిన్ననాటి సంగతులు, డ్రగ్స్‌తో ప్రయోగం లాంటి వివరాలను మాత్రమే గేట్స్ ప్రస్తావించారు. తన ఉద్యోగ జీవితం, మైక్రోసాఫ్ట్ ప్రయాణం, మెలిందా గేట్స్‌తో వివాహం, దాతృత్వ కార్యక్రమాలకు చోటు కల్పించలేదు. భవిష్యత్తులో విడు దల చేసే పుస్తకాల్లో వాటి గురించి వివరించే అవకాశం ఉంది. 2000 సంవత్సరం వరకు మైక్రోసాఫ్ట్ సిఇఒగా గేట్స్ విధులు నిర్వర్తించారు. తన పదవీకాలంలో కంప్యూటర్ పరిశ్రమలో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల్లో ఒకరిగా నిలిచారు.

# గూగుల్ పేలోనూ ఇక ఛార్జీల మోత!

**ముంబై, ఫిబ్రవరి 20:** గూగుల్‌కు చెందిన పేమెంట్ యాప్ గూగుల్ పే (గూగుల్ పే) విద్యుత్, గ్యాస్ వంటి బిల్ పేమెంట్లపైనా ఛార్జీలు వసూలు చేస్తోంది. ఇప్పటివరకు ఈతరహా లావాదేవీలపై ఎలాంటి ఫీజూ విధించేది కాదు. ఇక నుంచి క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ద్వారా లావాదేవీలపై కన్వీనియన్స్ ఫీజు రూపంలో స్వల్ప మొత్తంలో రుసుము వసూలుచేసేందుకు సిద్ధమైంది. యూపీఐ లావాదేవీలకు మాత్రం ఈ ఛార్జీలు వర్తించవు. ఇతర పేమెంట్ ప్లాట్‌ఫామైన పేటీఎం, ఫోన్‌పేలు ఇప్పటికే ఈ తరహా ఫీజును వసూలు చేస్తుండగా, ఇన్నాళ్లూ ఉచితంగా అందించిన గూగుల్ పే సైతం ఇకనుంచి వాటి బాటలోనే నడవనుంది. గూగుల్‌పే మొబైల్ రీఛార్జీలపై రూ.3 కన్వీనియన్స్ ఫీజు రూపంలో వసూలు చేస్తోంది. ఇకపై క్రెడిట్, డెబిట్ కార్డు చేసే విద్యుత్, గ్యాస్ బిల్ పేమెంట్లపై 0.5 శాతం నుంచి 1 శాతం వరకు ఛార్జీలు విధిస్తున్నట్లు సూచిస్తున్నాయి. గూగుల్‌పేలో ఇటీవల క్రెడిట్ కార్డ్ ద్వారా విద్యుత్ బిల్లు చెల్లించిన ఓ యూజర్‌కు ఈ అనుభవం ఎదురైనట్లు ఓ ఆంగ్లమీడియా సంస్థ ఉదాహరణను ఉటంకించింది. తాను చెల్లించిన కరెంట్ బిల్‌పై రూ.15 కన్నియన్స్ ఫీజు రూపంలో గూగుల్ పేమెంట్ వసూలు చేసినట్లు ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఈ పేమెంట్ ప్లాట్‌ఫామ్ ఇప్పటికే ఛార్జీల వసూలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే ఈ రుసుములు అందరికీ వర్తిస్తాయా? లేదా? అనే విషయం ఇంకా తెలియలేదు. భవిష్యత్‌లో అందరినుంచీ ఈ ఫీజు వసూలు చేసే అవకాశం ఉందని టెక్‌లు ఉన్నాయి. అయితే ఒప్పందం గూగుల్ పే ఎక్కడా అధికారికంగా వివరాలు వెల్లడించలేదు. పే గూగుల్ వెబ్‌సైట్ ప్రకారం.. కార్డ్ పేమెంట్ ప్రాసెసింగ్ ఖర్చుల్ని కవర్ చేయడానికి ఈ రుసుము సాయపడుతుందని, ఇప్పటికే అనేక ఫిన్టిక్, క్విక్కామర్స్, ఫుడ్ డెలివరీ సంస్థలు ప్లాట్‌ఫామ్ ఫీజు వసూలు చేయడం ప్రారంభించాయి. ఇదే ట్రెండ్‌ను ఇతర సంస్థలూ అనుసరించే అవకాశం ఉందని, తమ ఆదాయాలు పెంచుకోవడానికి ఈ మొత్తాలు ఉపయోగపడతాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతి కూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా అదే ఒరవడి కొనసాగించాయి. దీంతో వరుసగా మూడో రోజూ నష్టాల్లో ముగిసాయి. అమెరికా అనుసరిస్తున్న టారిఫ్ పాలసీలు, దానివల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందన్న భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. మన మార్కెట్‌లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, మారుతి సుజుకి షేర్లలో అమ్మకాలు సూచీలను కిందకు లాగాయి. చివరికి సెన్సెక్స్ 203.22 పాయింట్లు క్షీణించి 75,735.96 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 19.75 పాయింట్లు నష్టపోయి 22,913.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.65గాఉంది. హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు, మారుతి సుజుకి, టెక్ మహీంద్రా, హెచ్‌సి ఎల్ టెక్నాలజీస్, ఐటిసి వంటి షేర్లు నష్టపోయాయి. ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 76.16 డాలర్ల వద్ద కొనసాగగా, బంగా రం ఔన్సు 2971 డాలర్ల వద్ద ట్రేడ యింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.